ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, సెప్టెంబర్ 9, 2025 | సంపుటి - 21 | సంచిక 355 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## మేడారం వస్తా..
## క్షేత్రస్థాయి పరిశీలన చేస్తా..

- వంద రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలే
- భక్తులకు పనులు సౌకర్యవంతంగా ఉండేలా చూడాలి
- జంపన్నవాగులో నీరు నిలిచేలా చెక్ డ్యాంలు నిర్మించాలి
- ఆలయాల అభివృద్ధి సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):

వివరాలు 2

### గోదావరితో హైదరాబాద్

# నీటిగోస తీరుస్తాం

## ఎల్లంపల్లి శ్రీపాద నుంచి నీటిని తరలిస్తాం
## ఇది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కానేకాదు

### మూసీ ప్రక్షాళన చేపట్టి తీరుతాం



- మూసీ ప్రక్షాళనతో నల్లగొండకు ఊపిరి
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లను నిర్మిస్తాం
- గోదావరి తాగునీటి సరఫరా పథకం శంకుస్థాపనలో సీఎం రేవంత్

హైదరాబాద్,సెప్టెంబర్ 8(నినాదం):

హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకం తీసుకొచ్చినట్లు-సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వరద నియంత్రణ కోసమే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నిర్మించారని అన్నారు. తాగునీటి సమస్యలు పరిష్కరించడానికే పీజేఆర్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా.. ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో గోదావరి ఫేజ్ 2, 3 పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.గోదావరి నదీ జలాలను మూసీ నది, ఈసా నదిలో సమ్మేళనం చేసి నగర ప్రజల దాహార్తిని తీర్చుతాం. హైద్రాబాద్ నగరంకు ప్రపంచ దేశాల్లో గొప్ప పేరుంది. 1908లో నగర ప్రమాదాన్ని నివారించడానికి నిజాం సర్కార్ ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించారు. తరువాయి 2లో



## రాష్ట్రంలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

- ఆస్ట్రేలియా డికన్ యూనివర్సిటీ భాగస్వామ్యంతో ఏర్పాటు
- మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై సంతకాలు

హైదరాబాద్,సెప్టెంబర్ 8(నినాదం):

తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో 'ఏఐ' సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ఏర్పాటు చేసేందుకు ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ విద్యాసంస్థ 'డికన్(Deakin) విశ్వ విద్యాలయం' ముందుకొచ్చింది. ఇందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్(ఎల్‌వోఐ)పై సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో 'డికన్ యూనివర్సిటీ' వీసీ ప్రొఫెసర్ ఇయాన్ మార్టిన్, ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేష్ మిశ్రా సంతకాలు చేశారు. అనంతరం ఈ ఒప్పంద పత్రాలను పరస్పరం మార్పిడి చేసుకున్నారు. 'అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా ఏఐ రంగంలో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం.

తరువాయి 2లో..

### ఆదిలాబాద్ సిమెంటు ప్లాంటును పునరుద్ధరించాలి

సీసీఐ ఉన్నతాధికారులతో మంత్రి శ్రీధర్‌బాబు

## ఎత్తిపోతల పథకాలతో లక్షల ఎకరాలకు నీరు

- సస్యశ్యామలం కానున్న హుజుర్నగర్, కోదాడ నియోజకవర్గాలు
- యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



కోదాడ,(నినాదం):

12

ఎత్తిపోతల పథకాలు పూర్తి అయితే కొత్తగా 1,39,037 ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి వస్తుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.హుజుర్నగర్,కోదాడ నియోజకవర్గాలను సస్యశ్యామలం చేసేందుకు నిర్దేశించబడిన ఎత్తిపోతల పథకాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థికే మా ఓటు

### భారత్ ఫస్ట్ మా నినాదం

- కూటమిలో ఉంటూ ఇతరకు ఓటెలా వేస్తాం
- ఉపరాష్ట్రపతి అయినా..మరే ఎన్నికైనా ఒకే నిర్ణయం
- హిందీ నేర్చుకోవడంలో తప్పులేదు...
- విద్యార్థులు ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చు
- ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్ లో మంత్రి లోకేశ్

5



# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

- ఎన్డీఏ అభ్యర్థిగా రాధాకృష్ణన్..ఇండీ అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి
- ఉదయం పది గంటలకు ప్రారంభమై.. • సాయంత్రం 5 వరకు జరుగనున్న పోలింగ్ • సాయంత్రం 6 నుంచి ఓట్ల లెక్కింపు.. వెంటనే ఫలితం ప్రకటన

న్యూఢిల్లీ,సెప్టెంబర్8(నినాదం):

జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు. ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బీఆర్ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. పాలక ఎన్డీఏ తరపున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు.

తరువాయి 2లో..



## 21 నుంచి దసరా సెలవులు



హైదరాబాద్, నినాదం :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లకు దసరా సెలవులను ప్రకటించింది. దసరా పండుగ నేపథ్యంలో సెప్టెంబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకూ పాఠశాలలకు సెలవులు ఇచ్చింది. అదే విధంగా జూనియర్ కాలేజీలకు సెప్టెంబర్ 28వ తేదీ నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకూ సెలవులు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 22 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

## ఏపీలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

టిటిడి ఇవోగా మరోమారు అశోక్ కుమార్ సింఘాల్



5

ఆంధ్రప్రదేశ్‌లో 11 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. టీటీడీ ఈఓ శ్యామలరావును బదిలీ చేసింది. ఆయన స్థానంలో టీటీడీ ఈఓగా అనిల్ కుమార్ సింఘాల్‌ను నియమించారు.

## సీఎం ఇంటి కాంపౌండ్ కూల్చివేత

### కొండారెడ్డిపల్లిలో రోడ్డు విస్తరణ



మహబూబ్‌నగర్, నినాదం:

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అందరికీ ఆదర్శంగా నిలిచారు. రోడ్డు విస్తరణలో భాగంగా సీఎం ఇంటి కాంపౌండ్‌ను అధికారులు కూల్చారు. ఇందుకు సీఎం అడ్డుచెప్పక పోగా.. ఒక్క మాట కూడా మాట్లాడలేదు. సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం అయిన కొండారెడ్డిపల్లిలో రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి ఇంటి కాంపౌండ్‌ను కూల్చారు. ఇంటి చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ మొత్తంను పడగొట్టారు. ఇందుకు సీఎం సహా ఆయన కుటు-ంబ సభ్యులు ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. సీఎం ఇంటి కాంపౌండ్ కూల్చివేత ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియా వైరల్ అయ్యాయి. విషయం తెలుసుకున్న జనాలు రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపిస్తున్నారు.



## ఆర్థిక సంక్షోభం సృష్టించిన కేసీఆర్

### పాలనా పరంగా రాష్ట్రాన్ని నాశనం చేసిన బీఆర్ఎస్

- మేడిగడ్డ కుంగిందని చెబితే ఎదురుదాడి
- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చరిత్రలో నిలుస్తుంది
- రాహుల్‌ను ప్రధాని చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి
- టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో భట్టి విక్రమార్క

2

### తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్

- వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో ముందంజ
- బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తటస్థంగా బిఆర్ఎస్

ఓటింగ్ దూరంగా ఉండాలని నిర్ణయించినట్లు సమాచారం

2

## పార్టీ నిర్ణయం మేరకే కవిత సస్పెన్షన్

- అందరితో చర్చించిన తరవాతే కేసీఆర్ నిర్ణయం
- కాళేశ్వరం నీరు వాడుకుంటూ బద్నాం చేస్తారా
- మీడియా సమావేశంలో కేటీఆర్ విమర్శలు

మాజీ ఎమ్మెల్సీ కవితను పార్టీ బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పార్టీ అధినేత కెసిఆర్ నిర్ణయమని వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందరితోఓ చర్చించి తీసుకున్న నిర్ణయమని అన్నారు. సస్పెన్షన్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రధాన సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై కవిత సోదరుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తొలిసారిగా స్పందించారు.



## వాహన కొనుగోలు దారులకు దసరా బొనాంజా

- జీఎస్టీ తగ్గించడంతో ఆగిపోయిన క్రయవిక్రయాలు
- దసరా నాటికి కొత్త వాహనాల కోసం ఎదురు చూపు

6



# మేడారం వస్తా.. క్షేత్రస్థాయి పరిశీలన చేస్తా...

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):

తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర సందర్భంగా జరిగే అభివృద్ధి పనుల పరిశీలనకు వారంలో వస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సోమవారం మేడారం, బాసర ఆలయాల అభివృద్ధిపై ఆయన మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మేడారం, బాసర ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు అధికారులు వివరించారు. మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. 100 రోజుల్లో మేడారం అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పూర్తిగా సహజ సిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని, భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు ఉండాలన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ఏరియాలవారీగా చెక్ డ్యామ్ ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని, ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానని చెప్పారు. బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధికి సంబంధించిన పలు సూచనలు చేశారు, అన్ని దేవాలయాల అభివృద్ధికి సంబంధించి స్థానిక సెంటిమెంట్ ను గౌరవించడంతో పాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నీటిగోస తీరుస్తాం

మొదటిపేజీ తరువాయి




ప్రపంచంలోనే గొప్ప ఇంజినీర్లతో నిజాం సర్కార్ ఈ ప్రాజెక్టులు కట్టింది. దూరదృష్టితో ఆలోచించి ఈ ప్రాజెక్టులు కట్టడంతో నగర దాహం తీరుతోంది. నగరంలో జనాభా పెరుగుతోంది, ఉద్యోగాల కోసం హైదరాబాద్ వస్తున్నారు. నగర జనాభా కోటిన్నరకు చేరింది. పీజేఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఖాళీ కుండలతో అసెంబ్లీ ముందు ధర్నాలు చేసి.. మంజీరా, కృష్ణా జలాలను హైదరాబాద్ తరలించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు శ్రీపాద ఎల్లంపల్లి నీటిని తరలించడానికి శంకుస్థాపన చేస్తే 2014 నుంచి నగరానికి వచ్చాయి' అని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు చెప్పారని అన్నారు. సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకెళ్తున్నామన్నారు. తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరు అడ్డం వచ్చినా ఈ పథకం పూర్తి చేస్తాం. నల్గొండ ప్రజల కోసమే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ఈ పథకం ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమే కాకుండా, నల్గొండ ఫ్లోరైడ్ సమస్య తీరుతుంది. భారత రాష్ట్ర సమితి వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగింది. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలి. త్వరలో మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎంను కలుస్తామని సీఎం అన్నారు. నల్గొండ ప్రజల కోసమే మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు కానీ.. మూసీ నది ప్రక్షాళన జరగొద్దా? అని సీఎం ప్రశ్నించారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో పనులు చేయనున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నల్లగొండ జిల్లాలో మూసీ నది కాలుష్యానికి మారు పేరుగా మారింది. ఆ నీరు త్రాగి పశువుల ప్రాణాలే కాదు మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయి. మూసీ నది నీటి వల్ల ఆడబిడ్డలకు పురిటి సమస్యలకు కారణం అవుతుంది. నల్లగొండ జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితి చూసి మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నా. హైదరాబాద్ నగరంలో డ్రైనేజీల నీరు, కంపెనీల కాలుష్యం మూసీలో కలవకుండా ఈ నిర్ణయం తీసుకున్నాను. శ్రీపాద ఎల్లంపల్లి మీ తాత ముత్తాతలు కట్టలేదు. గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే శ్రీపాద ఎల్లంపల్లి మూలం. కాకా సూచన మేరకు ప్రాణహిత చేవెళ్లకు అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుగా అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి నామకరణం చేశారు. చేవెళ్లలో రాజశేఖర్ రెడ్డి వేసిన శిలాఫలకం లేదా. కానీ దాన్ని ఆపి రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేశారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు దగ్గర 152 మీటర్ల ఎత్తులో కడతాం అని అడిగాం. 149 మీటర్లకు ఒప్పుకున్నారు. గోదావరి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం. చేవెళ్ల, పరిగి, వికారాబాద్ కు నీళ్ళు తీసుకువస్తామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు– భవనంలోని వసుధలో ఎఫ్–101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు– లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరపునా పోటీ– చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు.తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఎన్‌డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచనకు దిగారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరించారు.ఉభయసభల్లో ఎన్‌డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మందికి గాను లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది ఉన్నారు. ఎన్‌డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్‌ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. అయితే ఈ రెండు పార్టీలు తాజాగా ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి. బిఆర్‌ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు.శిరోమణి అకాలీదళ్ వంటి ఏకసభ్య పార్టీలు, స్వతంత్రులు ఎటు– మొగ్గుతారో చూడాల్సి ఉంది. రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరగ నున్నందున.. అధికార కూటమి నుంచి సుదర్శన్‌రెడ్డికి క్రాస్‌ఓటింగ్ జరుగుతుందని కాంగ్రెస్ ఆశాభావంతో ఉంది. అటు బీజేపీ కూడా.. తమిళనాడు ఎంపీల్లో కొందరు తమ రాష్ట్రానికే చెందిన రాధాకృష్ణన్ వైపు మొగ్గుచూపుతారని అంచనా వేస్తోంది. దళిత, ఆదివాసీ ఎంపీలందరూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికే మద్దతివ్వాలని తమిళనాడుకు చెందిన వీసీకే ఎంపీ తిరుమావళవన్ ఒక లేఖలో పిలుపిచ్చారు. ఆయన పార్టీకి లోక్‌సభలో ఇద్దరు సభ్యులున్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్దిష్ట పెన్నులతోనే వారు తమ ప్రాధాన్యాలను తెలుపవలసి ఉంటుంది. మరే ఇతర పెన్నులు వాడినా ఓటు చెల్లదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతి 15 మంది పార్టీ ఎంపీలకు ఒక సమన్వయకర్తను నియమించింది. ప్రతిపక్ష సభ్యులను సమన్వయపరిచేందుకు ప్రత్యేక బృందాలను మోహరించింది.

# రాష్ట్రంలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

మొదటిపేజీ తరువాయి

ఏఐలో నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించాలనే లక్ష్యంతోనే ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు డికిన్ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకున్నాం. ఇది కేవలం లాంఛనప్రాయ ఒప్పందం కాదు. రాబోయే రోజుల్లో కీలక రంగాల్లో తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య ద్వైపాక్షి సంబంధాల మెరుగుదలకు దిక్సూచీగా మారుతుంది. సమాజానికి ఉపయోగపడే అత్యాధునిక ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేయడంతో పాటు పరిశోధనలు, వ్యవస్థాపకతకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

**ఏఐ కోర్సుల రూపకల్పన, శిక్షణ, స్టార్టప్ లకు చేయూత**

'ఏఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ రంగాల్లో ప్రపంచానికి అత్యంత నైపుణ్యమున్న మానవ వనరులను తెలంగాణ నుంచే అందించాలని లక్ష్యంగా పెట్టుకుని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, యంగ్ ఇండియన్ స్కిల్ యూనివర్సిటీ సంయుక్తంగా నేటి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఏఐ కోర్సులకు రూపకల్పన చేసి, ఇక్కడి యువతకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణనిస్తాయి. మన ఏఐ స్టార్టప్ సంస్థలు అంతర్జాతీయ మార్కెట్ లో తెలంగాణ బ్రాండ్ ను మరింత విశ్వవ్యాప్తం చేసేలా ఆస్ట్రేలియా నిపుణులు మార్గదర్శకత్వం చేస్తారు ' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

**ఏఐ ఆధారిత పౌర సేవలను అందించేలా..**

'ఏఐ కేవలం ఒక సాంకేతికత మాత్రమే కాకుండా, సమ్మిళిత వృద్ధికి, మానవాభివృద్ధికి ఒక శక్తివంతమైన సాధనంగా మార్చేలా మా ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తోంది. ఈ లక్ష్య సాధనలో ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ మార్గదర్శిగా మారుతుంది. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, గవర్నెన్స్ తదితర రంగాల్లో ఏఐ వినియోగాన్ని పెంచి పౌర సేవలను మరింత సమర్థవంతంగా అందించేలా సంయుక్త పరిశోధనలు నిర్వహిస్తాం. ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు ఏఐ ఆధారిత పరిష్కారాలను కనుగొనేందుకు కృషి చేస్తాం' అని తెలిపారు.

**అందుకే ఇక్కడ ఏర్పాటు చేస్తున్నాం**

**ప్రొఫెసర్ ఇయాన్ మార్టిన్, వీసీ, డికన్ యూనివర్సిటీ**

'ఏఐలో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రశంసనీయం. ప్రజల శ్రేయస్సు కోసం సమర్థవంతమైన, బాధ్యతాయుతమైన ఏఐ పరిష్కారాలను అందించాలనే లక్ష్యంతోనే భారత్ లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాం. ఇందుకోసం తెలంగాణ అన్ని రకాలుగా అనుకూలంగా ఉందని గుర్తించాం. అందుకే ఇక్కడ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చాం' డికన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఇయాన్ మార్టిన్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కాన్సూల్ జనరల్(ఆస్ట్రేలియన్ కాన్సూలేట్– జనరల్ బెంగళూరు) స్టీవెన్, కాన్సూల్ ఆండ్రూ కాలిస్టర్, ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ కమిషనర్ వికా సింగ్, పొలిటిల్ అండ్ ఎకానమిక్ రీసెర్చ్ ఆఫీసర్ రంజని మాధవన్, డికన్ యూనివర్సిటీ ప్రతినిధులు రౌనీత్ పాహ్వ, ప్రియాంక సింగ్, గాయత్రి వేద్ నారాయణన్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ సిమెంటు ప్లాంటును పునరుద్ధరించాలి

**సీసీఐ ఉన్నతాధికారులతో మంత్రి శ్రీధర్‌బాబు**

ఖాయిలా పడిన సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆదిలాబాద్ ప్లాంటును పునరుద్ధరించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ పరిశ్రమను తిరిగి నడిపించాలని సిఎం రేవంత్ రెడ్డి, తానూ పలు సందర్భాల్లో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి హెచ్ డి కుమారస్వామిని కలిసి కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. సోమవారం నాడు సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిసిఐ సిఎండీ సంజయ్ బంగా, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తదితరులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో పునరుద్ధరణ ప్రతిపాదనలపై శ్రీధర్ బాబు చర్చించారు. ప్లాంటును ఆధునిక యంత్రాలతో పునరుద్ధరించడానికి రూ. 2 వేల కోట్లు అవసరమవుతాయని సిఎండి చెబుతున్నారని, అది జరిగితే మూడు వేల మందికి ఉపాధి దొరుకుతుందని శ్రీదర్ బాబు తెలిపారు. వెనకబడిన ఆదిలాబాద్ జిల్లాలోని ఈ భారీ పరిశ్రమను పూర్తి స్థాయిలో కేంద్ర ప్రభుత్వమే రివైవ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో కోరారని తెలిపారు. కేంద్రం ప్రతిపాదిస్తున్నట్టుగా ప్లాంటు ప్రైవేటీకరణను (డిస్ ఇన్వెస్ట్ మెంటును) తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. పునరుద్ధరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సిసిఐ కోరుతోందని, త్వరలోనే దీనిపైన తమ అభిప్రాయాలను అందచేస్తామని వెల్లడించారు. రెండు వేల ఎకరాల్లో నాణ్యతతో కూడిన సున్నపురాయి గనులు ఉన్నందున ప్లాంటు నిర్వహణ అసాధ్యమేమీ కాదని శ్రీధర్ బాబు చెప్పారు. సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ ముఖ్యకార్యదర్శి ఎన్. శ్రీధర్, గనుల శాఖ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, టిజిఐఐజి ఎండీ శశాంక తాండూరు సిసిఐ ప్లాంట్ జిఎం శరద్ కుమార్, సిసిఐ రీజినల్ మేనేజర్ ఉమేశ్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారిలు కూడా సమావేశానికి హాజరై తమ సూచనలను వెల్లడించారు.

# ఆర్థిక సంక్షోభం సృష్టించిన ఘనుడు కెసిఆర్

హైదరాబాద్, నినాదం:

బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణలో ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించారని డిప్యూటీ– సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్‌ఎస్ పార్టీ అగ్రనాయకత్వంపై భట్టి విక్రమార్క మరోసారి నిప్పులు చెరిగారు. పాలన పరంగా రాష్ట్రాన్ని బీఆర్‌ఎస్ పార్టీ నాశనం చేసిందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో డిప్యూటీ– సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మేడిగడ్డ అంశంపై తాము మాట్లాడితే.. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందంటూ బీఆర్‌ఎస్ నేతలు విమర్శిస్తున్నారని తెలిపారు. మేడిగడ్డ కుంగిందని వాస్తవాలు చెప్పిన కాంగ్రెస్ పార్టీని బీఆర్‌ఎస్ నేతలు తప్పుపడుతున్నారన్నారు. హరీష్ రావు, సంతోష్ రావులు కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో దోచుకోవడం వల్లే.. కేసీఆర్ రెండో సారి తన కేబినెట్‌లో హరీశ్ రావును అవకాశం ఇవ్వలేదని ఆయన వివరించారు. తెలంగాణలో పాలనతో పాటు– ఆర్థిక పరంగా గాడిన పెడుతున్నామని చెప్పారు. పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు.. అధికారంలోకి రాగానే రుణ మాఫీ చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు– రైతు భరోసా కింద ఇచ్చామన్నారు. దేశంలోనే రైతులకు ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ చేసిందని పేర్కొన్నారు. ఇక స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల కోసం బిల్లులు తీసుకొని వచ్చామన్నారు. అయితే గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం.. రిజర్వేషన్లకు ముకుతాడు వేసిందని విమర్శించారు. ఎల్లంపల్లి, నెట్టెంపాడు ,శ్రీశైలం, నాగార్జున సాగర్, దేవాదుల ప్రాజెక్టులు మనమే నిర్మించామని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి చాలా అవసరమని భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసికట్టు–గా పనిచేసి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ లేదా ప్రభుత్వ పదవిలో ఏదో ఒకటి తప్పకుండా వస్తుంది. కాంగ్రెస్ పార్టీ అజేయంగా ఉండేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేపట్టే ప్రతి పనికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు– కేబినెట్ అంతా అండగా ఉంటుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించేందుకు, సవాళ్లను ఎదుర్కొని న్యాయం చేసేందుకు ముందుకు వెళ్తున్నాం. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ పరిమితిని భారత రాష్ట్ర సమితి పెట్టింది. 42 శాతం రిజర్వేషన్ బిల్లును భాజపా రాష్ట్రపతి దగ్గర ఆపింది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి, భాజపా కుట్ర దాగి ఉందని భట్టి విమర్శించారు.

## తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్

తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ అని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో తెలంగాణ తొలి స్థానంలో ఉందని చెప్పారు. కర్ణాటక, హరియాణాను అధిగమించి తెలంగాణ రికార్డు సాధించిందని పేర్కొన్నారు. వార్షిక రుణ ప్రణాళికలో రాష్ట్రం మొదటి క్వార్టర్‌లోనే 33.64 శాతం సాధించింది. ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు రుణాలు ఇవ్వాలి. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వండి. ఆస్తుల తాకట్టు–, ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో రైతులను ఒత్తిడి చేయవద్దన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావిస్తున్నాం. అన్నదాతల పక్షాన రుణమాఫీ, రైతుభరోసా పేరిట బ్యాంకులకు రుణాలు జమ చేశాం. రూ.30 వేల కోట్లు– రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్రప్రభుత్వం జమ చేసింది. బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇది ఒక రికార్డు అని భట్టి విక్రమార్క తెలిపారు.

# పార్టీ నిర్ణయం మేరకే కవిత సస్పెన్షన్

హైదరాబాద్,సెప్టెంబర్ 8(నినాదం):




మాజీ ఎమ్మెల్సీ కవితను పార్టీ బిఆర్‌ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పార్టీ అధినేత కెసిఆర్ నిర్ణయమని వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందరితోట చర్చించి తీసుకున్న నిర్ణయమని అన్నారు. సస్పెన్షన్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రధాన సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై కవిత సోదరుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తొలిసారిగా స్పందించారు. తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీలో చర్చించిన తర్వాతే పార్టీ అధినేత కెసిఆర్ ఆ నిర్ణయం తీసుకున్నారని కెటిఆర్ స్పష్టం చేశారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత ప్రెస్‌మీట్ పెట్టి హరీశ్‌రావు, సంతోష్‌లను టార్గెట్ చేస్తూ.. ఆరోపణలు చేశారు. హరీశ్, సంతోష్‌లు పక్కన ఉంటారు కానీ తెలంగాణ గురించి, కెటిఆర్ గురించి ఆలోచించే వ్యక్తులు కాదని కెటిఆర్‌కు సూచించారు. వాళ్లను పక్కనపెడితే పార్టీ బతుకుతుందని, తన తండ్రి పేరు నిలబడుతుందని ఆమె అన్నారు. అయితే తాజాగా తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్‌ను కవిత గురించి ప్రశ్నించారు. దీనికి ఆయన కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీలో చర్చించిన తర్వాత అధినేత నిర్ణయం తీసుకున్నారని.. ఇంకా ఆ విషయంలో స్పందించడానికి ఏమీ లేదని చెప్పారు. దీంతో పాటు– ఉప రాష్ట్రపతి ఎన్నికలకు కూడా తమ పార్టీ దూరంగా ఉంటుందని కెటిఆర్ ఈ సందర్భంగా వెల్లడిరచారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టే సిబిఐకి కాళేశ్వరం కేసు అప్పగించారని కెటిఆర్ తెలిపారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఏమీ తేల్చలేదని కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. కాళేశ్వరం నీటిని వాడుకుంటూ ప్రాజెక్టును బద్నాం చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేసినందుకు ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు. కొండపోచమ్మ నుంచి గ్రావిటీ– ద్వారానే గండిపేటకు నీరు వస్తుందని, మూసి ప్రాజెక్టులో విడతల వారి దోపిడి జరుగుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.


UNITY Small Finance Bank Limited

కార్పొరేట్ ఆఫీస్: సెంట్రల్ బి వింగ్ మరియు నార్త్ సి వింగ్, నెస్కో ఐటి పార్క్ 4, నెస్కో సెంటర్, వెస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవే, గోరేగావ్ (తూర్పు), ముంబయి–400063.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడండి

తేది: 09.09.2025, ప్రదేశం: మేడ్చల్–మల్కాజిగిరి, తెలంగాణ — సం/– అధీకృత అధికారి, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్



INCRED FINANCIAL SERVICES LIMITED

InCred finance

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ఇమెయిల్: ganapuram.nagaraju@incred.com

ప్రదేశము : మేడ్చల్–మల్కాజిగిరి, తేది : 09.09.2025 — సం/– అధీకృత అధికారి, ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ తరపున



IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL PRLJUDGE-CUM-XIV ADDL. MAGISTRATE OF FIRST CLASS RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR

O.S.NO.694 OF 2025

BETWEEN:
T.PRADEEP REDDY And another ... PLAINTIFFS
AND
THE SUB-REGISTRAR OFFICE, HAYATHNAGAR, And Another ....... DEFENDANTS

To
D-2 ALL CONCERNED

The Plaintiffs had filed the above suit for Declaration to declare them as the legal heirs of Late G.Swarna in respect of Suit Schedule-A Property i.e., Plot No.153, admeasuring 200 sq.yds or 167.23 sq.mts in Sy.Nos.644 & 645, situated at Turkayamjal Village, the then Hayathnagar Mandal and now Abdullapurmet Mandal, Ranga Reddy District and bounded on North: Plot No.154, South: Plot No.152, East: 30 Feet Wide Road, West: Plot No.136 and Suit Schedule-B Property i.e., Plot No.13/A, admeasuring 120 sq.yds or 100.32 sq.mts in Sy.No.362/Part, situated at Turkayamjal Village, the then Hayathnagar Mandal and now Abdullapurmet Mandal, Ranga Reddy District and bounded on North: Plot No.14/A, South: Plot No.12/A, East: 30 Feet Wide Road, West: Plot No.3/A. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 19.09.2025 at 10.30 a.m. Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

(BY ORDER OF THE COURT)
K.AMARNATH REDDY,
Advocate,
Flat No.502, Uma Nivas,
Plot Nos.1 & 2, Indraprastha Colony,
Rock Town, L.B.Nagar,
Hyderabad.



COLORCHIPS NEW MEDIA LIMITED

CIN: L52110TG1985PLC051404

రిజిస్టర్డ్ ఆఫీస్: 8–3–833/85&85ఎ, ప్లాట్ నం. 85, ఫేజ్ 1, కమలాపురి కాలనీ, హైదరాబాద్–500073. తెలంగాణ, భారతదేశం.

ఇ–మెయిల్: cs@colorchipsindia.com www.colorchipsindia.com

40వ వార్షిక సాధారణ సమావేశం రిమోట్ ఇ–ఓటింగ్ నోటీసు

09.09.2025, హైదరాబాద్ — సం/– శ్రీనివాస సుధీష్ రాంభొట్ల, మేనేజింగ్ డైరెక్టర్, డిఐఎన్: 00027816


## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తటస్థంగా బిఆర్ఎస్

హైదరాబాద్ : ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ఎవరికి ఓటేయాలో తేల్చుకోలేకపోయింది. దీంతో నేడు జరుగనున్న భారత ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని బీఆర్‌ఎస్ పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్టు– తెలుస్తోంది. ఎన్డీఏ, ఇండియా కూటమి.. రెండూ తెలంగాణకు ద్రోహం చేశాయంటోన్న బీఆర్‌ఎస్ ఈ ఎన్నికల్లో తటస్థ వైఖరి అవలంభించాలని చూస్తున్నట్టు– సమాచారం. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్టు–, ప్రస్తుతం దేశ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇదే సరైన నిర్ణయమని బీఆర్‌ఎస్ అధినేత భావిస్తున్నట్టు–గా ఆ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. దీనికి సంబంధించి నేడు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉంది. బీఆర్‌ఎస్ కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్న సంగతి తెలిసిందే.

# యూరియా కోసం రోడ్డెక్కినా పట్టింపు లేని ప్రభుత్వం

## మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 8 (నినాదం):** రాష్ట్రంలో రైతులు యూరియా కోసం రోడ్డెక్కిన ఈ ప్రభుత్వానికి పట్టింపు లేదని, రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గద్వాల పర్యటనపై సోమవారం గద్వాల పట్టణంలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బాసు హనుమంతు నాయుడు అధ్యక్షతన కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ విజయుడు,స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్ ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.అంతకు ముందు కేటీఆర్ సభ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ ఈనెల 13న గద్వాల నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని కేటీఆర్ రోడ్ షోను,భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అలాగే గద్వాల మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, మాజీ జడ్పీటీసీలు, మాజీ కౌన్సిలర్లతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతారని తెలిపారు.ఎన్నికల్లో అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలయ్యాక హామీలను తుంగలో తొక్కి రైతులను, కార్మికులను, ఉద్యోగులను, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసారని విమర్శించారు. పదేళ్ల కాలంలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ రైతులకు కన్నీళ్లు రాకుండా కాపాడుకున్నారు, అన్నీ వర్గాల ప్రజలు మెచ్చే విధంగా పరిపాలన చేసి కష్టాలను రూపుమాపారని గుర్తు చేశారు.పదేళ్ల కాలంలో ఎన్నడూ యూరియా కొసం రైతులు రానియకుండా పాలన చేసే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను రోడ్డుమీదకు తీసుకువచ్చి యూరియా కోసం గంటల తరబడి లైన్లో వేచి ఉండేలా చేశారని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ కు చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపిస్తే వారు ఏ ఒక్క రోజు రైతుల కష్టాలు, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేంద్రం చేసే పనులకు అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపు తుది ఓటరు జాబితా..

## కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (నినాదం):** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నాగర్ కర్నూలు జిల్లాలోని ఎంపీటీసీలు, జడ్పీటీసీల వారిగా 1224 పోలింగ్ కేంద్రాల్లో ఫోటోలతో కూడిన ఓటర్ జాబితాను సిద్ధం చేసి ఎంపిటిసి పోలింగ్ కేంద్రాల వారిగా సోమవారం ప్రచురించడం జరిగిందని, ఎంపీటీసీలు, జడ్పీటీసిల పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ల జాబితా తయారీతో పాటు అవసరమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి ఎంపీటీసీలు, జడ్పీటీసీల ఎన్నికల ఓటర్ జాబితా షెడ్యూల్ అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నెల 6న విడుదల చేసిన షెడ్యూల్ ను కలెక్టర్ వివరిస్తూ ఈనెల 8న జిల్లా స్థాయి, మరియు మండల స్థాయి లో రాజకీయ పార్టీ నేతలతో భేటీ మండల స్థాయి రాజకీయ పార్టీ నేతలతో MPDOల భేటీ, ఈనెల 8 నుంచి 9 వరకు అభ్యంతరాల స్వీకరణ, సెప్టెంబర్ 10న తుది ఓటర్ జాబితా విడుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సమయంలో హడావుడి చేయకుండా ముందుగానే ఓటర్ల జాబితా అభ్యంతరాలను నేటి నుంచి 9వ తేదీ వరకు అభ్యంతరాలు ఉంటే తెలియపరచాలన్నారు. ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో రాష్ట్ర వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని ప్రతి ఓటర్ తన ఓటు హక్కును జాబితాలో ఉందో లేదో తెలుసుకునే అవకాశం రాష్ట్ర ఎన్నికల సంఘం కల్పించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 460 గ్రామపంచాయతీలు,214 ఎంపీటీసీ స్థానాలు, 20 జడ్పిటిసి స్థానాలు, 1224 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లా వ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రకారం 6,47,342 ఓటర్లు ఉన్నారని, అందులో 3,23,015 మంది పురుషులు, 3,24316 మంది మహిళా ఓటర్లు, 11 మంది ఇతరులు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన జడ్పిటిసి ఎంపిటిసిల ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల అభ్యంతరాల షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 10న ఓటర్ల తుది జాబితాను విడుదల చేయనున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో వివిధ గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

**SHRIRAM Finance**

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరుశ్రీఖ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఏ తేది: 07.11.2024 | డిమాండ్ నోటీసు తేది: 11.07.2025 |
|---|---|---|
| 1) బి గీత, భర్త: **బొబ్బల శివ ప్రసాద్ రెడ్డి,** వయస్సు: 45 సంవత్సరాలు, వృత్తి: చికెన్ సెంటర్, నివాసం: ఇంటి నెం. 87/1369-104, మారుతీ నగర్, జ్యుడిషియల్ కాలనీ దగ్గర, కర్నూలు (జిల్లా), పిన్ కోడ్: 518002, ఫోన్ నెం. 9963467001. **(2) బొబ్బల శివ ప్రసాద్ రెడ్డి, తండ్రి: బొబ్బల శాంతి రెడ్డి,** వయస్సు: 48 సంవత్సరాలు, వృత్తి: చికెన్ సెంటర్, నివాసం: ఇంటి నెం. 87/1369-104, మారుతీ నగర్, జ్యుడిషియల్ కాలనీ దగ్గర, కర్నూలు (జిల్లా), పిన్ కోడ్: 518002, ఫోన్ నెం. 9963467001. **(3) వి హర్షవర్ధన్ రెడ్డి తండ్రి: వి సత్యనారాయణ రెడ్డి,** వయస్సు: 28 సంవత్సరాలు, వృత్తి: రియల్ ఎస్టేట్, నివాసం: ఇంటి నెం. 7-223, పలుకూరుబండ (గ్రా॥), ములుగుండం (మం॥), కర్నూలు (జిల్లా), పిన్ కోడ్: 518350, ఫోన్ నెం. 9449001098. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 48,09,904/- | రుణము మొత్తం రూ. 30,00,000/- |

**GADWLTF2312040009 - స్థిరాస్తి యొక్క వివరణ: శ్రీ బొబ్బల శివ ప్రసాద్ రెడ్డి పేరున ఉన్న ఆస్తి.** కర్నూలు జిల్లా, కల్లూరు మం॥ & మున్సిపాలిటీ, జొహరపురం గ్రా॥ వద్ద ఎల్ నెం. 180/83, సర్వే నెంలు. 87/1, 87/2, 87/3, 88/1, 88/2, 88/3, 95/1, 95/2 లలోని ప్లాట్ కొలతలతో తూర్పు పశ్చిమం 46'6, ఉత్తరం దక్షిణం: 40'2, తూర్పు: పడమర ఉత్తరం వైపు ఏమీలేవు, తూర్పు-పడమర దక్షిణం వైపు 23 అడుగులు, ఉత్తరం-ఆగ్నేయం వైపు 47 అడుగులు, ఉత్తరం దక్షిణం, పడమర వైపు 40 అడుగులు మొత్తం 257.77 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన బి బ్లాక్‌లోని ఖాళీ ప్లాట్ నెం. 24-బి మరియు 18-ఎ యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 33 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** మిగిలిన భూమిని వి హారిక కు అమ్మినారు, **ఉత్తరం:** 60 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 24-బి మరియు 18-ఎ.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 08.09.2025, ప్రదేశం: కర్నూలు — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

---

**SHRIRAM Finance**

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరుశ్రీఖ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఏ తేది: 07.02.2025 | డిమాండ్ నోటీసు తేది: 11.07.2025 |
|---|---|---|
| (1) షాబాజ్ ట్రేడర్స్, ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్: **ఫుత్‌పక్ ఖయ్యూమ్ @ ఫుత్‌పక్ ఖయ్యూమ్, తండ్రి: ఫుత్‌పక్ బాబు,** వయస్సు: 34 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం. 5-16, రావులపల్లి (గ్రా॥), కొడంగల్ (మం॥), వికారాబాద్ (జిల్లా), పిన్ కోడ్: 509336, ఫోన్ నెం: 7995659556, **(2) షాబాజ్ ట్రేడర్స్, ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్: ఫుత్‌పక్ ఖయ్యూమ్ @ ఫుత్‌పక్ ఖయ్యూమ్, తండ్రి: ఫుత్‌పక్ బాబు,** వయస్సు: 34 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, దాని వ్యాపార చిరునామా: నివాసం: ఇంటి నెం. 3-118, రైస్ మిల్ ఎదురుగా, హైదరాబాద్ రోడ్, రావులపల్లి (గ్రా॥), కొడంగల్ (మం॥), వికారాబాద్ (జిల్లా), పిన్ కోడ్: 509336, ఫోన్ నెం: 7995659556. **(3) కమాలొద్దీన్, తండ్రి: మొహమ్మద్ గౌస్,** వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం. 3-48/1, రాణిపట్ల (గ్రా॥), మద్దూర్ (మం॥), నారాయణపేట (జిల్లా), పిన్ కోడ్: 509411, ఫోన్ నెం. 9703384381. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 54,02,588/- | రుణము మొత్తం రూ. 30,00,000/- |

**NARAPTF2408100013 - స్థిరాస్తి యొక్క వివరణ: ఫుత్‌పక్ ఖయ్యూమ్ @ ఫుత్‌పక్ ఖయ్యూమ్ పేరున ఉన్న ఆస్తి.** వికారాబాద్ జిల్లా, కొడంగల్ మం॥, రావులపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 55/ఎలో 375.00 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ ఆస్తి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** రతన్ యొక్క ఖాళీ ప్రదేశం, **పడమర:** రాచయ్య యొక్క ఇల్లు, **ఉత్తరం:** గొల్ల మాణిక్యప్ప యొక్క ఇల్లు, **దక్షిణం:** 15'-00" అడుగుల జి.పి.రోడ్డు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 08.09.2025, ప్రదేశం: వికారాబాద్ & నారాయణపేట — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

---

**HINDUJA HOUSING FINANCE**

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

### అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)


సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ సల్లూరి ప్రసాద్ (రుణగ్రహీత), 2. శ్రీమతి సల్లూరి మహేశ్వరి (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 32-1048, ఎస్‌సి కాలనీ, సింగపూర్, అర్బన్, మంచిర్యాల, తెలంగాణ, భారతదేశం- 504302. రుణ ఖాతా నెం. AP-KRM-PDPL-A000000184. | 17.06.2025 Rs.11,77,425/- | 04-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: తెలంగాణ, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మంచిర్యాల, నస్పూర్ మునిసిపాలిటీ, నస్పూర్ టౌన్, నస్పూర్ గ్రామం, కోడ్ నెం.82, బ్లాక్ 32, వార్డు నెం.1 వద్ద ఉన్న ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియాఅయ 787.95 చ.అ.లు మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 787.95 చ.అ.లు కలిగి ఉండి 206.24 చ.మీ.లకు సమానమైన లేదా 242.66 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో ఇం.నెం. 32-1048 గల ఆర్‌సిసి రూఫ్డ్ గృహం యావదాస్తి. సరిహద్దులు తూర్పు: 25 అడుగుల రోడ్డు. పశ్చిమం: ఇతరుల భూమి. ఉత్తరం: 25 అడుగుల రోడ్డు, దక్షిణం: సల్లూరి భూమయ్య ఇల్లు. | | |
| 2 | 1. శ్రీ దోమకొండ విజయ్ (రుణగ్రహీత), 2. శ్రీ దోమకొండ ప్రేమలత (సహ-రుణగ్రహీత). 3. శ్రీ దోమకొండ రాజవీరయ్య (సహ-రుణగ్రహీత). అందరి నివాసం: ఇం.నెం. 5-18, కొదురుపాక గ్రామం. కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం - 505402. శ్రీ దోమకొండ విజయ్, శ్రీ దోమకొండ ప్రేమలత మరియు సర్వే నం 312-సి, ఇం.నెం. 2-46-జె-2-ఎ, కోదురుపాక, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం, 505402. రుణ ఖాతా నెం. AP-WGL-KRNR-A000000434. | 17.06.2025 Rs.8,78,423/- | 04-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా రాజన్న సిరిసిల్ల మరియు జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ అధికార పరిధి క్రింద రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయిన్‌పల్లి మండలం, కోదురుపాక గ్రామం & గ్రామ పంచాయతీ, బోయిన్‌పల్లి మండలంలోని కొదురుపాక గ్రామం వద్ద ఉన్న 216.00 చ.గ.లు లేదా 181.44 చ.మీ.ల విస్తీర్ణము గల మొత్తం భూమిలో 190.34 చ..గ.లు (రోడ్డు ప్రభావిత ఏరియా 25.66 చ.గ.లు) విస్తీర్ణము గల భూమిలో గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియాయ 556.38 చ.అ.లు & మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 556.38 చ.అ.లు కలిగిన సర్వే నెం. 312/సి మరియు ఇం.నెం. 2-46/జె-2/ఎ గల ఉన్న భూమి మరియు ఆర్‌సిసి గృహం యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: దోమకొండ ప్రేమలత యొక్క ఓపెన్ భూమి, పశ్చిమం: సంధి శంకరయ్య యొక్క ఓపెన్ భూమి ఉత్తరం: రోడ్డు, దక్షిణం: తోట సీతా రాములు యొక్క ఓపెన్ భూమి | | |
| 3 | 1. శ్రీ జింకా పర్శరామ్ (రుణగ్రహీత), 2. శ్రీ జింకా శారద (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 4-31, సంకెపల్లె, కరీంనగర్, గ్రామీణ, కరీం నగర్, తెలంగాణ, భారతదేశం - 505302. మరియు సర్వే నెం. 397, ప్లాట్ నెం. 317, ఇం.నెం. 4-51, సంకెపల్లి, ఆర్ & ఆర్ కాలనీ, వేములవాడ, సిరిసిల్ల, గ్రామీణ, సిరిసిల్ల, తెలంగాణ, భారతదేశం - 505302. రుణ ఖాతా నెం. AP/WGL/KRNR/A000000580. | 10.06.2025 Rs.7,10,962/- | 05-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వేములవాడ, సంకెపల్లి జిపి ఆర్ & ఆర్ కాలనీ పరిధిలోని టి.ఎస్., రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలం, సంకెపల్లి రెవెన్యూ గ్రామం, సంకెపల్లి ఆర్ & ఆర్ కాలనీ వద్ద ఉన్న దిగువ తెలిపిన సరిహద్దులలో సర్వే నెం.397లోని ప్లాట్ నెం. 317లో 202.34 చ.మీ.లకు సమానమైన 242 చ.గ.ల విస్తీర్ణము గల ఖాళీ ప్రదేశముతో 408.75 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన ఇం.నెం. 4-51 గల ఖాళీ ప్రదేశముతో ఆర్‌సిసి రూఫ్ ఇల్లు యావదాస్తి. దీనితో జతచేయబడిన స్కెచ్ మ్యాప్‌లో మరింత స్పష్టముగా తెలుపబడి ఉంది. సరిహద్దులు తూర్పు :- రోడ్డు, పశ్చిమం:-ఓపెన్ ప్లాట్ నెం.367, ఉత్తరం: ఓపెన్ ప్లాట్ నెం.316, దక్షిణం: ఓపెన్ ప్లాట్ నెం.318. | | |
| 4 | 1. శ్రీ ఎడ్ల కిషోర్ (రుణగ్రహీత), 2. శ్రీమతి ఎడ్ల రవళి (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 5-39/ఎ, పెగడపల్లి, పెగడపల్లి, కరీంనగర్, సెమిఅర్బన్, పెగడపల్లె, తెలంగాణ, భారతదేశం- 505532. మరియు ఇం.నెం. 5-39/1, పెగడపల్లి, జగిత్యాల, సెమీఅర్బన్, పెగడపల్లె, తెలంగాణ, భారతదేశం- 505532. రుణ ఖాతా నెం. AP/WGL/KRNR/A000000855. | 10.06.2025 Rs.9,99,824/- | 05-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: రిజిస్ట్రార్ కార్యాలయం మల్లియాల్, తెలంగాణ రాష్ట్రం, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం కరీంనగర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మల్లియాల్ మరియు పెగడపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జగిత్యాల జిల్లా, పెగడపల్లి మండలం, పెగడపల్లి గ్రామం వద్ద ఉన్న 428.90 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో 218.41 చ.మీ.లకు సమానమైన లేదా 261.22 చ.గ.ల విస్తీర్ణము గల భూమి ఇం.నెం. 5-39/1 గల ఆర్.సి.సి. భవనం యావదాస్తి. సరిహద్దులు తూర్పు: దాత భూమి, పశ్చిమం: 12 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: కె.వెంకట్‌రాజాం ఇల్లు, దక్షిణం: మేరుగు శ్రీనివాస్ ఇల్లు. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తేది: 09-09-2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# స్థానిక ఎన్నికల నిర్వహణకు సహకరించండి

## • ఎంపీడీవో హిమబిందు



**చేవెళ్ళ సెప్టెంబర్ 08(నినాదం):** స్థానిక సంస్థల ఎలక్షన్లు శాంతియుతంగా నిర్వహించేందుకు వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఎంపీడీవో హిమబిందు అన్నారు. సోమవారం చేవెళ్ల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి (ఎంపీడీవో) కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతొ సమావేశం నిర్వహించారు.ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఏవైనా మార్పులు, అభ్యంతరలు ఉంటే తెలియజేయాలన్నారు. త్వరలో జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు శాంతియుతంగా సాగేందుకు తమ వంతు సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda**

## బ్యాంక్ ఆఫ్ బరోడా

**చార్మినార్ బ్రాంచ్**
22-7-294, పోస్ట్ ఆఫీస్ నిజాంబాగ్, జూబ్లీ దగ్గర, దేవాన్ దేవ్డి, చార్మినార్, హైదరాబాద్, తెలంగాణ-500002

### స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన

తనఖా క్రింద పెట్టిబడిన చారాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టగా బ్యాంక్ ఆఫ్ బరోడా వారి అధీకృత అధికారి అయిన సెక్యూర్డ్ క్రెడిటార్ వాటిని స్వాధీనం చేసుకొని క్రింద తెలిపిన ఖాతా/లులలోని బకాయి మొత్తములను వసూలు చేసుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో",** మరియు **"ఏదైతే ఎలా ఉందో అది అలానే"** ప్రాదిపదికన అమ్మబడును. రుణగ్రహీత/లు/తనఖాదారు/హామీదారు/లు/సెక్యూర్డ్ ఆస్తి/లు/బకాయిలు/రిజర్వు ధర/ఇ-వేలం తేది & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం ఈ క్రింది విధముగా ఉన్నవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు/ హామీదారు/లు/ తనఖాదారు పేరు & చిరునామా | తెలిసినంత వరకు తాకట్టురుణభారాలు ఏవైనా ఉంటే చరాస్తికి సంక్షిప్త వివరణ ఇవ్వండి | మొత్తం బకాయిలు | ఇ-వేలం తేది ఇ-వేలం సమయముకు ప్రారంభ సమయం & ఆఖరి సమయం | 1. రిజర్వు ధర, 2. ధరావత్తు (ఇఎండి) 3. బిడ్డు పెంపుదల మొత్తం | స్వాధీనతా స్థితి (నిర్మాణాత్మకంగా /భౌతికంగా) | ఆస్తి తనిఖీ తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | మహమ్మద్ ముదస్సిర్ యాకూబి, ఇంటి నెం. 16-1-28/11/1, జయా నగర్, సైదాబాద్, హైదరాబాద్-500059. | Vehicle Details: VOLSWAGGEN VIRTUS 1.0L 85KW TSI AT BSVI Vehicle Type: Motor Car (Sedan) Reg. No. TS11EX8391 Chassis No. MEXE22D20NT003291 Engine No. DTB059956 Model: 10/10/2022 Colour: CANDY WHITE MFG Month/Year: 08/2022 | రూ. 12,33,539.57 (రూపాయలు పన్నెండు లక్షల ముప్పై మూడు వేల ఐదు వందల ముప్పై తొమ్మిది మరియు పైసలు యాభై ఏడు మాత్రమే) + 01.09.2025 నుండి వర్తించని వడ్డీ మరియు దానిపై ఇతర ఛార్జీలు ఏవైనా ఉంటే. | 10.10.2025 సమయము: సా. 02.00 గం॥ల నుండి సా. 06.00 గం॥ల వరకు (అమ్మకం పూర్తయ్యే వరకు ఒక్కొక్కటి 10 ని॥ల ఆటో సమయం పొడిగింపుతో) | 1. రూ. 10,00,000/- 2. రూ. 1,00,000/- 3. రూ. 10,000/- | భౌతికంగా | 08.10.2025 న ఉ. 10.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు |
| 2. | మహ్మద్ బుర్హాన్, 12-116/8, హబీబ్ కాలనీ, షాహీన్ నగర్, బాలాపూర్, హైదరాబాద్-500005 | Reg. No. TS07HJ9208 Chassis No. MZBEP812LLN137414H Engine No. G4FLLV053754 Model: 2020 Colour: clear white Vehicle Details: KIA seltos smartstream G 1.5 6MT HTK BSVI | రూ. 7,72,775.92 (రూపాయలు ఏడు లక్షల డెబ్బై రెండు వేల ఏడు వందల డెబ్బై ఐదు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) + 01.09.2025 నుండి వర్తించని వడ్డీ మరియు దానిపై ఇతర ఛార్జీలు ఏవైనా ఉంటే. | 24.09.2025 సమయము: సా. 02.00 గం॥ల నుండి సా. 06.00 గం॥ల వరకు (అమ్మకం పూర్తయ్యే వరకు ఒక్కొక్కటి 10 ని॥ల ఆటో సమయం పొడిగింపుతో) | 1. రూ. 6,30,000/- 2. రూ. 63,000/- 3. రూ. 5,000/- | భౌతికంగా | 22.09.2025 న ఉ. 10.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు |

అమ్మకం యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ లింక్ **https://www.bankofbaroda.in/e-auction.htm** మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ **https://baanknet.com**కు అనుసంధానం చేస్తూ రిఫర్/విజిట్ చేయడమైనది మరియు ఔత్సాహిక బిడ్డర్లు అధీకృత అధికారి, ఫోన్ నెం. **7993316541,** మొబైల్ నెం. **7993316620**కు సంప్రదించవచ్చును.

తేది: 09.09.2024, ప్రదేశం: హైదరాబాద్ — (శ్రీ సింగ్ కృష్ణ దేవ్) అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

---

## NCC BLUEWATER PRODUCTS LIMITED

CIN:L05005TG1992PLC014678
రిజిస్టర్డ్ ఆఫీస్: ఎన్‌సిసి హౌస్, మాధాపూర్, హైదరాబాద్-500081.
ఫోన్ నెం.: 040-2326 8868, ఇ-మెయిల్: investors@nccbpl.com/www.nccbpl.com

### భౌతిక షేర్ల బదిలీ అభ్యర్థనను పునఃస్థాపన కోసం ప్రత్యేక విండో

SEBI సర్క్యులర్ నెం. SEBI/HO/MIRSD/MIRSD-PoD/P/CIR/2025/97, తేది 02 జూలై 2025 ప్రకారం, షేర్ల బదిలీ కోసం రీ-లాడ్జిమెంట్ అభ్యర్థనలను సమర్పించడానికి భౌతిక వాటాదారులకు ఒకసారి ప్రత్యేక విండోను అందించడానికి కంపెనీ సంతోషంగా ఉంది. ఈ ప్రత్యేక విండో జూలై 07, 2025 నుండి జనవరి 06, 2026 వరకు తెరవబడింది మరియు ఏప్రిల్ 01, 2019 కి ముందు అసలు షేర్ బదిలీ అభ్యర్థనలు దాఖలు చేయబడిన మరియు డాక్యుమెంట్‌లోని లోపాల కారణంగా తిరిగి ఇవ్వబడిన / గమనింపబడని లేదా తిరస్కరించబడిన కేసులకు వర్తిస్తుంది. బదిలీ కోసం షేర్ల రీలాడ్జ్ ఈ విండో నుండి డీమెటీరియలైజ్ చేయబడిన స్థితిలో మాత్రమే ప్రాసెస్ చేయబడుతుంది. అర్హత కలిగిన వాటాదారులు తమ బదిలీ అభ్యర్థనలు అవసరమైన డాక్యుమెంట్లతో పాటు కంపెనీ RTAకి KFin టెక్నాలజీస్ లిమిటెడ్, యూనిట్: ఎన్‌సిసి బ్లూవాటర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, సెలీనియం టవర్ బి, ప్లాట్ 31-32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్ - 500 032, టోల్ ఫ్రీ నెం: 1800 309 4001, ఇ-మెయిల్: einward.ris@kfintech.com, వెబ్‌సైట్: https://ris.kfintech.com వద్ద సమర్పించవచ్చు.
భౌతిక రూపంలో వాటాలను కలిగి ఉన్న వాటాదారులు తమ కెవైసిని అప్‌డేట్ చేయవలసిందిగా మరియు వారి భౌతిక వాటా సర్టిఫికేట్లను డీమెటీరియలైజ్డ్ రూపంలోకి మార్చమని కూడా అభ్యర్థించబడింది.

ఎన్‌సిసి బ్లూవాటర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ తరపున
సం/-
ప్రదేశం: హైదరాబాద్ — ఎం. వేణు గోపాల్
తేది: 08.09.2025 — కంపెనీ సెక్రటరీ

---

**यूनियन बैंक Union Bank of India**

## కొత్తకోట బ్రాంచ్ (SOL ID: 03341) - మహబూబ్‌నగర్ రీజియన్,

మొబైల్ నెం. 8500476818,
ఇ-మెయిల్ ఐడి: ubin0803341@unionbankofindia.Bank

Ref: 03341/SARFAESIA/POSSESSION NOTICE/57267132/2025-26 DATE: 03.09.2025

### స్వాధీనతా ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తకోట బ్రాంచ్ (SOL ID: 03341)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది: 10.06.2025** ప్రకారము రుణగ్రహీత/లు, **రుణగ్రహీత/దరఖాస్తుదారు: శ్రీమతి జనంపల్లి అనిత భర్త జనంపల్లి అశోక్,** చిరునామా: ఇంటి నెం. 18-130, అంబేద్కర్ కాలనీ, కొత్తకోట, వనపర్తి జిల్లా, తెలంగాణ-509381, ఫోన్ నెం. 7702984831. **కో-ఆబ్లిగెంట్: శ్రీ జనంపల్లి అశోక్ తండ్రి కె కుర్మన్న,** చిరునామా: ఇంటి నెం. 18-130, అంబేద్కర్ కాలనీ, కొత్తకోట, వనపర్తి జిల్లా, తెలంగాణ-509381, ఫోన్ నెం. 8125842794. **కో-ఆబ్లిగెంట్: శ్రీ ఎస్ పి జోసెఫ్ తండ్రి ఎస్ ఫిలిప్,** చిరునామా: ఇంటి నెం. 18-149/2, అంబేద్కర్ కాలనీ, కొత్తకోట, వనపర్తి జిల్లా, తెలంగాణ-509381, ఫోన్ నెం. 9440338779. **రుణగ్రహీత/దరఖాస్తుదారు: శ్రీమతి జనంపల్లి అనిత భర్త జనంపల్లి అశోక్,** చిరునామా: ప్లాట్ నెం. 99 & 99 భాగము, (ఇంటి నెం. 18-149/2), న్యూ అంబేద్కర్ కాలనీ, రామాంజనేయ ఇండస్ట్రీ దగ్గర, కొత్తకోట, వనపర్తి జిల్లా, తెలంగాణ-509381, ఫోన్ నెం. 7702984831 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 7,28,163/- (రూపాయలు ఏడు లక్షల ఇరవై ఎనిమిది వేల నూట అరవై మూడు మాత్రమే) + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **03 సెప్టెంబర్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తకోట బ్రాంచ్ (SOL ID: 03341)** వారికి చెందవలసిన బకాయి మొతము **రూ. 7,28,163/- (రూపాయలు ఏడు లక్షల ఇరవై ఎనిమిది వేల నూట అరవై మూడు మాత్రమే) + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర ఛార్జీల క్రింద వర్తించును.**
రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**ఆస్తి యొక్క షెడ్యూల్**

**శ్రీ జనంపల్లి అశోక్ కు** చెంది ఉండి వనపర్తి, కొత్తకోట, రామాంజనేయ ఇండస్ట్రీ దగ్గర, న్యూ అంబేద్కర్ కాలనీ, సర్వే నెం. 342/ఎఎ, 342/ఎఎ2, నివాస భూమి & భవనము ప్లాట్ నెం. 99 & 99 భాగము (ఇంటి నెం. 18-149/2) యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 15' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 91, **ఉత్తరం:** ప్లాట్ నెం. 99 భాగము, **దక్షిణం:** ఇతరుల యొక్క ప్లాటు.

తేది: 03.09.2025, ప్రదేశం: కొత్తకోట — చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, కొత్తకోట బ్రాంచ్ (SOL ID: 03341) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

---

## COSYN LIMITED


CIN: L72200TG1994PLC017415
రిజిస్టర్డ్ ఆఫీస్: 3వ అంతస్తు, టిపి హౌస్, డోర్ నం. 1-98/9/జె/15, ప్లాట్ నం. 15(పి), జైహింద్ ఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500081, టెలి: +91 733 0666 517-20
ఇ-మెయిల్: comsec@cosyn.in. వెబ్‌సైట్: www.cosyn.in

### 31వ వార్షిక సాధారణ సమావేశపు మరియు పుస్తక ముగింపు నోటీసు

ఇందుమూలంగా తెలియజేయబడమేమనగా, సెబీ (LODR) నిబంధనలు, 2015 యొక్క రెగ్యులేషన్ 42 తో కలిపి చదవబడుతూ కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 91 ప్రకారం, కంపెనీ యొక్క మెంబర్స్ రిజిస్టర్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ బుక్స్ బుధవారం, 24 సెప్టెంబర్ 2025 నుండి మంగళవారం సెప్టెంబర్ 30, 2025 వరకు (రెండు రోజులు కలుపుకొని) వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క ప్రయోజనం కోసం మూసివేయబడతాయి.
తదుపరి ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది ఏమనగా, కంపెనీ యొక్క 31వ వార్షిక సర్వసభ్య సమావేశం మంగళవారం, సెప్టెంబర్ 30, 2025న ఉదయం 10.00 గంటలకు జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్, రోడ్ నెం. 14, పోస్ట్ ఆఫీస్ దగ్గర, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033, ఇండియా వద్ద కంపెనీ సభ్యులకు పంపబడిన నోటీసులో తెలియజేయబడిన వ్యాపార లావాదేవీలను చర్చించడానికి జరుపబడుతున్నది. ఏజిఎం యొక్క నోటీసు కంపెనీ వెబ్‌సైట్ www.cosyn.in లో కూడా అందుబాటులో ఉంటుంది.
సెబీ (LODR) నిబంధనలు, 2015 యొక్క రెగ్యులేషన్ 44 మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 మరియు దాని క్రింద రూపొందించబడిన నియమాల ప్రకారం, శుక్రవారం, సెప్టెంబర్ 19, 2025 నాటికి భౌతిక లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలో షేర్లను కలిగి ఉన్న కంపెనీ సభ్యులకు 31వ వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క నోటీసులో పేర్కొన్న అన్ని తీర్మానాలపై CDSL అందించిన ఇ-ఓటింగ్ సేవల ద్వారా వారి యొక్క ఎలక్ట్రానిక్ ఓటును వేసే సౌకర్యం కల్పించబడుతుంది
ఇ-ఓటింగ్ వ్యవధి ఇ-ఓటింగ్ ప్రక్రియ 2025 సెప్టెంబర్ 27వ తేదీ శనివారం ఉదయం (9 గంటలకు) ప్రారంభమై 2025 సెప్టెంబర్ 29వ తేదీ సోమవారం 17.00 గం॥లకు) ముగుస్తుంది.
కంపెనీ యొక్క ఆర్థిక నివేదికలతో పాటు AGM నోటీసు (సమిష్టిగా "వార్షిక నివేదిక") ఆగస్టు 29, 2025 (రికార్డ్ తేదీ) నాటికి కంపెనీ రిజిస్ట్రార్లు మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్లతో ఇ-మెయిల్ చిరునామాలు నమోదు చేసుకున్న సభ్యులకు పంపబడింది. తదుపరి 31వ వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క భౌతిక కాపీలు అందజేయబడవు. అందువలన తమ ఇ-మెయిల్ చిరునామాలను అందించని సభ్యులు 2024-25 ఆర్థిక సంవత్సరానికి వార్షిక నివేదికను పొందలేరని గమనించండి. డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో తమ ఇ-మెయిల్ ఐడిని నమోదు చేసుకోని సభ్యులు, తమ డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో తమ ఇ-మెయిల్ ఐడిని నమోదు చేసుకోవాలని మరియు కంపెనీ నుండి వార్షిక నివేదిక, నోటీసులు, లేఖలు మొదలైన వాటితో సహా అన్ని కమ్యూనికేషన్‌లను ఎలక్ట్రానిక్ విధానంలో స్వీకరించడానికి xlfield@gmail.com లేదా comsec@cosyn.in వద్ద మా RTAకి వారి చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ ఐడితో వారి అభ్యర్థనను సమర్పించాలని కోరడమైనది. 31వ AGM నోటీసు మరియు వార్షిక నివేదిక 2024-25 కంపెనీ వెబ్‌సైట్ www.cosyn.in లో, స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ అనగా BSE లిమిటెడ్ www.bseindia.com లో మరియు CDSL వెబ్‌సైట్ www.evotingindia.com లో కూడా అందుబాటులో ఉంటుందని సభ్యులు గమనించవచ్చు.

బోర్డు వారి ఆదేశానుసారం
కాసిన్ లిమిటెడ్ తరపున
సం/-
తేది: 08.09.2025 — (రావి విష్ణు)
ప్రదేశం: హైదరాబాద్ — మేనేజింగ్ డైరెక్టర్

# ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ



**అల్వాల్, సెప్టెంబర్ 8 (నినాదం):** పార్కులు. ఆగిపోయిన ఇంటి పర్మిషన్లపై మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్ ప్రజావాణిలో డీసీకి ఫిర్యాదులు చేశారు. కార్పొరేటర్ శ్రావణ్ మాట్లాడుతూ మారుతి నగర్, ఓల్డ్ మల్కాజ్గిరి, నేరెడీమేట్, విష్ణుపూరిలలో పార్కులా ప్రతిపధనలను త్వరగా పూర్తి చెయ్యాలని వినతిపత్రంలో కోరారు.

---

**यूनियन बैंक Union Bank of India**

## గద్వాల్-3 బ్రాంచ్ (SOL ID: 17192) - మహబూబ్‌నగర్ రీజియన్,

మొబైల్ నెం. 9652833410,
ఇ-మెయిల్ ఐడి: ubin0917192@unionbankofindia.bank

Ref: 17192/SARFAEASIA/Possession Notice/16521476/2025-26 Date: 08.09.2025

### స్వాధీనతా ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గద్వాల్-3 బ్రాంచ్ (SOL Id: 17192)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది: 05.05.2025** ప్రకారము రుణగ్రహీత/లు, **దరఖాస్తుదారు/రుణగ్రహీత: శ్రీ మాలిమ్ ఇషాక్ అహ్మద్ తండ్రి మాలిమ్ మొహమ్మద్ సాబ్,** చిరునామా: ఇంటి నెం. 6-4-68/3, మోమిన్ మహల్లా, రాయచూర్ రోడ్, గద్వాల్ పోస్ట్ & జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509125, మొబైల్ నెం. 9849458070. **సహ-దరఖాస్తుదారు: శ్రీమతి ఫహీముస్సీసా బేగం తండ్రి మాలిమ్ ఇషాక్ అహ్మద్,** చిరునామా: ఇంటి నెం. 6-4-68/3, మోమిన్ మహల్లా, రాయచూర్ రోడ్, గద్వాల్ పోస్ట్ & జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509125, మొబైల్ నెం. 9849458070. **కో-ఆబ్లిగెంట్: కుమారి డి వెంకటమ్మ తండ్రి రాగప్ప,** చిరునామా: సీపూర్, కల్వాల్, గద్వాల్ పోస్ట్ & జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509125 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 5,24,233.54 + ఈ తేదీ వరకు వడ్డీ మరియు ఇతర చార్జీలు (రూపాయలు ఐదు లక్షల ఇరవై నాలుగు వేల రెండు వందల ముప్పై మూడు మరియు పైసలు యాభై నాలుగు మాత్రమే) + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **08 సెప్టెంబర్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గద్వాల్-3 బ్రాంచ్ (SOL Id: 17192)** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 6,23,739/- + ఈ తేదీ వరకు వడ్డీ మరియు ఇతర చార్జీలు (రూపాయలు ఆరు లక్షల ఇరవై మూడు వేల ఏడు వందల ముప్పై తొమ్మిది మాత్రమే) + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర ఛార్జీల క్రింద వర్తించును.**
రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**ఆస్తి యొక్క షెడ్యూల్**

**శ్రీ శ్రీ మాలిమ్ ఇషాక్ అహ్మద్ తండ్రి మాలిమ్ మొహమ్మద్ సాబ్ కు** చెంది ఉండి తెలంగాణ రాష్ట్రం-509125, గద్వాల్ జిల్లా, గద్వాల్ జోగులాంబ, రాయచూర్ రోడ్, మోమిన్ మహల్లా వద్ద 102.20 చ॥గ॥లు దానికి సమానమైన 85.45 చ॥మీ॥ల విస్తీర్ణములోని నివాస భవనము ఇంటి నెం. 6-4-68/3 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఎం మదిని కి చెందిన ఖాళీ ప్లాటు, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** ఫయాజ్ యొక్క ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** 10'-0" అడుగుల ప్యాసేజ్.

తేది: 08.09.2025, ప్రదేశం: గద్వాల్ — చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, గద్వాల్-3 బ్రాంచ్ (SOL Id: 17192), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

---

**यूनियन बैंक Union Bank of India**

## చండూర్ బ్రాంచ్ (SOL ID: 24731) - మహబూబ్‌నగర్ రీజియన్,

మొబైల్ నెం. 9676655409,
ఇ-మెయిల్ ఐడి: ubin0824739@unionbankofindia.Bank

Ref: 24731/SARFAESIA/Possession Notice/46155414/2025-26 Date: 03.09.2025

### స్వాధీనతా ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చండూర్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది: 11.06.2025 (డిమాండ్ నోటీసు 02.07.2025న పత్రికలలో ప్రచురించడమైనది)** ప్రకారము రుణగ్రహీత/లు, **దరఖాస్తుదారు: శ్రీ రాంప్రసాద్ మిర్యాల,** చిరునామా-1: తండ్రి కృష్ణయ్య, ఇం.నెం. 11-130/1, రాంప్రసాద్ హాస్పిటల్, చండూర్ మం॥, చండూర్, నల్గొండ జిల్లా, తెలంగాణ-508255, మొబైల్: 8008384855. **సహ-దరఖాస్తుదారు: శ్రీ మిర్యాల శ్యాం ప్రసాద్,** చిరునామా: ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్ 5, ప్లాట్ నెం 36, జె రామారావ్ అపార్ట్‌మెంట్స్, హుడా కాంప్లెక్స్, చండూర్, మొబైల్: 9494320909, చిరునామా-2: తండ్రి కృష్ణయ్య, ఇం.నెం. 3-12-92/4డి/202, ఉషోదయ రెసిడెన్సీ, రాక్ టౌన్ కాలనీ, ఎల్‌బి నగర్, హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500068, మొబైల్: 8008384855 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 40,92,876/- (రూపాయలు నలభై లక్షల తొంభై రెండు వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు మాత్రమే) + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **03 సెప్టెంబర్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చండూర్ బ్రాంచ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 40,92,876/- (రూపాయలు నలభై లక్షల తొంభై రెండు వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు మాత్రమే) + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర ఛార్జీల క్రింద వర్తించును.**
రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**ఆస్తి యొక్క షెడ్యూల్**

**శ్రీ మిర్యాల రాంప్రసాద్ కు చెందిన ఆస్తి.** తెలంగాణ, నల్గొండ జిల్లా, చండూర్ గ్రా॥ వద్ద 150.00 చ॥గ॥ల విస్తీర్ణంలో అమ్మకపు డీడ్ ప్రకారం మరియు వాస్తవ ప్రకారం 132.70 చ॥గ॥ల విస్తీర్ణములోని బ్లాక్ నెం. 12లోని నివాస భవనము ఆస్తి ఇంటి నెం. 12-11/2/ఎ యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 25'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** సంగిశెట్టి నారాయణ యొక్క ఇల్లు, **ఉత్తరం:** గుర్రం బిక్షమయ్య యొక్క ఇల్లు, **దక్షిణం:** సంగిశెట్టి కృష్ణయ్య యొక్క ఖాళీ ప్రదేశం.

తేది: 03.09.2025, ప్రదేశం: చండూర్ — చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

---

**बैंक ऑफ़ इंडिया Bank of India BOI**

13-77 & 13-77/1, గాంధీ పార్క్ ఎదురుగా, మల్కాజ్‌గిరి మెయిన్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ, ఫోన్ నెం. 040-27053862/27052893/27051718.
ఇమెయిల్: telangana@bankofindia.co.in

దిగువ నోటీసు 07.08.2025న రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపగా బట్వాడా కానందున వారాపత్రికలలో ప్రచురించడమైనది.

Ref. No. Mkj/adv/2025-26/ — Date: 07.08.2025

### SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) క్రింద నోటీసు (30 రోజుల విమోచన ప్రకటన)

**దిగువవారికి: (1) శ్రీమతి సరోజిని దుర్గంచెరువు,** ఫ్లాట్ నెం. 218, సూర్య స్ప్లెండర్ అపార్ట్‌మెంట్స్, బ్లాక్ నెం. 7, రాఘవేంద్ర నగర్ కాలనీ, నాచారం, హైదరాబాద్-500076, **2) శ్రీ సిరిల్ రిచర్డ్ దుర్గం చెరువు (సహ-రుణగ్రహీత),** ఫ్లాట్ నెం. 218, 2వ అంతస్తు, సూర్య స్ప్లెండర్ అపార్ట్‌మెంట్స్, బ్లాక్ నెం. 7, రాఘవేంద్ర నగర్ కాలనీ, నాచారం, హైదరాబాద్-500076, **3) శ్రీమతి బెన్నపల్లి శోభ రాణి (హామీదారు),** ఇంటి నెం. 3-8-16/ఎ, ఫ్లాట్ నెం. 402, గోదావరి అపార్ట్‌మెంట్స్, నెహ్రూ నగర్, రామాంతపూర్, హైదరాబాద్-500013.

సర్/మేడమ్,

SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన నోటీసు.

1. బ్యాంకు ద్వారా మంజూరు చేసిన వివిధ రుణ సదుపాయములకు సంబంధించి మీరు చెల్లించిన రూ. 7,00,008/- మీనహాయించి, రావలసిన బకాయి మొత్తం **రూ. 19,09,596.74 + 30.09.2023** నుండి నెలసరి వాయిదాలపై సాలుకు 11.50% చొప్పున వడ్డీ, వ్యయములు, చార్జీలు మొ॥గు॥ కలుపుకొని చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద **02.11.2022**తో అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసి రుణగ్రహీత(లు) మరియు హామీదారులను 60 రోజులలోగా పైన తెలిపిన మొత్తమును చెల్లించమని కోరడమైనది. పలుమార్లు డిమాండ్ నోటీసు జారీచేసిననూ చెల్లించుటలో మీరు విఫలమైనారు. పర్యవసానముగా సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 మరియు SARFAESI యాక్ట్‌లోని నిబంధనలను అనుసరించి **తేది: 16.03.2024**న ఈ క్రింద షెడ్యూల్‌లో మరింత వివరముగా తెలిపినట్లు సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనము చేసుకోవడమైనది. సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనము చేసుకున్న తరువాత కూడా డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు.
2. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లోని నిబంధనలను అనుసరించి ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజులలోగా డిమాండ్ చేసిన/రావలసిన బకాయిలు + లెక్కించన వడ్డీ, ధరలు, వ్యయములు మొ॥గు॥ వాటితో కలుపుకొని చెల్లించుట ద్వారా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసిందిగా ఈ 30 రోజుల నోటీసులో తెలుపడమైనది. విఫలమైనచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) క్రింద తనఖాపెట్టిన షెడ్యూల్ ఆస్తి యొక్క అమ్మకము/ వేలం కొరకు జారీ చేయుటకు బ్యాంకు వారు ముందుకు సాగెదరు. సదరు అమ్మకపు నోటీసును రూల్స్ ప్రకారం 2 దినపత్రికలలో (ఒకటి ఇంగ్లీషులో మరియు రెండవది స్థానిక భాషలో) ప్రచురించబడును.
3. SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) క్రింద నిబంధనలను ఉల్లఘించినచో క్రింద తెలిపిన తనఖాపెట్టిన షెడ్యూల్ ఆస్తికి సంబంధించి విడిపించే హక్కును కోల్పోయి అమ్మకపు నోటీసును ప్రచురించెదరని గమనించగలరు.
4. బ్యాంకు వారి హక్కులకు మరియు ఇతర పరిష్కార మార్గములకు అనుసరించి ఎటువంటి రద్దు లేదా ఎటువంటి స్వీకరణతో సంబంధం లేకుండా సెక్యూర్డ్ క్రెడిటార్ ఈ నోటీసు జారీ చేయడమైనదని గమనించవలెను.

**ఆస్తి యొక్క పూర్తి వివరణ**
(సరిహద్దులతో పాటు)

ఎస్ఆర్ఓ ఉప్పల్ క్రింద, రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మం॥, జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ క్రింద, నాచారం, రాఘవేంద్ర నగర్ కాలనీ, బ్లాక్ నెం. 7 వద్ద సర్వే నెంలు. 176 & 177 (భాగము)లలో మొత్తం భూమి విస్తీర్ణము 3025 చ॥గ॥లు లేదా 2528.9 చ॥మీ॥లలో 58 చ॥గ॥లు లేదా 48.48 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు 1526 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని) మరియు రెండు కార్ పార్కింగ్ స్థలం గల సూర్య స్ప్లెండర్ అపార్ట్‌మెంట్స్ నందు రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 218 యావదాస్తి మరియు మొత్తం భూమి సరిహద్దులు: **ఆస్తి సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **తూర్పు:** రోడ్డు, **పడమర:** సర్వే నెం. 176 & 177లోని భూమి, **దక్షిణం:** సర్వే నెం. 176 & 177లోని భూమి. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఖాళీ ప్రదేశం.

సం/- చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ ఇండియా

హెచ్ఐవి రహిత జిల్లాగా
# ముందంజలో ఉండాలి

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి భాయ్**



**ఖమ్మం, సెప్టెంబర్ 8(నినాదం ):** హెచ్ఐవి రహిత ఖమ్మం జిల్లా ముందంజలో ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి భాయ్ అన్నారు. సోమవారం ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఖమ్మం జిల్లాలో ఐఇసి కళాజాత ప్రోగ్రాంను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.కళావతి భాయ్ స్థానిక పాతబస్టాండ్‌లో జండా ఊపి ప్రారంభించడం జరిగింది. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి గారు మాట్లాడుతూ ఐఇసి కళాజాత ప్రోగ్రామ్స్ 10 రోజులపాటు ఖమ్మం జిల్లాలో పలు ప్రధాన కూడళ్లలో ఈ ప్రదర్శనలు కొనసాగుతాయని తెలియజేశారు. ఖమ్మం జిల్లాను హెచ్ఐవి రహిత జిల్లాగా మార్చాలని తెలియజేశారు. హెచ్ఐవి గురించి అందరూ పూర్తి సమాచారం తెలుసుకోవాలని హెచ్ఐవి సోకకుండా చూసుకోవాలని తెలియజేశారు. హెచ్ఐవి సోకిన వారిపై వివక్ష చూపకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి వెంకటరమణ జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి (ఎయిడ్స్ , లేప్రోజీ) జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ యూనిట్ సభ్యులు నాగయ్య, మహమ్మద్ అలీ, రామకృష్ణ, వీరయ్య, జాగృతి స్వచ్ఛంద సేవ సంస్థ సిబ్బంది అప్పా ప్లస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మూడేళ్ళ చిన్నారికి గుండెకు వైద్యం

## పేటెంట్ డక్టస్ ఆర్టీరియోసస్ సర్జరీ

మెడికవర్ వైద్యుల అరుదైన చికిత్స



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (నినాదం) :** మూడేళ్ళ చిన్నారికి శస్త్రచికిత్స లేకుండానే అరుదైన గుండె ప్రొసీజర్ నిర్వహించి రంధ్రం మూసివేసి పాప ప్రాణాలను మెడికవర్ హాస్పిటల్స్ వైద్య నిపుణులు కాపాడారు. నిజామాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రి వైద్యులు మరో ప్రాణరక్షక విజయాన్ని నమోదు చేశారు. కేవలం 3 సంవత్సరాల చిన్నారి గుండెలో ఉన్న రంధ్రాన్ని (పేటెంట్ డక్టస్ ఆర్టీరి యోసస్ (పీడీఏ) ఎటువంటి శస్త్ర చికిత్స చేయకుండా ప్రత్యేక పరికరం (డివైస్ క్లోజర్) సహాయంతో విజ యవంతంగా మూసివేశారు. ఈవిధానం నిజామాబాద్‌లో తొలిసారిగా అమలు చేయ బడటం విశేషం. ఈచికిత్సను సీనియర్ కార్డియాలజిస్టులు డాక్టర్ సదానంద రెడ్డి, డాక్టర్ సందీప్‌రావు విజయవంతంగా పూర్తిచేశారు. డాక్టర్ సదానంద రెడ్డి మాట్లాడుతూ పుట్టిన వెంటనే సహజంగా మూసుకుపోవాల్సిన చిన్న రక్తనాళం మూసుకుపోకపోతే దానిని పేటెంట్ డక్టస్ ఆర్టీరియోసస్ (పీడీఏ)అంటారు. దీని వల్ల పిల్లల్లో ఊపిరి తీసుకోవడంలో ఇబ్బం దులు, గుండెపై భారం వంటి సమస్యలు వస్తాయి. గతంలో దీని కోసం ఓపెన్ హార్ట్ సర్జరీ మాత్రమే ఉండేది. అయితే, ఇప్పుడు డివైస్ క్లోజర్ పద్ధతితో శస్త్రచికిత్స అవసరం లేకుండానే సురక్షితంగాచికిత్స చేయవచ్చు. రోగి త్వరగా కోలుకోవడంతోపాటు ప్రమా దాలు కూడా గణనీయంగా తగ్గుతాయని వివరించారు. డాక్టర్ సందీప్‌రావు మాట్లాడుతూ విజయం నిజామాబాద్‌లోనే అధునాతన గుండె చికిత్సలు అందుబాటులో ఉన్నా యని నిరూపిస్తోంది. మా ఆసుపత్రిలో నలుగురు అను భవజ్ఞులైన కార్డియాలజీ నిపు ణులు గుండె సంబంధిత అన్ని రకాల చికిత్సలను అందిస్తు న్నామని తెలిపారు. ఈఅరుదైన చికిత్స ఫలితంగా చిన్నారి పూర్తిగా ఆరోగ్యవంతమైందని వైద్యులు వెల్లడించారు. ఇది మెడికవర్ ఆసుపత్రి వైద్యుల నైపుణ్యానికి, సేవాభావానికి నిదర్శనమన్నారు.

# యూరియా కోసం రైతుల బాధలు..





**పాలేరు, సెప్టెంబర్8(నినాదం)** నేలకొండపల్లి మండల కేంద్రంలో సోమవారం యూరియా కోసం,తెల్లారి చామున ఐదు గంటల నుంచి,రైతులు క్యూ లైన్ లో నిలబడటం జరిగినది. అందులో ఓ మహిళ రైతు,కూరకుల మల్లమ్మ గంటల తరబడి నిలబడటంతో స్పృహతప్పి పడిపోయిన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక రైతులు వెంటనే గమనించి, ఆమెకు వాటర్ తాగించి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా ఆమె కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని హాస్పటల్ కి తీసుకెళ్లే ఏర్పాట్లు చేశారు. ఈ యూరియా కొరత గత మూడు రోజుల నుంచి జిల్లాల వారీగా ఈ సంఘటనలు రైతులకు ఇబ్బందికరంగా ఎదురవుతున్నవి. ప్రభుత్వము,తక్షణమే చర్య తీసుకుని రైతులకు ఇబ్బంది కరంగా మారే ప్రసక్తి రాకూడదని,రైతులు ఆరోపిస్తున్నారు.రైతే రాజు అనే నినాదంకు ఎక్కడ ఉన్నది.అని అధికారులు,రైతులను,ఎక్కడ,గౌరవిస్తున్నారు.ఒక ఎకరముకు ఒక యూరియా బస్తా,ఇస్తే ఎలా సరిపోతుంది.మేము పంటను ఎలా పండియాలి మా పరిస్థితి ఏంటి కౌలుదారులు పరిస్థితి ఏంటి ఇలా అయితే మేము పంటను నష్టపోవాల్సి వస్తుందని.ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని మాకు పంటలు నుంచి నష్టాలు కలగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానికి ఉందని,రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వమే రైతులపై రాద్దాంతం చేస్తుంది.అని,నిన్నగాక మొన్న ఓ అధికారి ఏఓ రైతులను అవమానపరిచాడు,మీరు తాగుబోతులు,అంటూ మీ పై కేసులు, పెడతానంటూ రైతులను అవమాన పరుస్తూ,హల్ చల్ చేశాడు.ఇలాంటి అధికారుల పై ఎందుకు చర్య తీసుకోరంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# కుమార్తె జ్ఞాపకార్థం నోటు పుస్తకాల పంపిణీ



**పాలేరు, సెప్టెంబర్ 8( నినాదం):** నేలకొండపల్లి మండల కేంద్రంలోని, వీరమల్ల కృష్ణ కుమార్తె అయిన కీ?శే గుణదర్శిని జ్ఞాపకార్థంగా ఎస్సీ బీసీ కాలనీ నందు ప్రైమరీ ప్రాథమిక పాఠశాల నందు స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య పాల్గొని విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు,పంపిణీ,చేశారు. అలాగే ఎస్సీ బీసీ కాలనీలో అంగన్వాడీ కేంద్రం నందు పిల్లలకు ప్లేట్లు,గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు గద్దెం లక్ష్మయ్య, శీలం వెంకటలక్ష్మి,ఎస్.కె హుస్సేన్,బోయిన బలరామ్, ఖమ్మం కాంతారావు,భాను, అక్కిసైదులు,వెంకన్న,లింగం ఉపేందర్,మేకల రామ్మూర్తి, దేగల రోశయ్య, నాగేందర్,బిఆర్ఎస్ నాయకులు తదితురులు పాల్గొన్నారు.

# తహసీల్దార్లు సమయానికి విధులకు హాజరుకావాలి

**ప్రభుత్వ అభివృద్ధి పనుల భూసేకరణను త్వరగా పూర్తి చేయాలి**

**భూ భారతి అర్జిలు, రెవిన్యూ అంశాలపై**
**ఆర్డీవో, తహసిల్దార్లకు కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాలు**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 8 (నినాదం) :** నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న తహసీల్దారులు తమ విధులకు సకాలంలో హాజరుకావాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పదవ సంతోష్ అన్నారు. రెవెన్యూ అధికారులు భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ పి అమరేందర్‌తో కలిసికలెక్టర్ బాదావత్ సంతోష్ నాగర్ కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ ఆర్డీఓ లతో,20 మండలాల తహసీల్దార్లతో భూ భారతి, ప్రజావాణి ఆర్జీలు, ఇందిరమ్మ ఇండ్లకి ఇసుక సరఫరా, మీసేవ సర్టిఫికెట్ల పెండింగ్‌పై, పలు రెవిన్యూ అంశాలపై కలెక్టర్ రెవెన్యూ అధికారులతో సమీక్షించారు.

కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...... తహశీల్దార్లు ప్రతి రోజు ఉదయం 10.30 గంటలకు తప్పనిసరిగా కార్యాలయానికి హాజరుకావాలి. జిల్లాలోని అన్ని తహశీల్దార్ కార్యాలయాల్లో బయోమెట్రిక్ హాజరు విధానం తప్పనిసరిగా అమలు చేయాలి, ఉద్యోగుల నెలవారీ జీతాలు బయోమెట్రిక్ హాజరు వివరాల ఆధారంగానే విడుదల చేయబడతాయిని కలెక్టర్ తెలిపినారు. అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, తాను, జిల్లాలోని తహశీల్దార్ కార్యాలయాలకు ఎప్పుడైనా ఆకస్మిక తనిఖీలు చేపడతామని ఈ తనిఖీల సందర్భంలో తహశీల్దార్లు లేదా ఇతర సిబ్బంది విధుల్లో లేకుండా అనధికారికంగా గైర్హాజరు ఉన్నట్లు గుర్తిస్తే, వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. అధికారుల హాజరు, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించడం తప్పనిసరి అని, ప్రజలకు సమయానుసారంగా సేవలు అందించడానికి కలెక్టర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ విభాగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ చెప్పారు. అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయి అధికారులు పారదర్శకతతో ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను వేగంగా పరిష్కరించాల్సిన అవసరాన్ని కలెక్టర్ వివరించారు. ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని భూ సమస్యల పరిష్కారానికి ఈ చట్టం రూపుదిద్దుకుంది అని ఆయన గుర్తుచేశారు. తిరస్కరించబడిన ప్రతి దరఖాస్తుపై సరైన కారణాలు తెలియజేయాలని, తహసిల్దార్లు ఆ తిరస్కరణ వివరాలతో ప్రొసీడింగ్‌ను దరఖాస్తుదారుడికి అందజేయడం తప్పనిసరి అని తెలిపారు. మండలాల వారీగా ప్రభుత్వ భూముల వివరాలను శుక్రవారం నాటికి కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ వ్యవహారాల్లో స్లాట్ బుక్ చేసిన లబ్ధిదారులకు అదే రోజు రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని, తహసిల్దార్ అందుబాటులో లేకుంటే డిప్యూటీ తహసిల్దార్‌ను ఇన్‌ఛార్జిగా నియమించాలనీ ఆదేశించారు. సాదా బై నామాల వివరాలను మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించి చర్చించారు. ప్రతి మండలంలో ఉన్న సాదా బై నామాల సంఖ్య, వాటి ప్రస్తుత స్థితి, చట్టపరమైన సమస్యలు, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమగ్రంగా చర్చించారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు కావలసిన భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. హైకోర్టు, సివిల్ కోర్టు, లోకాయుక్తకు సంబంధించిన కేసులను కూడా త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. మీసేవ ద్వారా దరఖాస్తు చేసిన ఆదాయ, కుల ధృవీకరణ, రెసిడెన్సీ వంటి సర్టిఫికెట్లు పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే ఆమోదం తెలపాలని సూచించారు. ప్రజలకు సొంతింటి కల నెరవేర్చడానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని, వాటి నిర్మాణానికి కావలసిన ఇసుకను ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందని కలెక్టర్ తెలిపారు. గ్రామాల వారీగా ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాను సక్రమంగా నిర్వహించడానికి రెవెన్యూ అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు సమన్వయం చేసుకోవాలి అని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు జనార్ధన్ రెడ్డి, బన్సీలాల్, సురేష్ బాబు, మాధవి, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్లు రవికుమార్, వెంకట్, శోభా తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ జిల్లాలో పకడ్బందీ అమలు

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి.. 17 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు**





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 08 (నినాదం):** స్వస్తనారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో పకడ్బందిగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలోవైద్యఆరోగ్యశాఖ ఆధ్వ ర్యంలో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వైద్య, కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. మహిళలఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రతిరోజు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యాశాఖ, సంక్షేమ శాఖ, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకులాల్లోని బాలికలందరికీస్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్,ఓరల్ క్యాన్సర్, అనిమియా, టీబీవంటి వ్యాధినిర్ధారణ పరీక్షలు జరుగుతాయన్నారు. గైనకాలజిస్ట్,ఐ స్పెషలిస్ట్, ఇయర్స్ స్పెషలిస్ట్, డర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవ లను వినియోగించుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ ఏ.ఎన్.సి. చెకప్ చేయించుకోవాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికా హారంపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, వైద్య, ఆరోగ్యశాఖ వివిధ విభాగాల అధికారులు, ఏఓకె. శ్రీనివాస్‌తోపాటు అధికారులు పాల్గొన్నారు.

# ముత్యాల చెరువు పునర్ నిర్మాణం చేయకూడదని ఎమ్మెల్యేకు వినతి



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (నినాదం):** : గత నెల 28న భారీ వర్షాల కారణంగా ఓన్నజీ పేట గ్రామ శివారులో ఉన్న ముత్యాల చెరువు (రిజర్వాయర్ ) తెగిపోవడం జరిగిన విషయం తెలిసిందే. ఈ ముత్యాల చెరును పునర్నిర్మానం చేయవద్దని చెరువు కింద ఉన్న గ్రామల ప్రజలు సోమవారం రోజున నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. భారీ వర్షాలతో ముత్యాల చెరువు తెగిపోవడంతో బీరప్పతాండ, మద్దుల తండా, వాడి, సీతాయిపేట్ తండా,సీతాయిపేట్, కొండూరు, వాల్గొట్, భీమ్గల్, గ్రామాలకు ఈ ముత్యాల చెరువు ఉండడం వలన చాలా నష్టం జరిగిందని, పంట నష్టం, ఆస్తి నష్టం, పశువుల ప్రాణ నష్టం జరిగిందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి వివరించారు. అలాగే ఇల్లు కూలిపోవడం, కరెంటు మోటార్లు ధ్వంసం కావడం, రోడ్డు ధ్వంసం కావడం, వంటివి జరిగినవన్నీ, పంట పొలాలు మళ్లీ సాగులోకి రాకుండా అయినావని వివిధ గ్రామాల కమిటీలు, వివిధ గ్రామాల ప్రజలు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి తెలిపారు. ఈ రిజర్వాయర్ వల్ల అన్ని గ్రామాలకు ప్రాణా అని ఉంది కనుక నిర్మాణం చేయవద్దని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి విన్నవించుకున్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ముత్యాల చెరువును పునః నిర్మాణం చేయడమా లేదా ఆపివేయడమా అనేది ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌లతో రివ్యూ చేసి నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని అన్నారు. ముత్యాల చెరువు కు మత్తడి నిర్మించి హాన్నాజీ పెట్ చెరువులు నిండేల ముత్యాల చెరువు కింద చెక్ డ్యాంలు కట్టి, వాటర్ ప్రెషర్ తగ్గేలా చేస్తామని దీంతో గ్రౌండ్ వాటర్ కూడా పెరుగుతుందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే వినతి పత్రం అందజేసిన వారిలో వాడి,బీరప్ప తాండ, మద్దుల తండా, సీతాయిపేట్ తండా, సీతాయిపేట్, కొండూరు, వాల్గొట్ ల గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఉన్నారు.

# జిల్లా కేంద్రంలో మాజీ ఎంపీ, ఎమ్మెల్యేల దిష్టిబొమ్మ దహనం



**నిజామాబాద్ ప్రతినిధి,సెప్టెంబర్ 8 (నినాదం):** అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులు లంబాడీల హక్కులను కాలరాసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆల్ ఇండియాబంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బాబురావు నాయక్ ఆరోపించారు. వారికుట్రలో భాగంగానే హైకోర్టు, సుప్రీంకోర్టులో ఎస్టీ జాబితాల నుండి లంబాడీల రిజర్వేషన్ ను తొలగించాలని పిటిషన్ వేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చౌహాన్‌బాబు రామ్ నాయక్ వెల్లడించారు. ఇందుకు నిరసనగా జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో ఆ ఇద్దరి దిష్టిబొమ్మలను దహనం చేశారు. అనంతరం ఆయన మాటాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితాలో ఉంచాలని రాజ్యాంగం కల్పించిన తమ హక్కులను కాలరాసేందుకు వారు కుట్రలు పన్ని తమ రిజర్వేషన్లను దక్కకుండా చేస్తున్నారని ఆయన విమర్శించారు.. వెంటనే వారు తమ లంబాడి జాతికి క్షమాపణ చెప్పి పిటిషన్‌ను ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలతో ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఈ విషయాన్ని పరిగణలోనికి తీసుకొని వారిద్దరినీ వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేసి తెల్లం వెంకట్ రావు శాసన సభ సభ్యత్వన్ని రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కోర్ర గంగాధర్ నాయక్ ,విట్టల నాయక్ జాయింట్ సెక్రటరి బలరాం నాయక్, సెక్రటరీ, భీమ్లా నాయక్ వైస్ ప్రెసిడెంట్, ఏ దేవుసింగ్ జాయింట్ సెక్రటరీ, దారావత్ గోపాల్ నాయక్ యూత్ అధ్యక్షులు , గిరిజన విద్యార్థి సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు జాదవ్ ప్రవీణ్ నాయక్, కొర్ర బంతి నాయక్ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు నరేష్ నాయక్, బాధవత్ రాజు నాయక్ ఆర్మూర్ మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గజన్ లాల్ నాయక్, వర్ని మండల జీవీఎస్ అధ్యక్షులు గుగ్లోత్ రాజేష్ నాయక్, ప్రవీణ్ నాయక్, నరేష్ నాయక్, తదితర బంజారా నాయకులు పాల్గొన్నారు.

# బిందు సేద్యంతో ఉద్యాన పంటల సాగు లాభదాయకం

**కృప ఎంటర్ప్రైజెస్ యజమాని బానోతు నాగేశ్వరరావు**



**ఖమ్మం, సెప్టెంబర్ 08(నినాదం):** బిందు సేద్యం తో ఉద్యాన పంటలు సాగు ఎంతో లాభదాయకంగా ఉంటుందని కృప ఎంటర్ప్రైజెస్ యజమాని నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఖమ్మం నియోజక వర్గం పరిధిలోని రఘునాధపాలెం మండలం పంగిడి గ్రామపం చాయతీలోనీ కొర్ర తండ లో ఉద్యాన పంట బొప్పాయి సాగు చేస్తున్న రైతు కొర్ర భద్రాజి తోటను కృప ఎంటర్ప్రైజెస్ యజమాని బానోతు నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతును ఉద్దేశించి మాట్లాడుతూ.. బిందు సేద్యం ద్వారా ఉద్యాన పంటల సాగు లాభదా యకమని ఆయన అన్నారు. బిందు సేద్యం లో వాటర్ సాలబుల్ ఫెర్టిలైజర్ ను మాత్రమే వాడాలని ఆయన అన్నారు. హెడ్ కంట్రోల్ యూనిట్ కి ఏర్పరిచిన వెంచురీ మరియు అది పనిచేయని ఎడల పోర్టబుల్ పంపు ద్వారా ఫెర్టిగేషన్ చేయవచ్చని వారు తెలియజేశారు. మోతాదు ప్రకారం నాణ్యమైన వాటర్ సాలబుల్ ఫెర్టిలైజర్ వాడాలన్నారు. అనంతరం ఫెర్టిగేషన్ విధానాన్ని రైతుకు వివరించారు. స్క్రీన్ ప్రింటర్లో ఉన్న జాలినీ ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు.

# అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ (నినాదం) :** పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా శాఖ గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి ఆధ్వర్యంలో సోమవారం జిపిఎస్ కోట గల్లీలోని ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్, ప్రసన్న కుమారి ఉపాధ్యాయులను అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కృపాల్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు నమోదు, సామాజిక సేవతోపాటు ప్రైమరీస్థాయిలో విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దడంలో విశిష్ట కృషి అందిస్తూ ఉత్తమ పౌరు లను తయారు చేస్తున్నందుకు అభినందిం చారు. చదువు తోనే ఉజ్వల భవిష్యత్తు ఉందని కావున ఉపాధ్యాయు లందరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దయానంద్, మమత, నందిని, ముకుంద మరియు చాత్రోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ దక్కించుకున్న ఉద్యోగ సంఘాలు

**బాణాసంచాలతో సంబరాలు**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 8 (నినాదం):** ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సొంత ఇంటి కలలను నిజం చేస్తూ, రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ ప్రాజెక్టు ఉద్యోగ సంఘాల హౌస్ బిల్డింగ్ సొసైటీకి దక్కింది. వ్యాపారవేత్తల పోటీ మధ్య సామరస్య చర్చలతో సొసైటీకి ప్రాజెక్టు దక్కడంతో ఉద్యోగులు ఆనందోత్సాహాలతో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘంరాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ ఈప్రాజెక్టు ఖమ్మం జిల్లా ఉద్యోగ సంఘాలకు దక్కడం రాష్ట్ర ఉద్యోగులకు గర్వకారణం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రుల సహకారంఅమూల్యమన్నారు. వ్యాపారవేత్తలు సానుకూలంగా వ్యవహరించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. టిఎన్జీవోస్ జిల్లాఅధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ ఈప్రాజెక్టు మధ్యతరగతి ఉద్యోగుల సొంతింటి కలలనునిజం చేస్తుంది. తెలంగాణలో ఉద్యోగుల కమ్యూనిటీకి ఇది ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు కట్టా కిషోర్, డా విజయ్ కుమార్, టీ ఎన్జీవో జిల్లా సెక్రటరీ కొణిదెన శ్రీనివాస్, ట్రెజరర్ వెంకన్న, రాష్ట్ర కార్యదర్శులు జైపాల్, బాలకృష్ణ, టిజీఓజిల్లా నాయకులు, ఫోరమ్ ప్రతినిధులు,పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన సంజీవరావు



**ఖమ్మం, సెప్టెంబర్ 8(నినాదం):** తెలంగాణ ఆర్.పి.ఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవరావు ఎస్సీ కమిషన్ చైర్మన్ కలిశారు. సోమవారం ఢిల్లీలో నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా ని పలు సమస్యలపై రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ ఆర్గనైజర్ మరియు ఆంధ్ర, తెలంగాణ అబ్జర్వర్ కొంపల్లి ప్రభుదాస్ నేతృత్వంలో RPI తెలం గాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవరావు, గుండెల దేవరాములు, పతంగి లింగయ్య ,బొద్దుల వెంకటేష్ కలవడం జరిగింది. నేషనల్ SC కమిషన్ కలిసి తెలంగాణలోని ఎస్సీలపై జరుగుతున్న దౌర్జన్యాలు దానికి తోడు అధికారుల నిర్లక్ష్యవైఖరి మరియు ఎస్సీలపై జరుగుతున్న అన్యాయాలపై విన్నవించగా సానుకూలంగా స్పందించి, ఖమ్మం జిల్లాలో ఎస్ఎస్సి అట్రాసిటీ కేసులపై ప్రభుత్వ అధికారులు ఉన్నోళ్లపైన కుమ్ము కాస్తున్న ప్రజాప్రతినిధులు అధికారులు పేదలపై జరుగుతున్న ఎస్ఎస్సి అట్రాసిటీ కేసులపై నిర్లక్ష్యంగా తప్పుడు సమాచారాలు ఇస్తూ పంపుతున్న వైనం దానిపట్ల ఆర్పిఐపార్టీ రాష్ట్ర వర్కింగ్ నగరికంటి సంజీవరావు ఆయన దృష్టికి వచ్చాయి జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్టేట్ ఎస్ఎస్సి కమిషన్ దృష్టి కూడా తీసుకెళ్లారు దీనికి జాతీయ చైర్మన్ త్వరలో తెలంగాణలో రివ్యూనిర్వహించి న్యాయంచేస్తానని హామీ ఇచ్చారు.

# బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా గోపిడి స్రవంతి రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి,సెప్టెంబర్8(నినాదం):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా గోపిరెడ్డి స్రవంతిరెడ్డిని నియమిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. బిజెపి రాష్ట్ర నాయకత్వం తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం కు శాయాశక్తులా పని చేస్తానని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి తెలిపారు.

# భూ వివాదంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

**కర్రలు మారణాయుధాలతో దాడులు నలుగురికి తీవ్ర గాయాలు**







**మణుగూరు,సెప్టెంబర్ 8 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తిర్లాపురం గ్రామంలో సోమవారం భూమి వివాదం లోఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఇరువర్గాలు ఘర్షణకు దిగి కర్రలు మారనాయుధాలతో దాడులు చేసుకొని తీవ్రంగా గాయ పడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి ఉపరితల గనులు విస్తరణ కోసం తిర్లాపురం రామంజరం కొండాయిగూడెం తదితర ప్రాంతాల్లో భూములు సర్వే నిర్వహించి సింగరేణి కాలరీస్ ఓపెన్ కాస్ట్ గనులను విస్తరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వము సింగరేణి ఉమ్మడిగా నిర్ణయించింది. దీనిపై ప్రజాభి సేకరణ కూడా గత వారమే సేకరించి ప్రజల అభిప్రాయాలను సింగరేణి సంస్థ సేకరించింది. దీనిలో భాగంగా తిర్లాపురం రామంజవరం గ్రామాల మధ్యలో సుమారు 815 ఎకరాలు భూమిని సింగరేణి స్వాధీనం చేసుకునేందుకు సదరు భూమి యజమానులకు నోటీసులు కూడా జారీ చేసింది. దీనిలో భాగంగానే సోమ వారం రెవెన్యూ అధికారులు సింగరేణి అధికారులు భూములను సర్వే చేసే క్రమంలో తిర్లాపురం గ్రామంలో రెండు వర్గాల మధ్య ఈ భూమి నాదంటే నాది అనిఇరు వర్గాల మధ్య తీవ్ర గర్షణకు దిగారు. అధికారులు సర్వే నిర్వహిస్తున్న వాళ్ళ ఎదురుగానే గ్రామస్తులు మారనాయుధాలు కత్తులు, కర్రలు, గొడ్డలితో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో. సర్వే నిర్వహించే సింగరేణి అధికారులు రెవిన్యూ అధికారులు ఆ ప్రాంతాల నుంచి తీవ్ర భయాందోళనతో వైదొలిగారు. ఈ ఘర్షణలో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా ముగ్గురు వ్యక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సంఘటన స్థలం నుంచి బాధితులను పోలీసులు రెవెన్యూ అధికారులు అంబులెన్స్ ద్వారా మణుగూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దీనిపై పోలీసులు హుటాహుటిన సంఘటన ప్రదేశం చేరుకుని ఇరువర్గాలవారును చెదరగొట్టారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో భూములుసర్వేపేరుతో వివాదం రేగడం గ్రామాల్లో అలజడి సృష్టిస్తుంది. సింగరేణి సంస్థ ఇచ్చే ప్యాకేజీ కోసం భూములు కోల్పోయేవారు భూ యజమానుల ద్వారా బినామీ వ్యక్తులు రంగ ప్రవేశం చేసి ఈ గొడవలకు కారుకులైనట్టుగా గ్రామస్తులు పేర్కొన్నారు. అసలు భూస్వామి కంటే బినామిలిదే దందా ఈ ప్రాంతాల్లో నడుస్తున్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి. ఇప్పటికే భూమి యజమానుల దగ్గర భూమి కొనుగోలు చేసినట్టు 2013 14 సంవత్సరాలలో బాండ్ పేపర్ల ద్వారా కొనుగోలు చేసినట్లుగా ఫోర్జరీ డాక్యుమెంట్స్ ని సృష్టించి సింగరేణి యాజమాన్యానికి రెవెన్యూ అధికారులకు సమర్పించినట్లు సమాచారం. దీంతో సింగరేణి ఇచ్చే ప్యాకేజీలో భూ యజమానులకు బినామీ వ్యక్తుల మధ్య సమన్వయం కుదరకపోవడంతో ఈ దాడులు జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు పేర్కొంటున్నారు. పరిస్థితిని మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో సీఐ నాగబాబు ఎస్ఐ రంజిత్ స్పెషల్ పార్టీ పోలీసులు ఆధ్వర్యంలో పోలీసులు 144 సెక్షన్ విధించారు. పోలీసుల రంగప్రవేశంతో గ్రామంలో వివాదం ప్రస్తుతానికి సద్దుమణిగినట్లు తెలుస్తోంది.

# ఆర్టిసి బస్సు ట్రాక్టర్ ఢీ... పలువురు గాయాలు





**మణుగూరు, సెప్టెంబర్ 8 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు అశ్వాపురం మండలాల మధ్యలో మిట్ట గూడెం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం తృటిలోతప్పింది. ఈసంఘటనలో మణుగూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న ఇటుకల ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో ట్రాక్టర్ నుజ్జునుజ్జు అవ్వగా, ఆర్టీసీ బస్సు ముందటి భాగం భారీగా డ్యామేజ్ అయింది. స్థానిక పోలీసులు ప్రత్యక్ష సాక్షులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మణుగూరు డిపోకు చెందిన టీఎస్ 28 టీబి 36 77 సూపర్ ఎక్స్ప్రెస్ బస్సు మణుగూరు నుండి ఖమ్మం వెళ్తుంది. అశ్వాపురం వైపు నుంచి మణుగూరు వైపు వస్తున్న ఇటుకల ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ రోడ్డుపై కుడివైపు రావడంతో. బస్సు ట్రాక్టరు ఎదురెదురుగా ఢీకొని ట్రాక్టర ను రక్షించే ప్రయత్నంలో బస్సు డ్రైవరు ఎడమ భాగంలోకి బస్సును తప్పించే ప్రయత్నంలో బస్సు దూసుకుని సైడ్ కాల్వలోనికి వెళ్లిపోయింది. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ తీవ్రంగా గాయపడగా బస్సులో ప్రయాణికులు పదిమందికి స్వల్ప గాయాలు కావడంతో వారిని మణుగూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సంఘటన సమాచారాన్ని తెలుసుకున్న మణుగూరు సిఐ నాగబాబు అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. సంఘటన స్థలానికి మణుగూరు డిపో మేనేజర్ శ్యాంసుందర్ పరిస్థితిని పరిశీలించి ఆర్టీసీ ఉన్నతాధికారులకుమాచారంఅందించారుగాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆర్టిసి అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

# భారత్ ఫస్ట్ మా నినాదం

**ఎన్డీఏ కూటమి అభ్యర్థికే మా ఓటు**

**కూటమిలో ఉంటూ ఇతరకు ఓటెలా వేస్తాం**

**ఉపరాష్ట్రపతి అయినా.. మరే ఎన్నికైనా ఒకే నిర్ణయం**

**విద్యార్థులు ఎన్ని భాషల్కైనా నేర్చుకోవచ్చు**

**ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్ లో మంత్రి లోకేశ్**



**అమరావతి,సెప్టెంబర్8(నినాదం):** తమ పార్టీ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి ఎల్లప్పుడూ మద్దతు చేస్తుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కి తమ మద్దతు ఉంటుందన్నారు. టీడీపీ ఎన్డీఏలో చేరిందని, మేము ఈ కూటమికి నిబద్ధతతో మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు.ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్ 2025కు ఆంధప్రదేశ్ మంత్రి, యువ నేత నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిగిన కీలక ప్రశ్నలకు లోకేష్ స్పష్టమైన సమాధానం చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉందని, ఎన్డీఏ అభ్యర్థిని మేము సపోర్ట్ చేస్తామని అన్నారు. సరైన సమయం, సరైన స్థలం, సరైన నాయకత్వం అన్నీ కలిస్తేనే గొప్ప మార్పు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అది ఉపరాష్ట్రపతి ఎన్నికల్కైనా, ఇతర ఎన్నికల్కైనా మా స్టాండ్ క్లియర్‌గా ఎన్డీఏ అభ్యర్థికే ఉన్నట్లు- తెలిపారు. ఎన్డీఏ మొదట తమ అభ్యర్థిని ప్రకటించిన తర్వాత, తన ఎంపీలతో కలిసి ఢల్లీలో సీపీ రాధాకృష్ణన్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు- లోకేష్ గుర్తు చేశారు. కానీ ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరుని తర్వాత ప్రకటించిందని అన్నారు. అప్పటికే టీడీపీ మద్దతు సీపీఆర్‌కు ప్రకటించినట్లు- చెప్పారు. మేము సీపీఆర్‌కి సపోర్ట్ చేస్తున్నామని వాళ్లకు తెలుసు. అయినా, వాళ్లు కావాలనే పొలిటికల్ గేమ్ ఆడుతున్నారని, అలాంటి రాజకీయాలకు మేము లొంగమని లోకేష్ స్పష్టం చేశారు. ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన వ్యక్తి. తెలుగు వ్యక్తికి వీరిరు ప్రాధాన్యత ఇస్తారా లేదా జాతీయ రాజకీయాలా అని అడిగినప్పుడు, లోకేష్ టీడీపీ స్లోగన్.. భారత్ ఫస్ట్ అని పేర్కొన్నారు. మా ఎజెండా భారత్ ఫస్ట్. ఇది చాలా క్లియర్. దేశాన్ని ముందుండి నడిపించే నాయకత్వానికి మేము సపోర్ట్ చేస్తామన్నారు. మోదీ నాయకత్వానికి 100 శాతం మద్దతు ఇస్తామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల వల్ల మా ఫోకస్ మారదని లోకేష్ స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు దేశ రాజకీయాల్లోకి వస్తారా అని ప్రశ్నించినప్పుడు..లోకేష్ చంద్రబాబు నాయుడు లక్ష్యాన్ని వివరించారు. చంద్రబాబు రెండు కళ్లూ ఆంధ్రప్రదేశ్‌పైనే ఉన్నాయని, ఆయన లక్ష్యం ఒకటే. ఆంధ్రప్రదేశ్‌ని నంబర్ వన్ రాష్ట్రంగా మార్చడం. ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. మేము గల్లీ లీడర్స్, ఢల్లీ లీడర్స్ కాదన్నారు. మాకు గల్లీ పొలిటిక్స్ ఇష్టం. మా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే మా గోల్ అని రూమర్స్‌కి ఫుల్‌స్టాప్ పెట్టారు. 2029 ఎన్నికల వరకు మేము ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు ఇస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని నారా లోకేశ్ సమర్థించారు. నూతన జాతీయ విద్యావిధానంలో మూడు భాషలు నేర్చుకోవాలని చెబుతున్నప్పటికీ ఎక్కడా హిందీ తప్పనిసరి అని చెప్పలేదని అన్నారు. 'నేను దిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిశాను. మాతృభాషలో బోధనపై దృష్టిపెట్టాలని ఆయన స్పష్టంగా చెప్పారు. ఒక భారతీయుడిగా మాతృభాష ప్రాధాన్యం నాకు తెలుసు. అలాగే హిందీ నేర్చుకోవడం ఎంత ముఖ్యమో తెలుసు' అని వ్యాఖ్యానించారు. తన సొంత అనుభవాన్ని లోకేశ్ వివరిస్తూ తాను కూడా మూడు భాషలు నేర్చుకున్నానని వెల్లడిరచారు. 'నేను మూడు భాషలు నేర్చుకున్న విద్యార్థిని. నా కుమారుడు కూడా అదే పని చేస్తున్నారు. ఇవాళ పిల్లలు ఐదు భాషలు నేర్చుకుంటున్నారు. జర్మన్, జపనీస్ ఇలా ఎన్నో భాషలు ఉన్నాయి. అవి నేర్చుకుంటే ఆ దేశాల్లో పని చేయడానికి వీలవుతుందని వివరించారు. ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా దక్షిణాది భాషలు నేర్చుకోవాలా? అని ప్రశ్నించగా 'ఎందుకు నేర్చుకోకూడదు? ఆంధ్రప్రదేశ్‌లోని సరిహద్దు ప్రాంతాల్లో ఒడియా, తమిళ్, కన్నడ మాధ్యమాల్లో బోధించమని ఆదేశాలు జారీ చేస్తున్నాం. పిల్లలు తాము కోరుకునే భాష నేర్చుకోవాలి. రాజకీయ నిర్ణయాల ఆధారంగా అది జరగకూడదు' అని పేర్కొన్నారు.

HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

హెడ్ ఆఫీస్: నెం. "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | **1. శ్రీ పఠాన్ హసన్ ఖాన్ తండ్రి పి రుస్తుం ఖాన్ (రుణగ్రహీత), 2. శ్రీమతి పఠాన్ ఫాతిమ బి భర్త పఠాన్ హసన్ ఖాన్ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: డి.నెం. 5-96, మంచాలకట్ట (గ్రా॥), గుడివేముల (మం॥), కర్నూలు జిల్లా-518508. **రుణ ఖాతా నెంలు. AP/KUR/KURL/A000000662.** | 14-05-2025 రూ. 8,93,644/- | 03-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఆర్‌ఓ కర్నూలు, ఎస్ఆర్‌ఓ ఓర్వకల్, కర్నూలు జిల్లా, ఓర్వకల్ మం॥, ఉయ్యాలవాడ గ్రా॥ & జి.పి., సర్వే నెం. 474 పైకిలో 113.33 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 3-64 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పిల్లల ఖాజా హుస్సేన్ ఇల్లు, పడమర: జె. సీతారామయ్య యొక్క వెనుక యార్డ్, ఉత్తరం: రాస్తా, దక్షిణం: కె. వేణుగోపాల స్వామి యొక్క స్థలం. | | |
| 2 | **1. శ్రీ కుమ్మరి వెంకటేశ్వర్లు తండ్రి కె. రంగ స్వామి (రుణగ్రహీత), 2. శ్రీమతి కుమ్మరి శంకరమ్మ భర్త కుమ్మరి వెంకటేశ్వర్లు (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: డి.నెం. 7-62, కుమ్మరి స్ట్రీట్, వెల్దొడ్ (గ్రా॥ & మం॥), కర్నూలు జిల్లా-518533. **రుణ ఖాతా నెంలు. AP/KUR/KURL/A000000718.** | 14-05-2025 రూ. 7,27,733/- | 03-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఆర్‌ఓ కర్నూలు, ఎస్ఆర్‌ఓ బండిఆత్మకూర్, నంద్యాల జిల్లా, వెల్దొడ్ మం॥, వెల్దొడ్ గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ, వార్డు నెం. 7లోని సర్వే నెం. 406/1లో 115.86 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 7-62 (అసెస్‌మెంట్ నెం. 4028) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సిసి రోడ్డు, పడమర: సిసి రోడ్డు, ఉత్తరం: కుమ్మరి బుచ్చమ్మ ఇల్లు, దక్షిణం: కుమ్మరి వెంకట రమణయ్య ఇల్లు. | | |
| 3 | **1. శ్రీ మూల విజయ్ తండ్రి ఎం సత్య (రుణగ్రహీత), 2. శ్రీమతి మూల పరమేశ్వరి భర్త మూల విజయ్ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: డి.నెం. 3-28ఎ, జి. లింగాపురం, చిన్నయ్య పాలెం, కర్నూలు జిల్లా-518513. **రుణ ఖాతా నెంలు. AP/KNL/NNDL/A000000013.** | 14-05-2025 రూ. 2,43,817/- | 04-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** కర్నూలు మరియు సిరివెల్ల రిజిస్ట్రేషన్ మరియు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు గోవిందపల్లి గ్రామ పంచాయతీ, సిరివెల్ల (మం॥), గోవిందపల్లి (గ్రా॥), సర్వే నెం. 54 పైకిలోని ఇంటి స్థలం యావదాస్తి. విస్తీర్ణము: 338.8 చ॥గ॥లు. కొలతలు: తూర్పు-పడమర: 35.8 అడుగులు, ఉత్తరం-దక్షిణం: 85 అడుగులు. సరిహద్దులు: తూర్పు: పి. శివా రెడ్డి ఖాళీ స్థలం, పడమర: టి. లక్ష్మమ్మ ఖాళీ స్థలం, ఉత్తరం: రాస్తా, దక్షిణం: అమ్మకందారుల ఖాళీ స్థలం. | | |
| 4 | **1. శ్రీ పుట్లూరు సోమ శేఖర్ రెడ్డి తండ్రి పి. నాగి రెడ్డి (రుణగ్రహీత), 2. శ్రీమతి పుట్లూరు చెన్నమ్మ భర్త పి. నాగి రెడ్డి, (సహ-రుణగ్రహీత), 3. శ్రీ పుట్లూరు చంద్ర శేఖర్ రెడ్డి తండ్రి పి. నాగిరెడ్డి (సహ-రుణగ్రహీత),** అందరి నివాసం: డి.నెం. 18-1-469, వేణుగోపాల్ నగర్, అనంతపూర్ టౌన్ & జిల్లా-515001. **4. శ్రీమతి కె భవ్య సునీత భర్త కె. పరమేశ్వర రెడ్డి (సహ-రుణగ్రహీత),** నివాసం: డి.నెం. 1-2, దర్మపురి, చాబల పోస్ట్, అనంతపూర్ జిల్లా-515812. **రుణ ఖాతా నెంలు. AP/ANP/ANPR/A000000289.** | 12-05-2025 రూ. 15,17,910/- | 04-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** అనంతపూర్ టౌన్ & జిల్లా మరియు అనంతపూర్ రెవెన్యూ డివిజన్, అనంతపూర్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, వేణుగోపాల్ నగర్, రెవెన్యూ వార్డు నెం. 18, సర్వే నెం 177-2 లో 1-56 సెంట్లు మరియు 177-4 0.36 సెంట్లు, మొత్తం 1.92 సెంట్ల విస్తీర్ణములోని ఇంటి నెం. 18-1-469 యావదాస్తి. సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 6751/1191 తేది: 18.09.1991 ప్రకారం ఎస్ఆర్‌ఓ అనంతపూర్ రిజిస్టర్డ్ చేయడినది. డాక్యుమెంట్ నెం. 6751/1991. తూర్పు-పడమర: 36 చ॥గ॥లు, ఉత్తరం-దక్షిణం: 25 చ॥అ॥లు, 100 చ॥గ॥ల విస్తీర్ణము. సరిహద్దులు: తూర్పు: జి. సుధాకర్ రెడ్డి కు చెందిన ప్లాట్ నెం. 10లోని స్థలం, పడమర: 33 అడుగుల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 1, దక్షిణం: అదే ప్లాట్ నెం. 10 అమ్మకందారు కు చెందిన విగిలిన స్థలం. | | |
| 5 | **1. శ్రీ రొద్ద నల్లక్కగారి శివయ్య తండ్రి రొద్ద నల్లక్కగారి నారాయణప్ప (రుణగ్రహీత), 2. శ్రీమతి రొద్ద నల్లక్కగారి ముత్యాలమ్మ భర్త రొద్ద మల్లక్కగారి శివయ్య (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: బండమీదిపల్లి, రాప్తాడు, అనంతపూర్ జిల్లా-515722. **రుణ ఖాతా నెంలు. AP/ANP/ANPR/A000000129.** | 12-05-2025 రూ. 7,06,620/- | 04-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** అనంతపూర్ మున్సిపాలిటీ మరియు జిల్లా, ఆర్‌ఓ అనంతపూర్, ఎస్ఆర్‌డి అనంతపూర్, ఆర్‌డి అనంతపూర్ వద్ద సర్వే నెంలు. 1967, 1968/1, 1968/3, 1969, 1971, 1972, 1973, 1974 పైకి లోని ఎ.సి. 0.068 విస్తీర్ణములోని ఇంటి నెం. 27/100, 27/115-1 యావదాస్తి. 33.22 చ॥గ॥ల, 320 చ॥అ॥లు. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 373, పడమర: ప్లాట్ నెం. 375, ఉత్తరం: కాలువ, దక్షిణం: రాస్తా. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 09.09.2025, సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# రాష్ట్రంలో యూరియా సమస్యకు చెక్

**నడ్డాతో మాట్లాని సిఎం చంద్రబాబు**

**ఉల్లిని సకాలంలో కొనేగోలు చేయాలని ఆదేశం**

**అధికారులతో సవిరీక్షించిన చంద్రబాబు**



**అమరావతి,సెప్టెంబర్ 8(నినాదం):** రాష్ట్రంలో యూరియా సమస్య లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మొత్తం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు- అధికారులు ఆయనకు వివరించారు. యూరియా సరఫరా, ఉల్లి కొనుగోళ్లు, ఆర్టీజీఎస్, తురకపాలెంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిపై చంద్రబాబు సవిరీక్ష నిర్వహించారు. పది రోజుల్లో 23,592 మెట్రిక్ టన్నుల యూరియా రాబోతున్నట్లు- అధికారులు సీఎంకు తెలిపారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి నడ్డాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. కాకినాడకు వచ్చే నౌకలో 7 రేక్‌ల యూరియా ఏపీకి ఇవ్వాలని సీఎం కోరారు. అందుకు నడ్డా సానుకూలంగా స్పందించారు. కేంద్రమంత్రి జేపీ నడ్డాకు చంద్రబాబు నాయుడు ఫోన్ చేశారు.. రాష్ట్రంలో యూరియా సరఫరాపై సవిరీక్ష నిర్వహించిన సీఎం.. సమావేశం మధ్యలోనే జేపీ నడ్డాకు ఫోన చేశారు.. కాకినాడ తీరానికి వచ్చే నౌకలో 7 వేగన్లు.. ఏపీకి కేటాయించాలని కోరారు.. దీనిపై సానుకూలంగా స్పందించారట నడ్డా.. ఇక, దీంతో, రాష్ట్రానికి 17,293 మెట్రిక్ టన్నుల యూరియాను కాకినాడ పోర్టులో దిగుమతికి జీవో జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రంలో అత్యవసరంగా యూరియా కోసం ఎదురు చూస్తున్న జిల్లాలకు యుద్ధప్రాతిపదికన యూరియాను పంపాలని అధికారులను ఆదేశించారు మంత్రి అచ్చెన్నాయుడు.. రైతులకు ఎక్కడా యూరియా సమస్య లేకుండా చూడాలని స్పష్టం చేశారు.. ఇక, రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వ ఉందని మంత్రి అచ్చెన్నాయుడికి తెలిపారు అధికారులు.. యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అచ్చెన్నాయుడు.. ఎరువుల కేటాయింపు అంశంపై కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో ఫోన్‌లో సీఎం చంద్రబాబు మాట్లాడటం వలనే రాష్ట్రానికి యూరియా కేటాయింపు జరిగిందన్నారు.. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి రైతులకు ఎరువులపై భరోసా ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.. మరోవైపు, రబీ సీజన్ కు కేంద్రం 9.3 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను రాష్ట్రానికి కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు మంత్రి అచ్చెన్నాయుడు. రబీ సీజన్‌లో యూరియా పంపిణీకి ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలని సీఎం అన్నారు. క్షేత్ర స్థాయికి వెళ్లి ఎరువులపై రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు. కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్లు, మద్దతు ధరపై సవిరీక్ష నిర్వహించిన చంద్రబాబు.. క్వింటా ఉల్లి ధర రూ.1,200కు తగ్గకుండా చూడాలని స్పష్టం చేశారు. ఒకవేళ తగ్గితే.. మిగిలిన డబ్బును ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. అరకు కాఫీకి సోకిన కాయ తొలుచు తెగులుపై చంద్రబాబు ఆరా తీశారు. ఇతర ప్రాంతాలకు సోకకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తురకపాలెం గ్రామ ఆరోగ్య పరిస్థితిపై నిత్యం సవిరీక్షించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# ఎపిలో భారీగా ఐఎఎస్‌ల బదిలీలు

**-టిటిడి ఇవోగా మరోమారు అశోక్ కుమార్ సింఘాల్**

**-జిఎడి కార్యదర్శిగా శ్యామలారావు నియామకం**



**అమరావతి,సెప్టెంబర్ 8(నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో 11 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. టీటీడీ ఈఓ శ్యామలరావును బదిలీ చేసింది. ఆయన స్థానంలో టీటీడీ ఈఓగా అనిల్ కుమార్ సింఘాల్‌ను నియమించారు. గతంలోను సింఘాల్ టిటిడి ఇవోగా పనిచేశారు. మరోమారు ఆయనకు అవకాశం ఇవ్వడం గమనార్హం. ఇకపోతే శ్యామలరావును సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శిగా నియమించారు. గవర్నర్ ప్రత్యేక కార్యదర్శిగా అనంత్‌రామ్‌ను బదిలీ చేశారు. రెవెన్యూశాఖ (ఎండోమెంట్) కార్యదర్శిగా ఎం.హరిజవహర్‌లాల్‌ను నియమించారు. ఆ స్థానంలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న వాడ్రేవు వినయ్ చంద్‌ను రిలీవ్ చేసింది.అటవీ, పర్యావరణ శాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండేను నియమించింది. మైనార్టీ, సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్‌ను బదిలీ చేసింది. ఫ్యాక్టరీస్, బాయిలర్స్ అండ్ ఇన్సురెన్స్, మెడికల్ సర్వీసెస్ కార్యదర్శిగా ఎం.వి.శేషగిరి బాబు బదిలీ చేసింది. ఆయనకు లేబర్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.ఇక వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఎంటీ-. కృష్ణబాబును.. రోడ్లు, భవనాలు శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. అలాగే పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు శాఖకు స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఆరోగ్య శాఖ కార్యదర్శిగా సౌరవ్ గౌర్‌ను బదిలీ చేశారు. ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేష్ కుమార్ విరీనాను నియమించారు. ఆయనకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే ఢల్లీలోని ఏపీ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్‌ను బదిలీ చేశారు. ఐఏఎస్‌ల బదిలీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు గత కొన్ని రోజులుగా తీవ్ర కసరత్తు చేశారు. బాగా పని చేసిన వారిని ప్రోత్సహించేలా నిర్ణయం తీసుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు. ఈ మేరకు తితిదే ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఐదేళ్లో విద్యను భ్రష్టు పట్టించిన వైకాపా

**మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు**



**విజయవాడ, సెప్టెంబర్ 8(నినాదం):**మెడికల్ కాలేజీలపై వైకాపా నేతల వ్యాఖ్యలను మంత్రి కొల్లు రవీంద్ర ఖండించారు. అభివృద్ధికి, అమ్మకానికి తేడా తెలియని వ్యక్తులు వైకాపా నాయకులని ఎద్దేవా చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో వైద్య విద్యను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మచిలీపట్నం మెడికల్ కాలేజీకి జగన్ ఏం చేశారని ప్రశ్నించారు. వైకాపా నేతలు తప్పుడు ఆరోపణలను నమ్ముకున్నారని విమర్శించారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. పీపీపీ పద్ధతితో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేస్తే తప్పేంటని నిలదీశారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే మచిలీపట్నం మెడికల్ కాలేజీ పనులు పూర్తయ్యాయని చెప్పారు. హామీ మేరకు సంక్షేమ పథకాలన్నీ అమలు చేశామన్నారు. మెడికల్ కాలేజీలపై వైకాపా నేతలు చర్చకు సిద్ధమా అని మంత్రి కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు.

## వైకాపా సభ్యులు ప్రజా తీర్పును గౌరవించాలి

**-అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలి: స్పీకర్**

**అనకాపల్లి,సెప్టెంబర్ 8(నినాదం):**అసెంబ్లీ సమావేశాలకు హాజు కావడం ద్వారా ప్రజలకు జవాబుదారీగా ఉండాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వైకాపా సభ్యులకు సూచించారు. గెలిపించిన ప్రజలను వంచించడం తగదని అన్నారు. ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఈ నెల 18 నుంచి ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. ఈ సమావేశాలకు వైకాపా ఎమ్మెల్యేలు హాజరుకావాలని శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు కోరారు. సోమవారం అనకాపల్లిలో పర్యటించిన ఆయన.. మీడియాతో మాట్లాడారు. యూరియాపై వైకాపా నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని సమస్యలపై చర్చించేందుకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలన్నారు. అందరు ఎమ్మెల్యేలలాగే వైకాపా ఎమ్మెల్యేలకు కూడా సమయం ఇస్తామని స్పీకర్ అయ్యన్న పాత్రుడు స్పష్టం చేశారు. సమస్యలపై చర్చించడానికి విపక్ష పాత్రఅసవరం లేదన్నారు. అది ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం వస్తుందే తప్ప డిమాండ్ చేస్తే రాదన్నారు.

## పెట్రో కెమికల్స్‌లో మరోమారు మంటలు

**విశాఖపట్నం,సెప్టెంబర్ 8(నినాదం):** విశాఖపట్నంలోని ఈస్టిండియా పెట్రో కెమికల్స్(ఈఐపీఎల్)లో ఆదివారం మధ్యాహ్నం పిడుగుపడి మంటలు ఏర్పడిన ట్యాంకర్ పై భాగంలో తాజాగా మరోసారి మంటలు చెలరేగాయి. ఇథనాల్ ట్యాంకర్ పైభాగంలో పెద్ద ఎత్తున మంటలు అలముకున్నాయి. పక్కనే ఉన్న ట్యాంకలకు మంటలు అంటు-కునే అవకాశం ఉన్న తరుణంలో పోర్ట్ అధికారులు ఇండియన్ నేవీ సహకారం కోరారు. నేవీ హెలికాప్టర్ల సాయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఆదివారం మధ్యాహ్నం భారీవర్షం కురవగా 7,500 టన్నుల సామర్థం గల పెట్రోల్ ట్యాంక్‌పై పిడుగు పడింది. దీంతో పైకప్పు పడిపోయి మంటలు చెలరేగాయి. అధికారులు 10 అగ్నిమాపక శకటాలను తీసుకొచ్చి మంటలను అదుపు చేశారు. తాజాగా మరోసారి మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

## సీపీఎస్ ఉద్యోగులకు ప్రభుత్వం తీపికబురు

**-మొదటి విడుత డీఏ బకాయిల విడుదల**

**అమరావతి,సెప్టెంబర్ 8(నినాదం):** సీపీఎస్ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. మొదటి విడుత డీఏ బకాయిలను విడుదల చేసింది ఏపీ ప్రభుత్వం. త్వరలోనే మిగిలిన సీపీఎస్ ఉద్యోగులు అందరికీ 90శాతం బకాయిలు చెల్లించేందుకు ఏర్పాట్లు చేసింది. సుమారు ఆరు విడుతలుగా ఈ మొత్తం చెల్లింపునకు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఒక్కో ఉద్యోగికి రూ. 40వేల నుంచి రూ.70వేల వరకు సోమవారం వారి అకౌంట్లకు జమచేసింది ప్రభుత్వం. మిగిలిన వారికి ఆరు విడతల్లో అంటే ఒక్కో ఉద్యోగికి రూ. 2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకూ బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. డీఏ బకాయిల విడుదల పట్ల ఏపీ సచివాలయ సీపీఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు కోట్ల రాజేష్, నాపా ప్రసాద్‌లు హర్షం వ్యక్తం చేశారు.

# దండిగా ఎరువులు ఉంటే ఎందుకు ఇవ్వరు

**క్యూ లైన్లలో రైతులు పడిగాపులు పడుతుంటే చోద్యమా?**

**ఎరువు కోసం ఏలూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన**


**ఏలూరు,సెప్టెంబర్ 8(నినాదం):** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ), ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రైతులకు ఎరువులను సక్రమంగా అందించాలని, బ్లాక్ మార్కెట్లో ఎరువులు అమ్మకాలను అరికట్టాలని, రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతుల సమస్యలు తీరేంతవరకు పోరాడుతామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డేగా ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతుల కష్టాలను తీరుస్తామని, రైతులకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత రైతులు పడుతున్న కష్టాలను ఇబ్బందులను తొలగించడానికి ఏమాత్రం ప్రయత్నం చేయడంలేదని విమర్శించారు. రాష్ట్రంలోని రైతులు ఎండనక, వాననక ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడి పడిగాపులు పడుతున్నారని,పెద్ద వయసు కలిగిన రైతులు క్యూ లైన్లలో నిలబడలేక చెప్పులు, కర్రలు, గొడుగులు, క్యూ లైన్లో పెట్టి ఎరువుల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం,అధికారులు ఇవేమి పట్టనట్లు వేల మెట్రిక్ టన్నుల ఎరువులు ఉన్నాయని అబద్ధాలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. బ్లాక్ మార్కెట్లో యూరియా బస్తా వంద రూపాయలు అదనంగా, డీఏపీ బస్తా రెండు వందల అదనంగా నల్ల వ్యాపారుల విక్రయిస్తుంటే ప్రభుత్వం కనీస చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు.నానో ఎరువులను వాడుకోవాలని చెబుతున్న ప్రభుత్వం మాటలు వింటే రైతులు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నానో ఎరువుల కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం కుమ్మ-క్కై-÷-క కృత్రిమ ఎరువుల కొరత సృష్టిస్తుందా అనే సందేహాన్ని వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరి పంట వేయవద్దని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడవద్దని చెప్పడం చూస్తుంటే కూటమి ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారం కోసం ఎటువంటి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇటు-వంటి వ్యాఖ్యల వలన రైతాంగానికి, వ్యవసాయానికి తీవ్ర నష్టం జరిగే పరిస్థితి ఉందని, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటు-న్న ఎరువుల కొరత సమస్యను పక్కదారి పట్టించే విధంగా మాట్లాడడం దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం జరిగిన పొరపాట్లను సరిదిద్దుకునే విధంగా అధికారులను సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటు-న్న ఎరువుల కొరతను నివారించే ప్రయత్నం చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతాంగానికి తక్షణమే యూరియా,డిఏపి వంటి ఎరువులను అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.??సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎరువుల కొరత వలన అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు ఎరువులను సరిపడా అందించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు అన్ని ఎమ్మార్వో కార్యాలయాలు వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు ఎరువులు సరిపడా ఉన్నాయని చెబుతున్నా రాష్ట్రంలోని రైతులు క్యూ లైన్లలో నిలబడి పడిగాపులు కాస్తున్న విషయం అధికారులు దృష్టికి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. క్యూలైన్లలో రైతులను నిలబడవద్దని చెబుతున్న ప్రభుత్వం ఇంటింటికి అందించే కార్యక్రమం ఏమన్నా చేపట్టారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎరువులకు ప్రత్యామ్నాయంగా నానో ఎరువులను వినియోగించాలని చెబుతుంటే రైతులు మాత్రం నానో ఎరువుల వలన పంట దిగుబడి రాదని ఆవేదన వ్యక్తం చేస్తున్న విషయాన్ని ప్రభుత్వం అధికారులు పరిశీలించాలని తెలిపారు. కృత్రిమ ఎరువుల కొరతను సృష్టించడం ద్వారా నానో ఎరువులను వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా అనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో 70 శాతం మాత్రమే వ్యవసాయం సాగు చేస్తున్నారని అటు-వంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అందించే యూరియా,డిఎపి అధికంగా ఉండాలి గాని కొరత ఎలా వచ్చిందనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. 30శాతం సాగు తగ్గినప్పటికీ ప్రభుత్వం ఎరువులను అందించలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో ఉందా అని ప్రశ్నించారు. బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్న యూరియా,డిఎపి లను అరికట్టి కూటమి ప్రభుత్వం తక్షణమే రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల కొరత సమస్యను నివారించాలని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా వ్యాప్తంగా రైతులు ఎరువుల కోసం పడిగాపులు కాస్తూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలకు ఇప్పుడు చేస్తున్న పాలనకు పొంతన లేదని విమర్శించారు. జిల్లా కలెక్టర్ స్థాయి నుండి అధికారులు అందరూ రైతులకు ఎరువుల కొరత లేదని అబద్ధాలను చెబుతున్నారని క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటూ రైతులకు యూరియా, డిఏపి అందుబాటులో లేదని తెలిపారు. గత పది రోజులుగా జిల్లా కలెక్టర్ పదే పదే జిల్లాలో ఎరువుల కొరత లేదని చెబుతున్నప్పటికీ జిల్లాలో అనేకచోట్ల రైతులు ఎరువులు కోసం క్యూ లైన్ లలో పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎరువుల కొరత లేనప్పుడు జిల్లా ఇన్చార్జి మంత్రి గారు ఈరోజు ప్రత్యేకించి సమావేశం ఎందుకు ఏర్పాటు- చేశారని ప్రశ్నించారు. అధికారులు పొంతనలేని సమాధానాలు చెప్పకుండా రైతులకు సకాలంలో యూరియా డిఏపి వంటి ఎరువులను అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల తహసీల్దార్ గాయత్రికి వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, ఏరియా కార్యవర్గ సభ్యులు మావూరి విజయ, కొల్లూరి సుధారాణి, కొండేటి రాంబాబు, కొండేటి బేబీ, ఎంఎ హకీం, ఏరియా కౌన్సిల్ సభ్యులు భజంత్రీ శ్రీనివాసరావు, తమ్మిశెట్టి రమణయ్య, దాసిపల్లి ఆదినారాయణ, గుంజే శ్రీను, దాచేపల్లి ఎర్రయ్య, వెదురుపర్తి శారద,షరీఫ్,ముదపాక ధనలక్ష్మి, ముదపాక సత్యనారాయణ,తోట సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మావాడు రాజకీయాల్లో వస్తున్నాడు

**కొడుకుతో కలసి ఉల్లి మార్కెట్ సందర్శించిన షర్మిల**



**కర్నూలు,సెప్టెంబర్ 8(నినాదం):** అవసరమైనప్పుడు తన కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడని ఆంధప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ- అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తేల్చేశారు. కర్నూల్ ఉల్లి మార్కెట్ సందర్శించిన సందర్భంలో షర్మిల ఈ వ్యాఖ్యలు చేశారు. క్వింటా ఉల్లి రూ.600 ధర కూడా పలకడం లేదన్న షర్మిల.. గతం సంవత్సరం క్వింటా ఉల్లి రూ. 4500 ఉందని చెప్పారు. మార్క్ ఫెడ్ ద్వారా రూ. 1200 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వం చెప్తోందని.. అయితే రైతులు ఆరు వందలకే ఎందుకు అమ్ముకుంటున్నారో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. క్వింటా ఉల్లి రూ. 1200 లకు ఏ ఒక్క రైతు నుంచి కొనుగోలు చేయడం లేదని షర్మిల అన్నారు. ప్రభుత్వం క్వింటా ఉల్లి 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నంకు పాల్పడిన ఇద్దరు ఉల్లి రైతులపై కేసులు పెట్టారని షర్మిల ఎద్దేవా చేశారు. ఇలా ఉండగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ వస్తున్న షర్మిల, తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి సైతం రాజకీయ రంగంలోకి ప్రవేశించనున్నట్లు- ప్రకటించారు. ఈ ప్రకటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది. ముఖ్యంగా వైసీపీ పార్టీ మీద ఈ ప్రకటన ప్రభావం బాగానే చూపుతోంది. ఈ ఉదయం కర్నూల్‌లోని ఉల్లి మార్కెట్‌ను షర్మిల తన కుమారుడు రాజారెడ్డితో కలిసి సందర్శించారు. పర్యటనకు ముందు రాజారెడ్డి తన అమ్మమ్మ వైఎస్ విజయమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. ఇది రాజకీయ ప్రవేశానికి సంకేతంగా కనిపిస్తోంది.



# లక్ష్యం చేరని సంపూర్ణ అక్షరాస్యత

సంపాదకీయం

ఏ దేశమైనా అక్షరాస్యతను కలిగివుంటేనే అభివృద్ధి చెందుతుంది. దేశంలో నిరక్ష్యరాస్యతను తొలగించిన నాడే పురోగమిస్తుంది. ప్రతి ఏటా సెప్టెంబర్ 8వ తేదీని 'అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం'గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే సంపూర్ణ అక్షరాస్యత విషయంలో కేంద్ర,రాష్ట్రాలు ఇంకా పూర్తిస్థాయిలో కృషి చేయడం లేదు. గ్రామాల వారీగా అక్షరాస్యతకు కృషి చేయడం లేదు. నవంబర్ 17, 1965 సంవత్సరంలో యునెస్కో సభ్యదేశాల విద్యాశాఖ మంత్రుల మహాసభ అనంతరం అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రకటించగా 1966 నుండి జరుపుకుంటున్నాం. అక్షరాస్యత అంటే సాంప్రదాయకంగా భాషను ఉపయోగించేందుకు అవసరమైన చదవటం, రాయటం, వినటం, మాట్లాడటం అనే నాలుగు ప్రాథమికాంశాలు తెలుసుకోవటాన్నే అక్షరాస్యత అనవచ్చు. అయితే మనిషి దైనందిన జీవితంలో ఈ రాయడం, చదవటం మాత్రమే అక్షరాస్యత అనేది కాదనీ, అక్షరాస్యత అంటే మనిషి గౌరవం, అవకాశాలు, అభివృద్ధి గురించి చెప్పడమే నిజమైన అక్షరాస్యత అని కొంతమంది పెద్దలు చెబుతుంటారు. ఉన్నతమైన జీవనానికి ప్రపంచం అన్నిరంగాల్లో ముందుకు సాగేందుకు విద్య, విజ్ఞానం ఎంతో అవసరం. అయితే ప్రపంచంలో కొన్ని దేశాలు వెనుకబడి ఉండడానికి నిరక్షరాస్యత ముఖ్యకారణం. అలా వెనకబడిన దేశాలను ముందుకు తీసుకురావడానికే అక్షరాస్యతను శాతాన్ని పెంచాలి. ఇది పిల్లల్లోనే కాకుండా వయోజన విద్య మీద కూడా కేంద్రీకరించబడిరది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు. ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుం డటం తప్ప మరోటి కాదు. అనేక రాష్ట్రాలు సగటు అక్షరాస్యతా శాతానికి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మొత్తం మీద ప్రపంచ నిరక్షరాస్యుల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. గతంలో వయోజన విద్యకు ప్రాధాన్య ఇచ్చేవారు. ఈ మధ్య అది కనిపించడం లేదు. ప్రతి ఒక్కరిని అక్షరాస్యులను చేయాలన్న సంకల్పం యేరకు గ్రామస్థాయిలో సర్వేచేసి పిల్లలను బలవంతంగా స్కూళ్లకు చేర్చారు. అలాగే పనిప్రదేశాల్లో బాలకార్మికులను లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఏకోపాధ్యాయ పాఠశాలలన పెంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా, కేవలం అక్షరజ్ఞానం కలిగించేలా చూడాలి. ఏటా ఉత్సవాలు జరపడంతో పాటు చేస్తున్న కృషికి అనుగుణంగా అక్షరాస్యత పెరిగిందా లేదా అన్నది బేరీజు వేసుకోవాలి.స్థిరమైన ఆర్థికాభి వృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధిం చాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన 79ఏళ్లు గడుస్తున్నా సంపూర్ణ అక్షరాస్యతను సాధించలేదు. అందరూ చదివినప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతుంది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు.ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుండటం తప్ప మరోటి కాదు. ప్రపంచ నిరక్షరాస్యు ల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధించాల్సిన అవసరం ఉంది. ప్రధానగా విద్యారంగం పట్ల కేంద్ర, రాష్ట్రాలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ కేటాయింపును తగ్గించే స్తున్నాయి. జనాభాకు అనుగుణంగా విద్యారంగ అభివృద్ధి జరగడం లేదు. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా..మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా ఈ రంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తు తున్నా పట్టించుకోవడం లేదు.కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక పట్టాలకెక్కడం లేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. ప్రభుత్వ రంగంలో ప్రాథమిక విద్యకు బలమైన పునాదులు పడాలి. అలాగేకార్పోరేట్ దోపిడీని అరికటటాలి. అప్పుడే విద్యారంగం విస్తృతం కాగలదు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యావిధానంలో చదవాలన్న ఆకాంక్ష అమలు కావడం లేదు. విద్యాభివృద్ధిలో కులరహిత హాస్టళ్లు ఉండకూడదు. కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. అయితే ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉండగానే గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల సమగ్ర విద్యాపథకం అటకెక్కిందనే భావించాలి. సమగ్రమైన విద్యతో పాటు, విద్యార్థి అన్ని రంగాల్లో రాటుదేలేలా విద్యా సంస్కరణలు రావాలి. ప్రతి ఒక్కరూ చదవడం,రాయడం లక్ష్యంగా ముందుకు సాగాలి. కనీసం పేపర్ చదవగలిగేలా చేయాలి. ఇంటర్‌నెట్ విస్తృతి పెరిగినా ప్రభుత్వ ప్రోత్సాహం దక్కడం లేదు. అయితే గతంతో పోలిస్తే విద్యారంగం లో అనేక విప్లవాత్మక మార్పులు కనిపిస్తున్నాయి. గురుకులాల ఏర్పాటు వల్ల సామాన్యులకు నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి వచ్చింది. దానిని కాదనలేం. అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. గురుకుల విద్యాలయాలు పెరిగాయి. ఒక్కొక్క విద్యార్థిపై ఏటా ఒక లక్ష రూపాయలు వెచ్చిస్తున్నారు. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు లభిస్తున్నాయి. చదువుకుంటే నిరుద్యోగిగా మిగిలిపోతున్న ప్రస్తుత తరుణంలో ఉపాధికి తగ్గ చదువు దక్కేలా చేయాలి.చిత్తశుద్ధి ఉంటే తప్ప విద్యారంగాన్ని మార్చలేం. అందరికీ విద్య అన్నది ప్రాథమిక హక్కుగా ఉన్నా, ఆచరణలో సాధ్యం కావడంలేదు. దీనిని ఆచరణలోకి తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకుంటే తప్ప సంపూర్ణ అక్షరాస్యత సాధ్యం కాదు.

# వాహన కొనుగోలు దారులకు దసరా బొనాంజా

### జీఎస్టీ తగ్గించడంతో ఆగిపోయిన క్రయవిక్రయాలు
### దసరా నాటికి కొత్త వాహనాల కోసం ఎదురు చూపు


అధిక ధరలతో ఆందోళన చెందుతున్న సామాన్యులకు కేంద్రం సవరించిన జీఎస్టీ భారం ఊరట కలిగిస్తుంది. కొత్తగా జీఎస్టీ మూడు స్లాబులుగా విభజించారు. పాత విధానంలో ఉన్న 12శాతం, 28శాతం స్లాబులను పూర్తిగా తీసివేస్తూ.. 5శాతం, 18శాతంతో పాటు విలాసవంతమైన వాటిపై 10శాతం జీఎస్టీని చేర్చుతూ కొత్త సంస్కరణలకు కేంద్రం తీసుకువచ్చింది. దీంతో వాహనరంగంలో మార్పులు కానరానున్నాయి. ప్రధానంగా అనేక రకాల వాహనాల ధరలు భారీగా తగ్గనున్నట్లు ఆటో మొబైల్ రంగ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. నిత్యావసర వస్తులపై పన్నుల భారాన్ని భారీగా తగ్గించింది. ప్రధానంగా హెయిర్ ఆయిల్ షాంపులు, నెయ్యి, చీజ్, నామ్కిన్లు, వంట పాత్రలు, తదితర వాటిపై ఉన్న 12శాతం, 18శాతం జీఎస్టీని తగ్గించి 5శాతం జీఎస్టీ స్లాబులో చేర్చారు. అలాగే ఆరోగ్య జీవిత బీమాలపై గతంలో 18శాతం ఉన్న జీఎస్టీని పూర్తిగా తొలిగించి జీరో జీఎస్టీగా మార్చటం కూడా ప్రజలకు ఊరట కలిగించేవే. అలాగే ఆరోగ్యానికి సంబంధించిన దయాగ్నస్టిక్ కిట్లు–, గ్లూకో మీటర్లు కళ్లద్దాలు కూడా జీరో జీఎస్టీ పరిధిలోకి రావటం మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరటగా చెబుతున్నారు. అలాగే విద్యకు సంబంధించిన మ్యాప్‌లు, పుస్తకాలు, క్రేయాన్‌లు, ఎరేజర్‌లు తదితర విద్య, విద్యార్థులకు సంబంధించిన వాటిపై గతంలో ఉన్న 5శాతం 12 శాతం జీఎస్టీని పూర్తిగా తొలగించి, జీరో జీఎస్టీ పరిధిలోకి తీసుకుని రావటం పేద విద్యార్థులకు ఊరట కలిగించే అంశం. ఇక వీటితోపాటు– అనేక ఎలక్ట్రిక్రల్ ఉత్పత్తులతో పాటు– ఇతర నిత్యావసర వస్తువులపై జారీగా జీఎస్టీ తగ్గింపులు చేస్తుండటంతో 22వ తేదీ కోసం కొనుగోళుదారులు ఎదురు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్త జీఎస్టీ టారిఫ్‌లను ప్రకటించటంతో వాహనరంగ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ నెల 22వ తేదీ నుంచి అనేక వస్తువులు, వాహనాలపై జీఎస్టీ భారం భారీగా తగ్గుతుండటంతో ప్రజలు ఎంతమేరకు తగ్గుతాయో అని ఎదురు చూస్తున్నారు. కొనుగోళ్లను మరో రెండు వారాలు వాయిదా వేసుకుంటున్నారు. రానున్నది దసరా సీజన్ కావడంతో వాహనాలు కొనుగోలు చేయడం ఆనవాయితీ. అయితే దసరాకు కొనే వాళ్లంతా కొత్త బుకింగ్‌లు వాయిదా వేసుకున్నారు. 22 తరవాతనే వారు ప్లాన్ చేసుకుంటున్నారు. సెకండ్ హ్యాండ్ వాహనాల కొనుగోలుపై కూడా ప్రభావం కనపడనుంది. వీటితోపాటు– వ్యవసాయరంగానికి సంబంధించిన ట్రాక్టర్లు, పురుగు మందులు, నీటి పారుదల శాఖకు సంబంధించిన మోటార్లు, విద్యకు సంబంధించిన పుస్తకాలు, ఇతర వాటిపై కూడా జీఎస్టీ తగ్గింపు ప్రభావం ఉండనుంది. ఈ క్రమంలో 22వ తేదీ వరకు కొనుగోళ్లు నెమ్మదించే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. దీంతో ప్రస్తుత కొనుగోళ్లు తగ్గి మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. దసరాకు పది రోజుల ముందు సెప్టెంబరు 22వ తేదీ నుంచే తగ్గించిన కొత్త జీఎస్టీ అమల్లోకి వస్తుందని కేంద్రం ప్రకటించింది. ప్రధానంగా జీఎస్టీల తగ్గింపు ప్రభావం వాహన మార్కెట్‌పై తీవ్రంగా కనిపించనుంది. సెప్టెంబరు 3న కొత్త జీఎస్టీ శ్లాబులను ప్రకటించటంతో వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారు ఆలోచనలో పడ్డారు. కొత్త జీఎస్టీలో 28శాతం నుంచి 18శాతానికి వాహనాలపై జీఎస్టీని తగ్గించారు. 10శాతం జీఎస్టీ తగ్గుతుండటంతో వాహనాలు కొనుగోలు చేసేవారు మరో రెండువారాలు నిరీక్షించేందుకు సిద్ధమయ్యారు. మధ్యతరగతి ప్రజలు అధికంగా వినియోగించే 350 సీసీలోపు బైకులపై జీఎస్టీని ప్రభుత్వం




28శాతం నుంచి 18శాతానికి తగ్గించింది. పదిశాతం జీఎస్టీ తగ్గుదలతో భారీగా ధరల్లో మార్పు కనిపిస్తుంది. అలాగే 100 సీసీ, అపై సామర్థం ఉన్న బైకుల ధర రూ.1 లక్షకు పైగా ఉన్నాయి. ఇక ఇటీ–వల ఎక్కువ క్రేజీ ఉన్న ఎలక్ట్రిక్రల్ బైక్‌ల ధర రూ.30 వేల నుంచి రూ.లక్షకుపైగా ఉన్నాయి. వీటిపై కూడా 10శాతం జీఎస్టీ తగ్గుదల ఉంది. ఈ లెక్కన ద్విచక్రవాహనాలపై కనిష్టంగా రూ. 6 వేల నుంచి గరిష్టంగా సుమారు రూ.12.50 కోట్ల వరకు ధరలు తగ్గనున్నాయి. దీంతో ప్రతీనెల బైకులపై గరిష్టంగా సుమారు రూ 12.50కోట్ల వరకు వినియోగదారులకు పన్ను తగ్గింపుతో లబ్ధిచేకూరే అవకాశం ఉంది. అలాగే డీజిల్, పెట్రోల్, ఎలక్ట్రిక్రల్ కార్లపై కూడా జీఎస్టీ ప్రభావం తీవ్రంగానే ఉంది. కార్లపై కూడా 28శాతం జీఎస్టీని 18శాతానికి తగ్గించారు. 10శాతం జీఎస్టీ తగ్గుదలతో కార్లపై కనిష్ఠంగా రూ.90వేల నుంచి రూ.1.50లక్షల వరకు ధరలు తగ్గనున్నాయి. ఈ లెక్కన కార్లపై నెలకు రూ. 6 కోట్లు– నుంచి రూ.15కోట్ల వరకు జీఎస్టీ తగ్గింపుతో కొనుగోలు దారులకు లబ్ధిచేకూరే అవకాశం ఉందని అంచనా. మొత్తంగా జీఎస్టీ తగ్గింపుతో ప్రతిఏటా బైకులు, కార్ల కొనుగోళ్లపై సుమారుగా రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకు వినియోగదారులపై జీఎస్టీ భారం తగ్గనుంది. కేంద్రం ప్రకటనతో ప్రస్తుతం షోరూముల్లో బుకింగ్‌లు భారీగా తగ్గిపోయాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు. వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారు మరో రెండు వారాలు ఆగితే తగ్గింపు ధర లభిస్తుందనే ఆశతో ఉన్నారు. అయితే వాహనాలు కొనుగోలుదారులను ఆకర్షించేందుకు షోరూమ్ నిర్వాహకులు కొత్త ఆఫర్లను ప్రకటిస్తున్నారు. ముందుస్తుగా బుకింగ్ చేసుకుని 22వ తేదీ తర్వాతే డెలివరీ చేసుకోవచ్చునని ప్రకటిస్తున్నారు.కొన్ని కంపెనీలు 22వ తేదీ నాటికి వర్తించే జీఎస్టీనే తీసుకుంటామని హామీ ఇస్తున్నారు.మరోవైపు సెకండ్ హ్యాండ్ వాహనాలపై కూడా జీఎస్టీ తగ్గింపు తీవ్ర ప్రభావం చూపనుంది. ట్రాక్టర్లతో వ్యవసాయ సంబంధిత యంత్రాలపై భారీగా తగ్గింపులు రానున్నాయి. దీంతో పాటు– పురుగుల మందులపై కూడా జీఎస్టీని 5శాతానికి కుదించారు. దీంతో రైతులకు పురుగుల మందులపై భారీగా లబ్ధిచేకూరనుంది.

## అన్యాయాన్ని ఎధిరించిన ధిక్కార స్వరం

# కాళోజీ(తెలంగాణ ఊపిరి)




**(సెప్టెంబర్ 9 న ప్రముఖ కవి కాళోజీ నారాయణరావు జయంతి)**

"తెలుగు బిడ్డవు రోరి తెలుగు మాట్లాడుటకు సంకోచ పడియెధవు సంగతేమిటిరా? అన్య భాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు సకిలించు ఆంధ్రుడ! చావవేటికిరా.ఈ మాటలు అన్నది ఎవరో కాదు.ప్రముఖ కవి,రచయిత మాటల మాంత్రికు డు ధిక్కార స్వరాన్ని వినిపించి, అందరి గొడవ ను తన గొడవగా భావించిన అక్షర యోధుడు మన "కాళోజీ నారాయణ రావు".రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం రాజా కాళోజీ సెప్టెంబరు 9, 1914 న జన్మించారు. కాళోజీ నారాయణరావు లేదా కాళోజీ లేదా కాళన్న" గా సుపరిచితులు. ఆయన తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడబడతాడు. ఆయన రాజకీయ సాంఘికచైతన్యాల సమాహారం.కవిత్వం వ్రాసిన ప్రజాకవి. హక్కులడిగిన ప్రజల మనిషి. ఉద్యమం నడిపిన ప్రజావాది. మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి,గొంతుక కాళోజి.పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా ఆయన తన కలం ఎత్తాడు. ఆయన స్వాతంత్ర్యసమరయోధుడు, తెలంగాణా ఉద్యమకారుడు. ఆయన 1992లో భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ పొందాడు. ఆయన జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవిస్తున్నది.వరంగల్ లో నెలకొన్న వైద్య విద్యాలయానికి ఆయన పేరు పెట్టబడింది.తెలంగాణ తొలిపొద్దు కాళోజీ. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి–అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు.ఆయన 1914, సెప్టెంబరు 9 న కర్ణాటక రాష్ట్రం, బీజాపూర్ జిల్లా లోని రట్టిహళ్లి గ్రామంలో జన్మించాడు. ఆయన తల్లి రమాబాయమ్మ, కన్నడిగుల ఆడపడుచు. తండ్రి కాళోజీ రంగారావు మహారాష్ట్రీయుడు.కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషుభాషల్లో రచయిత గా ప్రఖ్యాతిగాంచాడు. రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట. 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం ఆయన గేయాల్లో రూపుకడతాయి. బీజాపూర్ నుంచి హన్మకొండ కి తరలివచ్చిన కాళోజీ కుటుంబం మడి కొండ లో స్థిరపడింది.ప్రాథమిక విద్యానంతరం హైదరాబాదు పాతబస్తీలోని చౌమహల్ న్యాయపాఠశాలలో కొంతకాలం చదివిన కాళోజీ, అటు తరువాత సిటీ కాలేజీ లోనూ, హన్మకొండలోని కాలేజియేట్ ఉన్నత పాఠశాల లోనూ చదువు కొనసాగించి మెట్రిక్యులేషను పూర్తిచేశాడు. 1939 లో హైదరాబాదు లో హైకోర్టుకు అనుబంధంగా ఉన్న న్యాయ కళాశాల నుంచి న్యాయశాస్త్రం లో పట్టా పొందాడు. 1930 నుంచే కాళోజీ గ్రంథాలయోద్యమం లో ఎంతో చురుగ్గా పాల్గొన్నాడు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష. సత్యాగ్రహోద్యమంలో పాల్గొని 25 సంవత్సరాల వయసులో జైలుశిక్ష అనుభవించాడు. నిజామాంధ్ర మహాసభ, హైదరాబాదు స్టేట్ కాంగ్రెసుతో కాళోజీ అనుబంధం విడదీయరానిది. 1940 లో రుక్మిణీబాయితో వివాహం జరిగింది.మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, జమలాపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణారావు, పి.వి.నరసింహారావు వంటి వారితో కలిసి కాళోజీ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. విద్యార్థి దశలోనే నిజాం ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి వరంగల్లులో గణపతి ఉత్సవాలు నిర్వహించాడు. తెలంగాణలో అక్షరజ్యోతిని వ్యాపింపజేయాలన్న తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్తును స్థాపించిన ప్రముఖుల్లో కాళోజీ ఒకడు. రజాకార్ల దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తూ 1945 లో పరిషత్తు ద్వితీయ మహాసభలను దిగ్విజయంగా నిర్వహించడంలో కాళోజీ ప్రదర్శించిన చొరవ, ధైర్యసాహసాలను ఆయన అభిమానులు ఇప్పటికీ గుర్తుచేసుకుంటుంటారు. వరంగల్ కోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడానికి ప్రయత్నించినందుకు ఆయనకు నగర బహిష్కరణశిక్ష విధించారు. స్వరాజ్య సమరంలో పాల్గొని ఉస్మానియావిశ్వవిద్యాలయంవిద్యార్థులు బహిష్కరణకు గురైనప్పుడు, వారిని నాగపూర్ విశ్వవిద్యాలయంలో చేర్పించి ఆదుకోవడంలో కాళోజీ పాత్ర ఎనలేనిది.1953 లో తెలంగాణ రచయితల సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు. 1958 లో ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసనమండలికి ఎన్నికయ్యాడు. కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయగా, భారత ప్రభుత్వంపద్మవిభూషణ్ అవార్డుతో సత్కరించింది. 'హింస తప్పు, రాజ్యహింస మరీ తప్పు' అంటూ "సామాన్యుడే నా దేవుడు" అని ప్రకటించిన కాళోజీ 2002 నవంబరు 13 న తుదిశ్వాస విడిచాడు. అతని మరణానంతరం ఆయన పార్థివ శరీరాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అందజేసారు.కాళోజీ జన్మించిన అయిదారు నెలలకే రమాబాయమ్మ చనిపోవడంతో అన్నే అమ్మగా మారి తమ్ముడు కాళోజిని పెంచి పెద్దచేశాడు. కాళోజి రామేశ్వరరావు ఆయన అన్న, ఉర్దూ కవి. తమ్ముడి కన్నా అన్న ఆరు సంవత్సరాలు పెద్ద. కాళోజీ రామేశ్వరరావు 'షాద్' పేరుతో ఉర్దూ కవిత్వం రాశాడు. తమ్ముడి చురుకుతనం వల్ల ఆయన ప్రభ వెనకబడి పోయినా వాళ్లిద్దరూ అన్యోన్యంగా కలిసిమెలిసి బతికారు. న్యాయ శాస్త్రం చదివుండీ కాళోజీ ఏనాడూ రూపాయి సంపాదించకపోయినా ఆయనే ఇల్లు గడుపుతూ వచ్చాడు. ఒకవిధంగా తండ్రి తర్వాత తండ్రిలా జీవించుతూ వచ్చాడు. 1996 లో రామేశ్వరరావు చనిపోయినప్పుడు, 'నేను నా ఆరవయేట మా అన్న భుజాల మీదికెక్కినాను. ఆయన మరణించేదాకా దిగలేదు. నేను ఆయన భుజాల మీదికి ఎక్కడం గొప్ప కాదు. 70 ఏళ్ల వరకూ ఆయన నన్ను దించకుండా ఉండడం గొప్ప.' అన్నాడు.ఆయన ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా 1958 నుండి 60 వరకు పనిచేసారు. రెండేళ్లు ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యుడిగా ఉన్నాడు. ఆయన "ఆంధ్ర సారస్వత పరిషత్" వ్యవస్థాపక సభ్యుడు మరియు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీలో సభ్యుడు. ఆయన తెలంగాణ రచయితల సంఘం అధ్యకునిగనూ, 1957–61 కాలంలో గ్లోసరీ కమిటీ సభ్యునిగానూ ఉన్నారు. 1977లోసత్తుపల్లి నుండి స్వతంత్ర అభ్యర్థిగా నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పై పోటీ చేశాడు కానీ ఓడిపోయాడు.1943 లోనే ఆయన కథల్ని "కాళోజీ కథలు" పేరుతో అప్పట్లో హైదరాబాదులో ఆంధ్ర పబ్లిషింగ్ కంపెనీకి చెందిన సంస్థ తన పద్నాలుగో ప్రచురణగా ప్రచురించింది.నిజాం రాజు ఆగ్రహించి కాళోజికి వరంగల్ నగర బహిష్కారం విధించాడు. కాళోజి మరింత తీవ్రంగా అంకితభావంతో అక్షరం సంధించారు. 1939, 1943 ల రెండుసార్లు జైలుకి పోవాల్సివచ్చింది.ఆంధ్రప్రదేశ్ ఏర్పడినపుడు పాములపర్తి సదాశివరావుతో కలిసి తెలంగాణా ప్రత్యేక సంచిక వెలువరించాడు. విశాలాంధ్ర కావాలనీ కోరినాడు. తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ప్రత్యేక తెలంగాణా కావాలనీ వాదించిన
ధీశాలి కాళోజీ మాత్రమే అని చెప్పవచ్చు.
ఆంధ్ర జనసంఘం, ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్రమహాసభ, తెలంగాణ రచయితల సంఘం సంస్థల నిర్మాణలలో కాళోజి ప్రమేయం మెండుగా ఉంది.పి.వి.నరసింహారావు లాంటి ఎందరికో ఆయన సాహిత్యంల, రాజకీయాల్లో మార్గదర్శనం చేశారు.విశాలాంధ్ర సమస్యలు గమనించి ఆయన 1969 ల ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కలిశారు.ఎవని వాడుక భాష వాడు రాయాలె. ఇట్ల రాస్తే అవతలోనికి తెలుస్తదా అని ముందర్నే మన మనుకునుడు, మనను మనం తక్కువ చేసుకున్నట్లె. ఈ బానిస భావన పోవాలె. నే నెన్నో సార్లు చెప్పిన. భాష రెండు తీర్లు – ఒకటి బడి పలుకుల భాష, రెండోది పలుకు బడుల భాష. పలుకు బడుల భాష గావాలె. తెలుగు బిడ్డవురోరి తెలుగు మాట్లాడుటకు–సంకోచ పడియెదవు సంగతేమిటిరా? అన్య భాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు–సకిలించు ఆంధ్రుడా! చావవేటికిరా .
ఒక్క సిరాచుక్క లక్షల మెదళ్లకు కదలిక,పుటక నీది–చావు నీది–బతుకంతా దేశానిదీ ఇలాంటి ఎన్నో మాటలు చెప్పిన కాళోజీ జీవితాంతం తెలంగాన వాధి గా జీవించారు.వీరు నవంబరు 13,2002 న మరనించారు.వీరి జయంతి ని తెలంగాణ మాండలిక భాషా దినోత్సవం గా పాటిస్తారు..వీరి జీవిత చరిత్ర ని ప్రతి కవి,రచయిత అధ్యయనం చేయాలి.ప్రతీ ఏటా వీరి జయంతి సందర్భంగా అందచేసే కాళోజీ నారాయణరావు పురస్కారంను ప్రముఖ కవయిత్రి నెల్లుట్ల రమాదేవి కి అంద చేయ నున్నారు.ప్రతి ఒక్కరూ వీరిని స్ఫూర్తి గా తీసుకుని రచనలు చేయాలి.ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకొవాలి.అన్ని జిల్లాలలో వీరి కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయాలి

కామిడి సతీష్ రెడ్డి.భూపాల్ పల్లి జిల్లా
తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర
అధ్యక్షుడు 9848445134

(ఆధ్యాత్మిక చింతన )



# శాంతియుత వాతావరణం శ్రీరామరక్ష !

కుటుంబాల సముదాయమే సమాజం. కుటుంబసభ్యుల సత్ప్రవర్తన సమాజానికి శ్రీరామరక్ష. ఇంటి యజమాని ధర్మపరుడైతే సంతానం అదే బాటలో నడుస్తుంది. గృహస్థుడి వ్యక్తిత్వమే గృహానికి ఆలంబన. గృహిణి సహనశీలతే ఇంటి సౌభాగ్యం. ఇటుకలతో కట్టినంత మాత్రాన ఇల్లు ఇల్లు కాదు. సత్యం, ధర్మం పునాదులపై ఇల్లు నిలబడాలి. ఆప్యాయతానురాగాల గోడలుండాలి. దయ, శాంతం ఇంటికి అలంకారాలు కావాలి. శుభ కార్యాచరణ, పరోపకారత్వం కుటుంబసభ్యుల జీవనరాగం కావాలి. విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న పిల్లలతో ఇల్లు కళకళలాడాలి. వృద్ధులను ఆదరించే గృహాలలో సుఖశాంతులు వెల్లివిరుస్తాయి. భగవన్నామస్మరణతో అలరారే గృహాల నుంచి వెలువడే ఆధ్యాత్మిక సంపద సమాజాన్ని పావనం చేస్తుంది. అలాంటి సమాజమే దేశానికి అవసరం. ప్రతి ఒక్కరూ తమవంతుగా ధర్మబద్ధులుగా ఉండాల్సిన అసవరం ఉంది. అప్పుడే సమాజంలో శాంతి సాధ్యం అవుతుంది. ఆవు తనకు కట్టిన పలుపుతాడు తెంచుకొని వెళ్ళిపోవాలనుకుని అటు, ఇటు చుట్టూ తిరుగుతుంది. చివరకు తన పరిధి తాను తెలుసుకుని చతికిలపడుతుంది. మన నిస్సహాయతను మనం తెలుసుకోవాలి. అదే సమయంలో మనల్ని ఇలా ఉంచినవాడి గొప్పదనాన్ని గ్రహించాలి. ఎవరిమీదో కోపం వస్తుంది. ఎందుకో కోపం వస్తుంది. పారిపోవాలని అనిపిస్తుంది. తాళ్లతో కట్టి బంధించరెవరూ! అయినా వెళ్ళలేం. ఎందుకు, ఎవరు మనల్ని ఆపుతున్నారో తెలియదు.చూసిన ముఖాలే చూస్తూ, ఆడిన మాటలే ఆడుతూ, అదే తిండి తింటూ, నిద్రపోతూ తెల్లవారి లేచి మరో కొత్త సూర్యుడి కోసం ఎదురు చూస్తాం. ఇదే బంధం. మౌలికంగా మనిషి బతకడంలోనే బంధం ఉంది. అందం ఉంది. బంధాలు అందంగా ఉంటాయి. అవి ఇనుప గొలుసులైతేనేం, బంగారు గొలుసులైతేనేం– బంధాలు బయటకు కనిపించవు. తల్లి వెంట బిడ్డ, బిడ్డ వెంట తల్లి... ఆ బిడ్డ ఎదిగి తల్లి... అలా అందరూ కలిసి కుటుంబం. ఈ కుటుంబాలన్నీ ఈశ్వరుడివే.పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు మనసు వైరాగ్యానికి గురి అయినప్పుడు తట్టా బుట్టా సర్దుకుని ఎక్కడికైనా వెళ్ళిపోదాం అనిపిస్తుంది. కానీ, అంతలోనే ఆగిపోవాలి అనిపిస్తుంది. కనపడకుండా ఆపేదెవరని ఆలోచిస్తే– మనవాళ్లే కాదు... మనమధ్యలో ఉండే బంధమే అనిపిస్తుంది.

# క్రీడలను విస్మరించిన కార్పోరేట్ స్కూళ్లు

### ఇరుకు గదుల్లో బోధనతో మానసిక ఒత్తిడి

హైదరాబాద్ : పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. క్రీడలకు అవకాశం లేకుండా చదువులు కొనసాగుతున్నాయి. పైరవీలుచేసి అనుమతులు తెచ్చుకుంటున్న కార్పోరేట్ విద్యాసంస్థలు అపార్టమెంట్ లాంటి గదుల్లో చదువులు కొనసాగిస్తూ, క్రీడలను విస్మరించాయి. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్స హించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలు లేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అలాగే క్రీడాకారులకు ఉద్యోగాల్లో 2శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి.


# తెలంగాణ విప్లవ తేజం కాళోజీ

**"ఏ భాష నీది ఏమి వేషమురా,**
**ఈ భాష ఈ వేషమెవరి కోసమురా,**
**ఆంగ్లమందున మాటలనగానే**
**ఇంత కుల్కెదవెందుకు రా,**
**తెలుగు వాడివై తెలుగు రాదనుచు,**
**సిగ్గులేక ఇంక చెప్పుటెందుకురా**

అన్య భాషలు నేర్చి ఆంధ్రమ్ము రాదంచు, సకిలించు ఆంధ్రుడా చావ వెందుకురా,"!...పర భాషలపై మోజుతో మాతృ భాషను విస్మరించే వారిని కాళోజీ కంటే గొప్పగా హెచ్చరించిన వారెవరూ లేరనేది వాస్తవం. అందుకే ఆయన జయంతి 'తెలంగాణ భాషా దినోత్సవం' అయింది. ఎక్కడో మరాఠాల కుటుంబంలో పుట్టి, వరంగల్‌కు వచ్చి స్థిరపడి 'నాది బడి పలుకుల భాష కాదు.. పలుకు బడుల భాష.. నా మాతృ భాష తెలుగు' అని ఎలుగెత్తిన పోరాట యోధుడు. భయం అనేది ఎరుగని కలం వీరుడు కాళోజీ. ఆయన తుపాకీ గుండ్లకు ఎదురు నిలిచాడు. ఎన్నో సార్లు నిజాం ప్రభుత్వం కాళోజీని వరంగల్లు నుంచి బహిష్కరించింది. "నా గురించి చెప్పు కోవాలంటే ఎక్కడ అన్యాయం జరిగినా ప్రతిఘటిస్తు వచ్చిన, అన్ని ఉద్యమాల్లో ధైర్యంగా పాల్గొన్న, ఎక్కడ అక్రమం జరిగినా దాన్ని ధిక్కరిస్తూ గేయమో, కథో రాసిన. నా గేయాలలో తొంభై ఐదు శాతం ఉద్యమాలపై రాసినవే. అవన్నీ గేయ రూపంలో ఉన్న స్టేటుమెంట్లే." అలాంటి కలం వీరుడిని జ్ఞాపకం చేసుకుని నివాళులు అర్పించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం రాజా కాళోజీ (సెప్టెంబరు 9, 1914 – నవంబరు 13, 2002) "కాళోజీ నారాయణ రావు లేదా కాళోజీ లేదా కాళన్న" గా సుపరిచితులు. ఆయన తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడ బడతాడు. ఆయన రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం. కవిత్వం రాసినా, హక్కులడిగినా, ఉద్యమం నడిపినా, ప్రజా వాణికి ప్రతిధ్వనిగా నిలిచాయన. మొత్తంగా తెలంగాణ జీవిత చలన శీలి కాళోజి. ఆజన్మాంతం తెలంగాణ ప్రజల అన్యాయాల గురించే తపించిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా ఆయన తన కలం ఎత్తాడు. ఆయన స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణా ఉద్యమ కారుడు. ఆయన 1992లో భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ పొందాడు. ఆయన జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించింది. వరంగల్ లో నెలకొన్న వైద్య విద్యాలయానికి ఆయన పేరు పెట్టబడింది. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి...అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు. ఆయన 1914, సెప్టెంబరు 9న (కర్ణాటక) రాష్ట్రం, బీజాపూర్ జిల్లా లోని రట్టిహల్లి గ్రామంలో జన్మించాడు. తల్లి రమాబాయమ్మ, కన్నడిగుల ఆడ పడుచు. తండ్రి కాళోజీ రంగారావు మహారాష్ట్రీయుడు. కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయిత గా ప్రఖ్యాతి గాంచాడు. రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట. 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహ మాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం ఆయన గేయాల్లో రూపు కడతాయి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా కలం, గళం ఎత్తిన ఈ శతాబ్దపు మేటి కవి కాళన్న. బీజాపూర్ నుంచి వరంగల్ జిల్లాకు తరలివచ్చిన కాళోజీ కుటుంబం మడికొండలో స్థిరపడింది. ప్రాథమిక విద్యానంతరం హైదరాబాదు పాతబస్తీ లోని చౌమహల్ న్యాయ పాఠశాలలో కొంతకాలం చదివిన కాళోజీ, అటు తరువాత సిటీ కాలేజీలోనూ, హన్మకొండ లోని కాలేజియేట్ ఉన్నత పాఠశాల లోనూ చదువు కొనసాగించి మెట్రిక్యులేషను పూర్తిచేశాడు. 1939 లో హైదరాబాదులో హైకోర్టుకు అనుబంధంగా ఉన్న న్యాయ కళాశాల నుంచి న్యాయ శాస్త్రంలో పట్టా పొందాడు. 1930 నుంచే కాళోజీ గ్రంథాలయ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష. సత్యాగ్రహోద్యమంలో పాల్గొని 25 సంవత్సరాల వయసులో జైలుశిక్ష అనుభవించాడు. నిజామాంధ్ర మహాసభ, హైదరాబాదు స్టేట్ కాంగ్రెసుతో కాళోజీ అనుబంధం విడదీయ రానిది. 1940లో రుక్మిణీబాయితో వివాహం జరిగింది. మాడపాటి హనుమంత రావు, సురవరం ప్రతాపరెడ్డి, జమలాపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణా రావు, పి.వి. నరసింహారావు వంటి వారితో కలిసి కాళోజీ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. విద్యార్థి దశలోనే నిజాం ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి వరంగల్లులో గణపతి ఉత్సవాలు నిర్వహించాడు. తెలంగాణలో అక్షరజ్యోతిని వ్యాపింప జేయాలన్న తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్తును స్థాపించిన ప్రముఖుల్లో కాళోజీ ఒకడు. రజాకార్ల దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తూ 1945 లో పరిషత్తు ద్వితీయ మహా సభలను దిగ్విజయంగా నిర్వహించడంలో కాళోజీ ప్రదర్శించిన చొరవ, ధైర్య సాహసాలను ఆయన అభిమానులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు. వరంగల్ కోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడానికి ప్రయత్నించి నందుకు ఆయనకు నగర బహిష్కరణ శిక్ష విధించారు. స్వరాజ్య సమరంలో పాల్గొని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు బహిష్కరణకు గురైనప్పుడు, వారిని నాగపూర్ విశ్వ విద్యాలయంలో చేర్పించి ఆదుకోవడంలో కాళోజీ పాత్ర అనన్యం. 1953 లో తెలంగాణ రచయితల సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు. 1958 లో ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసన మండలి సభ్యునిగా ఎన్నికై, 1958 నుండి 60 వరకు పనిచేసారు. రెండేళ్ల ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యుడిగా ఉన్నాడు. ఆయన "ఆంధ్ర సారస్వత పరిషత్" వ్యవస్థాపక సభ్యుడు మరియు ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమీలో సభ్యుడు. ఆయన తెలంగాణ రచయితల సంఘం అధ్యకునిగా, 1957–61 కాలంలో గ్లోసరీ కమిటీ సభ్యునిగా ఉన్నారు. 1977లో సత్తుపల్లి (ఖమ్మం జిల్లా) నుండి స్వతంత్ర అభ్యర్థిగా నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పై పోటీ చేశాడు, కానీ ఓడిపోయాడు. కాకతీయ విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయగా, భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించింది. 'హింస తప్పు, రాజ్యహింస మరీ తప్పు' అంటూ "సామాన్యుడే నా దేవుడు" అని ప్రకటించిన కాళోజీ 2002 నవంబరు 13 న తుదిశ్వాస విడిచాడు. ఆయన మరణా నంతరం ఆయన పార్థివ శరీరాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అందజేసారు. 1992లో పద్మ విభూషణ్ – భారత రెండవ అత్యున్నత పురస్కారం 1972 లో తామ్రపత్ర పురస్కారం 1968లో "జీవన గీత" రచనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే అనువాద పురస్కారం బూర్గుల రామకృష్ణా రావు మెమోరియల్ మొదటి పురస్కారంబీఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చే 1981లో సత్కారంబీ "ప్రజాకవి" బిరుదుబీ ఆంధ్ర ప్రదేశ్‌లో అనేక సాహితీ సంఘాలచే సన్మానాలుబీ రామినేని ఫౌండేషన్ అవార్డుబీ గాడిచర్ల ఫౌండేషన్ అవార్డుబీ కాకతీయ విశ్వ విద్యాలయంవరంగల్ వారు 1992లో డాక్టరేట్ 1996లో సహృదయ సాహితీ విశాఖ వారి గురజాడ అవార్డుబీ 1996లో కళసాగర్ మద్రాస్ వారి విశిష్ట పురస్కారం పొందారు. ఆయన మరాఠీ, ఇంగ్లీషు, ఉర్దూ భాషల్లో పండితుడు. ఎన్నో ఇతర భాషా గ్రంథాలను తెలుగులో అనువదించాడు. 1943 లోనే ఆయన కథల్ని "కాళోజీ కథలు" పేరుతో అప్పట్లో హైదరాబాదులో ఆంధ్ర పబ్లిషింగ్ కంపెనీకి చెందిన అణా గ్రంథమాల సంస్థ తన పద్నాలుగో ప్రచురణగా ప్రచురించింది. ఆంధ్ర జనసంఘం, ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్ర మహాసభ, తెలంగాణ రచయితల సంఘం సంస్థల నిర్మాణలలో కాళోజి భాగం ఉంది. పాములపర్తి నరసింహారావు లాంటి ఎందరికో ఆయన సాహిత్యంలో, రాజకీయాల్లో మార్గదర్శనం చేశాడు. విశాలాంధ్ర సమస్యలు గమనించి ఆయన 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కలిశాడు. ఈ పరిస్థితి పోవాలి. తెలంగాణ పలుకు బడితో ప్రజల మాట, వ్యథలను ఆయన వ్యక్తం చేసిన తీరు అమోఘం. అందరికీ ఆదర్శ ప్రాయం. కాళోజీ జయంతి సెప్టెంబర్ 9 ని "తెలుగు మాండలిక భాషా దినోత్సవం"గా జరుపు కోవడం సమంజసం.

**రామకిష్టయ్య సంగనభట్ల... 9440595494**

## చెడు కొలెస్ట్రాల్ తగ్గించే... కూరగాయలు



**అధిక కొలెస్ట్రాల్‌ను సైలెంట్ కిల్లర్ అని కూడా అంటారు. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం పెరుగుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరగడం ప్రారంభించినప్పుడు, అది ధమనులలో చేరడం ప్రారంభమవుతుంది. దీని కారణంగా గుండె, మెదడుకు రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. గుండె, మెదడుకు తగినంత రక్త సరఫరా జరగకపోవడం వల్ల గుండె పోటు, స్ట్రోక్ సంభవిస్తాయి. అయితే, మీరు చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించవచ్చు. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించే అనేక కూరగాయలు ఉన్నాయి.**

**పాలకూర-**



దీనిని తీసుకోవడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. బచ్చలి కూర ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకు పోవడానికి అనుమతించదు. రోజూ బచ్చలికూర తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయి స్వయంచాలకంగా తగ్గుతుంది.

**ఓక్రా (బెండకాయ)-**



ఓక్రాలో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. ముఖ్యం గా పెక్టిన్, ఇది పేగులలో బైల్ యాసిడ్‌లు, కొలెస్ట్రా ల్‌ను బంధించడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెండకాయలో శ్లేష్మం కూడా ఉంటుంది. ఇది జెల్ లాంటి పదార్థం. ఇది శరీరం నుండి టాక్సిన్స్, అదనపు కొలెస్ట్రాల్‌ను బయటకు పంపడంలో సహాయపడుతుంది. లేడీఫింగర్ రెగ్యులర్ వినియోగం మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది.

**బ్రోకలీ-**



శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహా యపడే అనేక రకాల పోషకాలు ఇందులో ఉన్నాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్‌తో పాటు ఫైటోకెమికల్స్ కూడా ఉన్నాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, మంటను తగ్గించడంలో సహాయపడతాయి.

**క్యారెట్లు-**




క్యారెట్‌లో కరిగే ఫైబర్, ముఖ్యంగా పెక్టిన్ పుష్కలంగా ఉంటాయి. ఇది పేగులో కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు సహాయపడు తుంది. క్యారెట్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్ ధమనులలో ఆక్సీకరణ ఒత్తిడి, వాపును నివారించడంలో కూడా పాత్ర పోషిస్తాయి. దీన్ని తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

**వంకాయ**

వంకాయలో కరిగే ఫైబర్ కూడా ఉంటుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ పేగులలో కొలెస్ట్రాల్ శోషణను నెమ్మదిస్తుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. వంకాయలో యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. ఇవి రక్త నాళాలను ఆక్సీకరణ నష్టం నుండి కాపాడతాయి.



**కాలే -**



ఇది ఒక క్రూసిఫెరస్ కూరగాయలు. ఇందులో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కాలేలో ఉండే ఫైబర్ రక్తం నుండి అదనపు కొలెస్ట్రాల్‌ను తొలగిం చడంలో సహాయ పడుతుంది. ఇది మీ ఆహారంలో చేర్చడానికి గుండె ఆరోగ్యకరమైన కూరగాయగా మారుతుంది.



## మార్కెట్

### చివరి సెషన్‌లో అమ్మకాలు

#### స్వల్ప లాభాలతో గట్టెక్కిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం స్వల్ప లాభాల్లో ముగిశాయి. మార్కెట్లు ఉదయం నుంచి ముగింపు వరకు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. చివరలో మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఇంట్రాడేలో వచ్చిన లాభాలన్నీ ఆవిరవగా.. చివరకు స్వల్ప లాభాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,904.40 పాయింట్ల వద్ద లాభాల్లో మొద లైంది. ఇంట్రాడేలో 80,733.07 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 81,171.38 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 76.54 పాయింట్ల లాభంతో 80,787.30 వద్ద ముగి సింది. నిఫ్టీ 32.15 పాయింట్లు పెరిగి.. 24,773.15 వద్ద స్థిరప డింది. ఆటో, మెటల్, ఆయిల్, గ్యాస్, పీఎస్‌యూ బ్యాంకులు రాణించడంతో నిఫ్టీ 24,885.50 పాయింట్ల గరిష్టాన్ని తాకింది. అయితే, చివరి గంటలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో.. స్వల్ప లాభాలతో బయటపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.5శాతం పెరిగాయి. నిఫ్టీలో ప్రధానంగా టాటా మోటార్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐషర్ మోటార్స్, ఎం అండ్ ఎం, బజాజ్ ఆటో నిఫ్టీలో లాభాలను ఆర్జించాయి. ట్రెంట్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఏషియన్ పెయింట్స్, టీసీఎస్, టెక్ మహీంద్రా నష్టపోయాయి. ఆటో ఇండెక్స్ 3.3శాతం, రియాలిటీ ఆయిల్, గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, మెటల్ 0.5 శాతం నుంచి ఒకశాతం వరకు పెరిగాయి. కార్లు, ఎస్‌యూవీల ధరల తగ్గింపుతో టాటా మోటార్స్ షేర్లు 3.6శాతం పెరిగాయి, ఐసీఈ ఎస్‌యూవీ పోర్ట్‌ఫోలియోలో ధరల తగ్గింపుతో మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు 4శాతం వృద్ధిని నమోదు చేశాయి. సింగపూర్‌కు చెందిన హారిజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీస్‌తో అవగాహన ఒప్పందంతో బీహెచ్ఈఎల్ షేర్ ధర 2.3శాతం పెరిగింది. జుహై పివిన్ న్యూ ఎనర్జీతో వ్యూహాత్మక భాగస్వామ్యం తర్వాత సర్వోటెక్ షేర్లు 5.8శాతం పెరగ్గా.. భూటాన్‌లో 570 మెగా వాట్స్ జలవిద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేయడంతో అదానీ పవర్ షేర్ ధర 4.2శాతం పెరిగింది. స్పైస్‌జెట్ షేర్లు 3.25శాతం.. వేదాంత 2శాతం, జైప్రకాష్ అసోసియేట్స్ షేర్లు 5శాతం పడిపోయాయి.

## వాట్సప్ స్క్రీన్ షేర్ చేస్తే మీ ఖాతా ఖాళీ!

సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఈ తరుణంలో ప్రజలు మోసాల బారిన పడకుండా పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే ఉన్నారు. దీంతో సైబర్ నేరగాళ్లు కొత్త ఎత్తుగడలతో ప్రజలను దోచుకుంటున్నారు. డిజిటల్ అరెస్ట్, ఏపీకే ఫైల్స్, ఓటీపీ తరహా సైబర్ మోసాలపై పోలీసులు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో కొత్తగా వాట్సప్ స్క్రీన్ షేరింగ్‌తో మోసాలను మొదలుపెట్టారు.

**స్కెచ్ ఇలా..** కస్టమర్ సపోర్ట్, బ్యాంకు అధికారులమంటూ ఫోన్ చేసి మీ అకౌంట్‌లో సమస్యలున్నాయని లేదా ఇ–కేవైసీ అప్‌డేట్ చేయాలని కేటుగాళ్లు నమ్మబలుకుతారు. వెంటనే చేయకపోతే అకౌంట్ బ్లాక్ అవుతుందంటూ కంగారు పెడతారు. అసలు ఆలోచించడానికే సమయం ఇవ్వరు. మీరు వీడియో కాల్ చేసి వాట్సప్ స్క్రీన్ షేర్ చేస్తే ఆ ప్రక్రియంతా తామే పూర్తి చేస్తామని నమ్మబలుకుతారు. వారి మాటలు నమ్మి ఒకసారి స్క్రీన్ షేర్ చేశారో ఇక అంతే మీ ఫోన్ మొత్తం సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లినట్లే. మీ ఖాతాల్లో సొమ్ము మొత్తం ఖాళీ చేస్తారు. ఇటీవల కాలంలో ఈ తరహా నేరాలు పెరిగిపోతున్నాయి. దీంతో ఎవరు ఫోన్ చేసి స్క్రీన్ షేర్ చేయమని అడిగినా ఎట్టి పరిస్థితుల్లో చేయొద్దని నిపుణులు సూచిస్తున్నారు.

**స్క్రీన్ షేరింగ్ మోసం ఇలా..**

స్క్రీన్ షేరింగ్ అంటే ఒక డివైజ్ ?స్క్రీన్ ఇంకొక డివైజ్‌లో డిస్?ప్లే అవ్వడం. హ్యాకర్ ఎవరినైతే లక్ష్యంగా చేసుకుంటాడో అతడి వాట్సప్ ?స్క్రీన్?షేరింగ్‌ను తన కంప్యూటర్‌లో కనిపించేలా చేస్తాడు. సాధారణంగా వర్క్‌ఫ్రమ్ హెూమ్ చేసేటప్పుడు సాంకేతికంగా సమస్య తలెత్తిన సందర్భాల్లో నిపుణులు స్క్రీన్ షేర్ లేదా రిమోట్‌గా మన పీసీని ఆపరేట్ చేస్తుంటారు. అదే తరహాలో మిమ్మల్ని మాటల్లో పెట్టి మీ ఫోన్‌లో చేసే ప్రతిదీ నేరగాళ్లు తెలుసుకుంటారు. పిన్, పాస్‌వర్డ్, ఓటీపీలన్నీ చూస్తారు. తద్వారా మీ ఖాతాలోని నగదు కాజేస్తారని సైబర్ నిపుణులు చెబుతున్నారు.



**అస్సలు నమ్మొద్దు: పోలీసులు**

"కస్టమర్ సపోర్ట్, బ్యాంక్ సిబ్బంది పేరిట కాల్స్ చేసి వాట్సప్ స్క్రీన్ షేరింగ్ ఇవ్వాలని కోరితే అస్సలు నమ్మొద్దు. సాయం చేస్తామని నమ్మించి మీ అకౌంట్‌లోని డబ్బులు కాజేస్తారు. ఖాతా వివరాలు, ఓటీపీ తస్కరిస్తారు. అపరిచిత కాల్స్‌తో అప్రమత్తంగా ఉండండి. ఎట్టిపరిస్థితుల్లోనూ ఏమరపాటుగా ఉండొద్దు. మీ సన్నిహితులు, ఇంట్లోని పెద్దలకు ఇలాంటి మోసాలపై అవగాహన కల్పించండి" అని పోలీసులు కోరుతున్నారు. ఇవే కాదు.. వాట్సప్ గ్రూపుల్లో వచ్చే ఇన్వెస్ట్‌మెంట్ టిప్స్ నమ్మొద్దని హితవు పలుకుతున్నారు. ఈజీమనీ ఆశతో ఎలాంటి లింక్‌లపైనా క్లిక్ చేయొద్దని, వాట్సప్ గ్రూపుల్లో వచ్చే ఫైల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లో డౌన్‌లోడ్ చేయొద్దని పోలీసులు సూచిస్తున్నారు.


## బంగారం కొనాలనుకునే వారికి బిగ్ రిలీఫ్

బంగారం ధరలు బెంబేలిస్తున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా రికార్డుస్థాయికి చేరాయి. తాజాగా పుత్తడి ధరలు కొనుగోలుదారులకు బిగ్ రిలీఫ్ ఇచ్చాయి. సోమవారం పసిడి ధరలు స్వల్పంగా దిగివచ్చాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.200 తగ్గి తులానికి రూ.1,07,670కి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. స్టాకిస్టులు తాజాగా అమ్మకాలు జరపడంతో 22 క్యారెట్ల పసిడి రూ.200 తగ్గి తులానికి రూ.1,06,800కి చేరుకుంది. అదే సమయంలో వెండి ధరలు సైతం స్వల్పంగా పతనమయ్యాయి. అమ్మకాల ఒత్తిడిలో కారణంగా రూ.వెయ్యి తగ్గి.. కిలోకు 1.26లక్షలకు చేరుకుంది. మరో వైపు ఫ్యూచర్ మార్కెట్‌లో గోల్డ్, వెండి ధరలు ప్రారంభం లో ధరలు తగ్గినా.. ఆ తర్వాత కోలుకొని సరికొత్త రికార్డులను తాకాయి. ఎంసీఎక్స్‌లో అక్టోబర్ డెలివరీకి సంబంధించిన గోల్డ్ ఫ్యూచర్స్ 0.41 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.1,08,175 చేరి సరికొత్త రికార్డును నెలకొల్పింది. డిసెంబర్ ఫ్యూచర్స్ కూడా రూ. 370 పెరిగి తులానికి రూ.1.09 లక్షల మార్క్‌ని దాటింది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్



సీనియర్ విశ్లేషకుడు (కమోడిటీస్) సౌమిల్ గాంధీ మాట్లాడుతూ.. బంగారం ఇప్పటికీ నియంత్రణలోనే ఉందన్నారు. సోమవారం ప్రారంభంలో నష్టాల నుంచి కోలుకుందన్నారు. సురక్షితమైన డిమాండ్, వడ్డీ రేటు కోత అంచనాలు, స్థిరమైన యూఎస్ డాలర్ మద్దతుతో అధికంగా ట్రేడ్ అయ్యిందని పేర్కొన్నారు. వెండి ఫ్యూచర్స్ బలంగా పునరాగమనం చేశాయన్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో సోమవారం డిసెంబర్ డెలివరీకి సంబంధించిన వెండి ధర కిలోకు 1.36 శాతం పెరిగి ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయి రూ.1,26,400కి చేరుకుంది. ప్రపంచవ్యాప్తంగా స్పాట్ గోల్డ్ 35.11 డాలర్లు పెరిగి ఔన్సుకు 3,621.92 చేరి సరికొత్త గరిష్ట స్థాయికి చేరుకుంది. డిసెంబర్ డెలివరీకి సంబంధించిన కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ఔన్సుకు 3,662 డాలర్ల రికార్డు గరిష్టాన్ని తాకింది. ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ పరిశోధన విశ్లేషకురాలు రియా సింగ్ మాట్లాడుతూ బంగారం రికార్డు స్థాయిలో పెరుగుతూనే ఉందన్నారు. స్పాట్ ధరలు ఔన్సుకు 3,600 డాలర్లు దాటాయని.. ఫ్యూచర్స్ ధరలు ఔన్సుకు 3,650 దాటాయన్నారు. ఫెడరల్ రిజర్వ్, బలహీనంగా ఉన్న యూఎస్ లేబర్ మార్కెట్ డేటా బంగారం ర్యాలీకి మద్దతు ఇచ్చిందన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో 4 శాతానికిపైగా పెరిగిందని.. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 36 శాతానికిపైగా పెరిగిందని రియా సింగ్ పేర్కొన్నారు. రష్యా, మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ధరల పెరుగుదలకు కారణమయ్యాయన్నారు. స్పాట్ సిల్వర్ 0.56 శాతం పెరిగి ఔన్స్‌కు 41.23 వద్ద ట్రేడవుతున్నది. ప్రపంచ మార్కెట్లలో కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్ 0.67 శాతం పెరిగి ఔన్స్‌కు 41.83కి చేరింది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం రూ.1,08,380 ఉండగా.. 22 క్యారెట్ల పసిడి రూ.99,350 పలుకుతున్నది. ఇక కిలో వెండి రూ.1.37లక్షల వద్ద ట్రేడవుతున్నది.

## టెన్నిస్ ప్రేక్షకులపై క్యాప్ విసిరేసిన డోనాల్డ్ ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను.. టెన్నిస్ ప్రేక్షకులు ఆట పట్టించారు. న్యూయార్క్ లోని ఆర్తే ఆషే స్టేడియంలో జరిగిన యూఎస్ టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ మెన్స్ ఫైనల్‌ను ట్రంప్ వీక్షించారు. అయితే ఆ సమయంలో అక్కడ ఉన్న ప్రేక్షకులు అల్లరల్లరి చేశారు. స్టేడియంలోని మెగా స్క్రీన్‌పై ట్రంప్ కనిపించగానే, ప్రేక్షకులు కూని రాగాలు తీస్తూ అధ్యక్షుడిని వేధించారు. అయితే ట్రంప్ మాత్రం మ్యాచ్‌ను ఫుల్ ఎంజాయ్ చేశారు. రసవత్తరంగా సాగిన మ్యాచ్‌లో కార్లోస్ అల్కరాజ్ చాంపియన్‌గా నిలిచారు. అతను ఆరోసారి గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. వాస్తవానికి జానిక్ సిన్నర్‌తో జరిగిన ఫైనల్‌ను ఓ అరగంట ఆలస్యంగా స్టార్ట్ చేశారు. దీని పట్ల టెన్నిస్ అభిమానులు ఆగ్రహంగా ఉన్నారు. ఎటువంటి హెచ్చరిక చేయకుండానే మ్యాచ్‌ను ఆలస్యంగా మొదలుపెట్టారు. అయితే ట్రంప్ స్టేడియంలోకి వస్తున్న కారణంగా.. నిర్ణీత సమయం కన్నా అరగంట ఆలస్యంగా మ్యాచ్‌ను ప్రారంభించారు. సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు స్టేడియంలో భద్రతను చూసుకున్నారు. ట్రంప్ రాక వల్ల ఆ ఏర్పాట్లు ఆలస్యం అయ్యాయి. దీని వల్ల మ్యాచ్‌ను అరగంట ఆలస్యంగా మొదలుపెట్టడం జరిగినట్లు సీక్రెస్ సర్వీస్ ప్రతినిధి తెలిపారు. అనేక మంది సెలబ్రిటీలు కూడా ఇబ్బందిపడ్డారు. స్టేడియంలో ట్రంప్ బృందం ఉన్న బాక్సు వద్ద హంగామా జరిగింది. దేశాధ్యక్షుడిని తిలకించేందుకు టెన్నిస్ ఫ్యాన్స్ ఎగబడ్డారు. బాక్సు వద్దకు వచ్చిన వారికి థమ్స్ అప్ ఇస్తూ, సంకేతాలు చేస్తూ ట్రంప్ వారిలో హుషారు నింపారు. ట్రంప్ రకరకాల హావభావాలు చేస్తున్న సమయంలో ప్రేక్షకులు చీర్స్, కేరింతలు కొట్టారు. హెూరాహెూరీగా సాగిన ఫైనల్లో 6–2, 3–6, 6–1, 6–4 తేడాతో విజయం సాధించాడు అల్కరాజ్. ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు జరిగిన జాతీయ గీతాలాపనలో ట్రంప్ సెల్యూట్ చేశారు. ఇక మ్యాచ్ ముగిసిన తర్వాత తన క్యాప్‌ను విసిరేశారు ట్రంప్.

## పబ్లిక్ ఇష్యూకు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ రెడీ

దక్షిణ కొరియాకు చెందిన ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్‌జీ అనుబంధ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకు సిద్ధమవుతోంది. రూ.15 వేల కోట్లు మార్కెట్ నుంచి సమీ కరించేందుకు అక్టోబర్‌లో సబ్‌స్క్రిప్షన్‌కు రానుందని సంబంధిత బ్యాంకింగ్ వర్గాలు వెల్లడించాయి. అన్నీ అనుకున్నట్లు జరిగితే 2025 అతిపెద్ద ఐపీఓగా నిలవనుంది. ఎల్‌జీ ఒక్కటే కాదు.. టాటా క్యాపిటల్, అర్బన్ కంపెనీ, బోట్, జునిపెర్ గ్రీన్ వంటి కంపెనీలు సైతం ఐపీఓకు క్యూలో ఉన్నాయి. దీంతో ప్రైమరీ మార్కెట్‌లో మరోసారి ఐపీఓల సందడి కొనసాగనుంది.

**హ్యుందాయ్ తర్వాత...** గతేడాది డిసెంబర్‌లో ఐపీఓకు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ దరఖాస్తు చేయగా.. ఈ ఏడాది మార్చిలో సెబీ నుంచి ఆమోదం పొందింది. ఐపీఓలో భాగంగా 15 శాతం లేదా 10.2 కోట్ల షేర్లను విక్రయించి రూ.15వేల కోట్లను మాతృ సంస్థ సమీకరించనుంది. వాస్తవానికి ఈ ఏడాది ఏప్రిల్– మే నెలల్లోనే ఐపీఓకు రావాలని ఎల్‌జీ సన్నాహాలు చేసినప్పటికీ.. మార్కెట్ పరిస్థితులు సానుకూలంగా లేకపోవడంతో వాయిదా వేసింది.

## బకాయిలను విడుదల చేయండి : పిడిఎస్‌యూ



**వికారాబాద్, సెప్టెంబర్ 8(నినాదం):** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకానికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని పిడి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుల్లో మేరకు వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కింద జిల్లాలోని అనేక విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నారు. ఈ స్కీం ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం. అయితే, గత కొన్ని నెలలుగా ఈ స్కీం కింద పాఠశాలలకు చెల్లించవలసిన బకాయిలు విడుదల కాకపోవడం వల్ల విద్యా సంస్థలు విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. ఇది విద్యార్థుల విద్యా హక్కును ప్రభావితం చేస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కింద పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. దానితోపాటు విద్యార్థులు నిర్భందం లేకుండా విద్యను కొనసాగించగలుగుతారని అన్నారు.మరియు పాఠశాలలు కూడా నాణ్యమైన సేవలు అందించే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**సిద్ధిపేట ప్రతినిధి (నినాదం):** సిద్దిపేట పట్టణంలోని శ్రీ విద్యా భారతి విద్యాలయం లో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా ప్రిన్సిపల్ వర్షిని భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయుల యొక్క గొప్పతనాన్ని వారికి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్ధిపేట ట్రెస్మా సెక్రెటరీ సుజాత, మాధవి లత హాజరయ్యారు .కార్యక్రమం లో ఉపాధ్యాయులు మంజుల,మాధవి ,అఖిల ,స్వాతి ,సుష్మిత ,భార్గవి ,చందన, సమత తేజ, సుప్రియ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతు చేయాలి

### ప్రజావాణిలో సిపిఐ నాయకుల డిమాండ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 8 (నినాదం):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మేడ్చల్ జిల్లా పార్టీ పిలుపుమేరకు సోమవారం గాజులరామారం సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ఏసురత్నం లు పాల్గొని కమిషనర్ తో మాట్లాడుతూ గత నెల రోజుల నుంచి కురిసిన వర్షం వల్ల సర్కిల్లో ఉన్న రోడ్లు పాడైపోయాయని అనేక చోట్ల గుంతలు ఏర్పడ్డాయని వాటి వల్ల వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సిపిఐ నాయకత్వం ఇచ్చిన వినతి పత్రంలో రోడ్డు సమస్యలు ఉన్న దగ్గర వెంటనే పరిష్కరించాలని, డంపింగ్ యార్డ్ వద్ద చెత్తను బయటకు విసరి వేయడం వల్ల జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాల ప్రజలు దుర్గంధం వలన అనారోగ్యాల పాలవుతున్నారని పేర్కొన్నారు. జగద్గిరిగుట్టలో రోడ్డు వెడల్పు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. పార్కింగ్ కోసం ఉపయోగపడుతుందని, రావి నారాయణరెడ్డి నగర్, ద్వారకా నగర్ లో నాలాను నిర్మించి నాలా చుట్టుపక్కల ఉన్న గుంతలను పూడ్చడం మర్చిపోవడం వల్ల ప్రజలు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారని, అక్రమంగా "జి" ప్లస్ 5,6,7 అంతస్తులను కడుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు కళ్ళు మూసుకొని కూర్చుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని దీనివల్ల డ్రైనేజ్ సమస్య ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని వెంటనే అటువంటి అక్రమ నిర్మాణాల బహుళ అంతస్తుల భవనాలను సీజ్ చేయాలని దాని కోసం మున్సిపల్ అధికారులు ఒక స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు నాయకత్వం వహించగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, శాఖా కార్యదర్శులు సదానంద్, సాయిలు, వీరస్వామి, సహదేవరెడ్డి, కె వెంకటేష్, మండల నాయకులు దుర్గయ్య, యాదయ్య, ఇమామ్,ప్రభాకర్, శ్రీనివాస్ చారి,జంబు, ఆశప్ప, రాజకుమార్,యాదగిరి పూర్ణచందర్ లు పాల్గొన్నారు.

# అందరికీ ఆమోదయోగ్యమైన విధంగా ఎన్నికల ఏర్పాట్లు

### కలెక్టర్ కె. హైమావతి



**సిద్దిపేట ప్రతినిధి (నినాదం) :** అందరికీ ఆమోదయోగ్యమైన విధంగా ఎన్నికల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జడ్పిటిసి, యంపిటిసి ల సాధారణ ఎన్నికల 2025 ను పురస్కరించుకుని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమావేశాన్ని నిర్వహించారు. సిద్దిపేట జిల్లాలో 4 రెవెన్యూ డివిజన్లు 6 అసెంబ్లీ నియోజక వర్గాల్లోని 26 మండలాలకు గాను 230 ఎంపిటిసి స్థానాలలోని 3,21,766 పురుషులు 3,34,186 మంది మహిళా ఓటర్లు 6 ఇతరులు మొత్తం 6,55,958 మంది ఓటర్లు ఉన్నారని, 1168 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నియోజక వర్గాల వారీగా మండల జిల్లా పరిషత్ ల ఎలక్ట్రోరల్ రోల్ ను సెప్టెంబర్ 6, 2025 వరకు వరకు సిద్ధం చేసి, మండల జిల్లా స్థాయిలో పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశాలను నిర్వహించడం జరిగింది. సెప్టెంబర్ 8 వరకు అభ్యంతరాలను స్వీకరించి, 9 న స్వీకరించిన అభ్యంతరాలను సరిచేసి 10వ తేదీన ఫైనల్ పబ్లికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. 700 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలక్ట్రోల్ రోల్‌లను ఇప్పటికే ఏర్పాటు చేశామని, ఒకే కుటుంబానికి చెందిన వారందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ నుండి స్పష్టమైన ఆదేశాలు అందిన వెంటనే పోలింగ్ బూత్, నియోజక వర్గాల వారిగా ఓటర్ల జాబితా సాఫ్ట్, హార్డ్ కాపీలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వివరాలు స్పష్టంగా ఉండాలని, అభ్యంతరాలను స్వీకరించి వాటిపై చర్యలు తీసుకుంటామని, ఇంకా ఏవైనా అభ్యంతరాలు ఉన్నా వాటిని మా దృష్టికి తీసుకురావాలని, వాటిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, జడ్పీ సిఈఓ రమేష్, డిపిఓ దేవకీ దేవి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 10న తుది ఓటరు జాబితా..

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**రంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 08 (నినాదం):** రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని ఇంచార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె. శ్రీనివాస్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంచార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె. శ్రీనివాస్ అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10న తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిప్యూటీ సీ.ఈ.ఓ రంగరావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఎన్. మహేష్, ఆవుల యాదయ్య, కె.రాజ్ కుమార్, బిఆర్ఎస్ నుండి వనం శ్రీనివాస్, బిజెపి నుండి కె.అనంతయ్య గౌడ్, అంబాజీ శ్రీనివాస్,సిపిఐ(యం) నుండి పగడాల యాదయ్య, సిపిఐ నుండి పాలమాకుల జంగయ్య, పానుగంటి పర్వతాలు, టిడిపి నుండి జె. రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్, సెప్టెంబర్ 8(నినాదం):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ప్రతి ఫిర్యాదు ను నిశితంగా పరిశీలన చేసి సత్వరమే పరిస్కారం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 83 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, డి ఆర్ ఓ మంగి లాల్, ఆర్ డి ఓ వాసుచంద్ర, లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మండల స్పెషల్ అధికారులు గ్రామాలలో శానిటేషన్ పై దృష్టి సారించాలని, తప్పని సరిగా మండలాలో స్కూల్స్, రేసిడేన్సీయల్స్ లో విద్యార్థులకు పెట్టె మధ్యాహ్న బోజనాలను పరిశీలించాలని , డెంగ్యూ మలేరియా జ్వరాలు, రాకుండా చుసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు అందరు సమయ పాలన పాటించాలని , ప్రతి సోమవారము జరిగే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, అత్యవసర పనులపై వెళ్ళే అధికారులు ముందుగా పర్మిషన్ తీసుకోవాలని, అధికారి పర్మిషన్ తీసుకుంటే సెకండ్ లెవల్ అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పెంచాలని నిరసన



**వికారాబాద్, సెప్టెంబర్ 8(నినాదం):** కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగులకు, వృద్ధులకు పింఛన్లను వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తూ వి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు నిరసన కారులకు తోపులాట చోటుచేసుకుంది. వృద్ధులకు రెండు వేల రూపాయలనుండి నాలుగు వేలు, దివ్యాంగులకు నాలుగు వేలనుండి ఆరువేలు, గీతా, బీడీ కార్మికులకు నాలుగు వేలు పెంచాలని డిమాండ్ చేస్తూ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ రామకృష్ణ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షుడు మల్లికార్జున్, జిల్లా సీనియర్ నాయకులు రవి, నర్సింలు, పుష్ప, పద్మ, కిష్టయ్య, సుధాకర్, శివాజీ, వి హెచ్ పి జిల్లా అధ్యక్షుడు శ్యాంప్రసాద్, నాయకుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 86 ఫిర్యాదులు

### సత్వర పరిష్కార చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు చేసిన కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్8, (నినాదం):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని.. ప్రజాల సమర్పించిన ఆర్జీలపై సత్వరమే స్పందించాలి జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు చేశారు. ప్రజలు సమస్యలతో సమర్పించిన అర్జీలపై అధికారులు సత్వరమే స్పందించి, వాటిని పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచనలు చేశారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జె. ఎల్ .బి. హరిప్రియలతో కలసి కలెక్టర్ ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన ఆర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని , దరఖాస్తుల పై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు సమర్పించారు. ప్రజలకు ప్రజావాణి నిర్వహణపై నమ్మకం కల్పించే బాధ్యత అధికారులపై ఉందని ఆయన తెలిపారు. స్వీకరించిన ఆర్జీలకూ అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. పెండింగ్ లో ఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి, త్వరగా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు.అదేవిధంగా జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తుల పై అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించి పెండింగ్ లేకుండా చూడాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణిలో 86 ఆర్జీలు వచ్చాయని, అందులో ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా, పౌరసరఫరాల శాఖ, ఇతర శాఖలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం ఎన్నికల్లో విజేతలకు సన్మానం



**సిద్ధిపేట ప్రతినిధి (నినాదం) :** సోమవారం కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల్లో ఘన విజయం సాధించి నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, రెడ్డి సంక్షేమ సంఘం (ప్రశాంత్ నగర్) సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవ పూజల హరికృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అధ్యక్షుడిగా పేరూడి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా దరిపల్లి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గోనెపల్లి బాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా మూర్తి అశోక్ రెడ్డి పాతూరి అశోక్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా గిజ్వెల్లి వెంకటేశ్వర రెడ్డి, ప్రచార కార్యదర్శిగా మార్పుల నారాయణరెడ్డి, మరియు కార్యవర్గ సభ్యులుగా వట్టిపల్లి రాజారెడ్డి, వల్లపురెడ్డి రవి కిరణ్ రెడ్డి గార్లు ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి రూరల్ మండల కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి , కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలీస్ జనార్ధన్ రెడ్డి నాయకులు దేశెట్టి నరేష్ NSUI నియోజకవర్గ అధ్యక్షులు బడికోల్ రాకేష్ యాదవ్, NSUI పట్టణ అధ్యక్షులు సాదుల సాయి ప్రతాప్ నాయకులు సాయి, భారత్ పాల్గొన్నారు.

## అడ్వర్టైజ్మెంట్ బోర్డుల దందాపై విజిలెన్స్ విచారణ జరపాలి

### ఆకుల సతీష్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 8 (నినాదం):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో అడ్వటైజ్మెంట్ బోర్డ్‌ల వల్ల సంవత్సరానికి 50 లక్షల పైచిలుకు ఆదాయం రావలసి ఉన్నది. నూతన అడ్వర్టైజ్మెంట్ పాలసీ ఏర్పాటు చేస్తామని, అప్పటివరకు ఎలాంటి నూతన అడ్వర్టైజ్మెంట్ బోర్డులు ఏర్పాటు చేయరాదని, పాత అడ్వర్టైజ్మెంట్ రెన్యువల్ చేయొద్దని సిడిఎంఏ స్పష్టంగా సర్కులర్ విడుదల చేశారు. సిడిఎంఏ సర్కులర్ విడుదలై మూడు సంవత్సరాల నుండి మున్సిపాలిటీలకు రూపాయి ఆదాయం రాకున్నా అడ్వర్టైజ్ ఓర్డింగ్ ఏర్పాటును అధికార పార్టీ నేత ఒకరు %ఱ% మున్సిపల్ కమిషనర్లు ప్రత్యక్ష, పరోక్ష సహకారం తో ఏర్పాటు వైనంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ కు ప్రజావాణిలో ఆకుల సతీష్ అతని బృందం కలిసి ఫిర్యాదు చేశారు. ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ ఆలయాన్ని మాస్టర్ ప్లాన్‌లో తక్షణమే చేర్చాలని డిమాండ్ చేస్తూ, లేకపోతే భక్తుల ఆగ్రహాన్ని ఎదుర్కొనే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏర్పడుతుంది అని హెచ్చరించారు.

## మాస్టర్ ప్లాన్‌లో కొమురవెల్లి మల్లన్న దేవాలయాన్ని చేర్చకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం



**సిద్ధిపేట ప్రతినిధి (నినాదం) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మల్లన్న దేవాలయాన్ని మాస్టర్ ప్లాన్‌లో చేర్చకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి సోమవారం ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధాన ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధి కోసం భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ అమలుకు శ్రీకారం చుట్టిందని, కానీ ప్రతి ఏటా కొమురవెల్లి మల్లన్న ఖజానా నుంచి రూ.6 కోట్లు సీజీఎం రూపంలో సర్కారు పన్ను వసూలు చేస్తున్నప్పటికీ, రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఒకటైన కొమురవెల్లి మల్లన్న దేవాలయాన్ని మాస్టర్ ప్లాన్‌లో చోటు ఇవ్వకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక గర్వకారణమైన ఈ పవిత్ర క్షేత్రాన్ని విస్మరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. కోట్లాది భక్తులు దర్శనం కోసం వచ్చే ఈ ఆలయాన్ని మాస్టర్ ప్లాన్‌లో చేర్చకుండా పక్కన పెట్టడం, భక్తుల మనోభావాలను అవమానపరచ డమేనని అన్నారు. ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ ఆలయాన్ని మాస్టర్ ప్లాన్‌లో తక్షణమే చేర్చాలని డిమాండ్ చేస్తూ, లేకపోతే భక్తుల ఆగ్రహాన్ని ఎదుర్కొనే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏర్పడుతుంది అని హెచ్చరించారు.

# తెలంగాణా రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ 46వ త్రైమాసిక సమీక్ష సమావేశం






**హైదరాబాద్, సెప్టెంబర్8, (నినాదం):** తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (టీ.ఎల్.బి.సి), 46వ త్రైమాసిక సమీక్ష సమావేశాన్ని ఈ రోజు 08.09.2025న ప్రజా భవన్, హైదరాబాద్ లో నిర్వహించి, జూన్ 2025 త్రైమాసికానికి తెలంగాణ రాష్ట్రంలోని బ్యాంకుల ప్రదర్శనను సమీక్షించింది. ఈ సమావేశంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు, సందీప్ కుమార్ సుల్తానియా, ఐ.ఏ.ఎస్., ప్రిన్సిపల్ సెక్రటరీ (ఆర్థిక), తెలంగాణ ప్రభుత్వంబీ ఎం. రఘునందన్ రావు, ఐ.ఏ.ఎస్., సెక్రటరీ (వ్యవసాయం), తెలంగాణ ప్రభుత్వంబీ రుచీ అస్తానా శ్రీనివాస్ హనుమంకర్, చీఫ్ జనరల్ మేనేజర్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్‌బీ ఉదయ భాస్కర్, సీజీఎం, నాబార్డ్, హైదరాబాద్‌బీ డి. దివ్యా, ఐ.ఏ.ఎస్., సీఈఓ సిఇఆర్ప్, తెలంగాణ ప్రభుత్వంబీ షేక్ యాస్మీన్ బాషా, ఐ.ఏ.ఎస్., డైరెక్టర్ (హార్టికల్చర్ అండ్ సిరికల్చర్), తెలంగాణ ప్రభుత్వంబీ సహదేవన్ రాధాకృష్ణన్, సీజీఎం, ఎస్‌బిఐ, హైదరాబాద్ సర్కిల్‌బీ సతీష్ కుమార్, జీఎం, ఎస్‌బిఐ అండ్ కన్వీనర్, టీ.ఎల్.బి.సి., తెలంగాణ ప్రభుత్వంబీ భారత ప్రభుత్వ రంగ శాఖల సీనియర్ అధికారులు, పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు, ప్రైవేట్ సెక్టార్ బ్యాంకులు, ఆర్.ఆర్.బి., ఎస్.ఎఫ్.బి., పేమెంట్స్ బ్యాంకులు, వ్యవసాయం మరియు ఎంఎస్‌ఎంఈ ఫెడరేషన్ల ప్రతినిధులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

సహదేవన్ రాధాకృష్ణన్, సీజీఎం, ఎస్‌బిఐ, హైదరాబాద్ సర్కిల్, ఆర్థిక సంవత్సర 2025-26 తొలి త్రైమాసికంలో తెలంగాణ రాష్ట్ర బ్యాంకుల ప్రదర్శనను వివరించారు. బ్యాంకుల మొత్త జమా రుసుములు జూన్ 2025 త్రైమాసికంలో రూ.23,883 కోట్ల చే పెరిగి మొత్తం రూ.8,64,312 కోట్లకు చేరాయనీ, బ్యాంకుల మొత్త అడ్వాన్స్‌లు రూ.12,021 కోట్ల చే పెరిగి మొత్తం రూ.10,93,382 కోట్లను నమోదు చేసుకున్నాయని తెలిపారు. సీ.డి. నిష్పత్తి 100 శాతం మించిపోయి త్రైమాసిక చివరగా 126.50% గా నిలిచిందన్నారు. త్రైమాసికంలో, ఖరీఫ్ లక్ష్యాల 32.73% ను సాధిస్తూ బ్యాంకులు షార్ట్ టర్మ్ ప్రొడక్షన్ లోన్లుగా రూ.17,577 కోట్లను విడుదల చేశాయని పేర్కొన్నారు. అగ్రి అలైడ్, అగ్రి ఇన్‌ఫ్రా మరియు అగ్రి అన్సిలరీ కార్యకలాపాల కోసం రూ.23,473 కోట్లను ఇన్వెస్ట్‌మెంట్ క్రెడిట్‌గా విడుదల చేయగా, లక్ష్యాల 30.96% సాధించాయన్నారు. ప్రాధాన్యతా రంగంలో విద్యా లోన్లు రూ.110.25 కోట్లను మరియు హౌసింగ్ లోన్లు రూ.1407.27 కోట్లను ఈ ఆర్థిక సంవత్సరంలో విడుదల చేశాయనీ, ఎంఎస్‌ఎంఈ విభాగంలో రూ.68,033 కోట్లను విడుదల చేసి 33.42% లక్ష్యాలను సాధించాయనీ వివరించారు. ప్రధాన్ మంత్రి ముద్రా యోజన కింద రూ.3,303 కోట్లను మంజూరు చేసి వార్షిక లక్ష్యాల 23.66% సాధించామన్నారు. ప్రాధాన్యతా రంగంలోని అన్ని విభాగాలకు బ్యాంకులు కలిసి రూ.1,11,768 కోట్లను విడుదల చేసి 28.79% లక్ష్య సాధనను నమోదు చేసుకున్నాయని తెలిపారు.

ఆర్థిక చేరికల నేపథ్యంలో రాష్ట్రంలో బ్యాంకులు 128.07 లక్షల పి.ఎం.జి.డి.వై. ఖాతాలను నిర్వహిస్తున్నాయనీ, వాటిలో 106.53 లక్షలు (83.18%) ఆధార్‌తో సీడ్ చేయబడ్డాయనీ, రూపే కార్డులు 88.29 లక్షలు (68.93%) జారీ చేయబడ్డాయనీ చెప్పారు. సామాజిక భద్రతా పథకాల్లో బ్యాంకులు 197.67 లక్షల పి.ఎం.ఎస్.బి.వై. ఖాతాదారులను, 95.48 లక్షల పి.ఎం.జెజెబి.వై. ఖాతాదారులను కవర్ చేశాయన్నారు. 24.21 లక్షల ఖాతాదారులు అటల్ పెన్షన్ యోజనలో చేరారన్నారు.

పి.ఎం. స్వనిధి ట్రాంచ్ 1 కింద బ్యాంకులు 4,27,273 దరఖాస్తులను మంజూరు చేసి 4,26,226 స్ట్రీట్ వెండర్స్‌కు లోన్లు విడుదల చేశాయనీ, ట్రాంచ్ 2 కింద 2,22,764 దరఖాస్తులను మంజూరు చేసి 2,20,670 స్ట్రీట్ వెండర్స్‌కు లోన్లు విడుదల చేశాయనీ తెలిపారు. ట్రాంచ్ 3 కింద 74,747 దరఖాస్తులను మంజూరు చేసి 73,404 స్ట్రీట్ వెండర్స్‌కు లోన్లు విడుదల చేశామన్నారు. అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్ కింద బ్యాంకులు ఇప్పటివరకు రూ.3,645 కోట్లను మంజూరు చేశాయనీ, లక్ష్యం రూ.5,000 కోట్లుగా ఉందని చెప్పారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ బ్యాంకుల నెపధ్యాన్ని ప్రశంసించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సైతం అన్ని లక్ష్యాలను సాధించాలని కోరారు. వాణిజ్య లక్ష్యాలతో పాటు సామాజిక లక్ష్యాల సాధనంపై కూడా మానవీయ స్పర్శతో పనిచేయాలని సూచించారు. వ్యవసాయం, బలహీన వర్గాలు, ఎస్ హెచ్ జి లకు క్రెడిట్ విస్తరణపై ఎక్కువ దృష్టి పెట్టాలని అభ్యర్థించారు. సమయానుకూలంగా క్రెడిట్ అందించే దిశగా బ్యాంకుల సహకారాన్ని కోరారు. మైక్రో ఎంటర్ప్రైజెస్ క్రెడిట్ లింక్ చేయడం ద్వారా విస్తృత స్థాయిలో సంస్థాపకత మరియు ఉపాధి సృష్టికి దోహదపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హార్టికల్చర్, పామ్ ఆయిల్ కార్యకలాపాలు, అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్ క్రెడిట్ పై బ్యాంకులు దృష్టి పెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వానికి హె.ఎ.ఎం. ప్రాజెక్టులో భాగస్వామ్యంగా రోడ్ల అభివృద్ధికి సహకరించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాల కోసం రూ.5.00 లక్షల ప్రాజెక్ట్ ఖర్చుతో 4.50 లక్షల ఇంద్రమ్మ గృహ నిర్మాణానికి ప్రధాన హౌసింగ్ పథకం ప్రవేశపెట్టిందని, ప్రాధాన్యతా రంగ క్రెడిట్ ద్వారా వీటికి బ్యాంకులు హౌసింగ్ ఫైనాన్స్ అందించాలని కోరారు. బ్యాంకర్లను రాష్ట్ర అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషిస్తున్నందుకు అభినందించారు.

ఎం. రఘునందన్ రావు, ఐ.ఏ.ఎస్., సెక్రటరీ (వ్యవసాయం), తెలంగాణ ప్రభుత్వం మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో బ్యాంకర్ల పాత్రను ముఖ్యంగా చెప్పారు. ఫామ్ మెకనైజేషన్ మరియు ఇన్వెస్ట్‌మెంట్ క్రెడిట్‌కు సంబంధించిన ఇతర కార్యకలాపాలపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు యొక్క మొత్తం జీవన చక్రంలో (స్వీకరణ నుండి తుది ఉత్పత్తి వరకు) బ్యాంకులు ఎండ్ టూ ఎండ్ లోన్లు అందించాలని అభ్యర్థించారు.

సందీప్ కుమార్ సుల్తానియా, ఐ.ఏ.ఎస్., ప్రిన్సిపల్ సెక్రటరీ (ఆర్థిక), తెలంగాణ ప్రభుత్వం ప్రసంగిస్తూ ప్రాధాన్యతా రంగ లోనింగ్ ముఖ్యంగా ఎంఎస్‌ఎంఈ, విద్య మరియు హౌసింగ్ విభాగాలపై ఎక్కువ దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. లక్ష్యాలను అధిగమించి అవసరమైన వారికి సమాజంలోని అన్ని వర్గాలకు క్రెడిట్ అందించాలని కోరారు.

డి. దివ్యా, ఐ.ఏ.ఎస్., సీఈఓ సిఇఆర్ప్, తెలంగాణ ప్రభుత్వం, యాస్మీన్ బాషా, ఐ.ఏ.ఎస్., డైరెక్టర్ (హార్టికల్చర్ అండ్ సిరికల్చర్), తెలంగాణ ప్రభుత్వం, రుచీ అస్తానా శ్రీనివాస్ హనుమంకర్, చీఫ్ జనరల్ మేనేజర్, ఆర్.బి.ఐ., హైదరాబాద్, ఉదయ భాస్కర్, సీజీఎం, నాబార్డ్, హైదరాబాద్, మరియు సతీష్ కుమార్, జీఎం, ఎస్‌బిఐ అండ్ కన్వీనర్, టీ.ఎల్.బి.సి., తెలంగాణ వారు కూడా సమావేశంలో ప్రసంగించారు. సభ ముగింపు సందర్భంగా ప్రియబ్రతా మిశ్రా, డిజీఎం (ఏ.బి.యు. జీఎస్.ఎస్ అండ్ ి.ఎల్.బి.సి.), ఎస్‌బిఐ తెలంగాణ ధన్యవాదాలు తెలిపారు.

## చర్లపల్లి డివిజన్ అభివృద్ధిపై అధికారులతో కార్పొరేటర్ సమీక్ష



**నాచారం, సెప్టెంబర్ 8 (నినాదం) :** జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంతంగా పూర్తయిన వినాయక నిమజ్జన కార్యక్రమంపై అధికారులను అభినందించారు. డివిజన్‌లో ఇంకా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పరిశుభ్రత పనులపై సమగ్ర సమీక్ష జరిపారు. కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆగిపోయిన పనులను వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సౌకర్యాల కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. ఈ సమావేశంలో డిఈ బాలకృష్ణ, ఏఈ అభిషేక్, ప్రవీణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో అఖిలపక్ష నేతల సమావేశం

**ఓటరు జాబితా పోలింగ్ బూత్‌లపై చర్చ**



**జమ్మికుంట, సెప్టెంబర్ 9 (నినాదం) :** జమ్మికుంట ఎంపీడీవో కార్యాలయంలో అఖిలపక్ష నేతలతో ఎంపీడీవో విజయ్ కుమార్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్ష సమావేశానికి వివిధ పార్టీల మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయ్ కుమార్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్నా నేపథ్యం లో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం వివరాలు వెల్లడిస్తూ జమ్మికుంట మండలంలో మొత్తం పది ఎంపిటిసి స్థానాలు ఉన్నాయని ఒకటి జడ్పిటిసి స్థానం ఉందని పేర్కొన్నారు. మండల పరిధిలో మొత్తం 28 వేల 929 మంది ఓటర్లు ఉన్నారని అందులో 14 వేల 94 ఓట్లు పురుషుల వి కాగా 14 వేల 835 ఓట్లు మహిళల వి ఉన్నాయని తెలిపారు. వాటికి సంబంధించిన ఓటర్ లిస్టు వివరాలు అలాగే ఏ గ్రామంలో ఎన్ని బూత్ లు ఏర్పాటు చేయడం జరిగిందని వాటి వివరాలను అఖిలపక్ష నాయకులకు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి హాజరైన పలువురు నేతలు పలు సమస్యలపై ఎంపీడీవో ను ప్రశ్నించగా ఆయన ఆ సమస్యల పట్ల అనుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నుండి జమ్మికుంట మండల అధ్యక్షుడు పింగళి రమేష్ కాంగ్రెస్ పార్టీ నుండి మండల అధ్యక్షుడు పరశురామారావు బిజెపి నుండి మండలాధ్యక్షుడు సంపల్లి సంపత్ రావు సిపిఎం, సిపిఐ నుండి శీలం అశోక్ లింగంపల్లి అన్వేష్ బీఎస్పీ పార్టీ నుండి మహేందర్ కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చాకలి ఐలమ్మ వర్ధంతికి నిధులు కేటాయించాలి

**-రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు పూస్తాల సంపత్, జిల్లా రజక అధ్యక్షులు రాచకొండ నరేష్**



**కరీంనగర్, సెప్టెంబర్ 8(నినాదం):** ప్రభుత్వం చాకలి ఐలమ్మ వర్ధంతికి, జయంతి కి అధిక నిధులు కేటాయించాలని కలెక్టర్, బీసీ కార్పొరేషన్ ఈడీకి వినతి పత్రం ఇచ్చిన రజక సంఘం నాయకులు ఈ నెల 10న జరిగే ఐలమ్మ 30వ వర్ధంతిని ఘనంగా జరుపాలని, కరీంనగర్ జిల్లా రజక సంఘం జిల్లా అధ్యక్షులు రాచకొండ నరేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పూస్తాల సంపత్ జిల్లా కలెక్టర్ కు బీసీ కార్పొరేషన్ కు నిధులు కేటాయించేలా ప్రభుత్వానికి మీ ద్వారా విన్నవించాలని కోరడం జరిగింది.దానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి, ప్రభుత్వాన్ని కోరుతానని తెలిపారు. అలాగే కరీంనగర్ లో మాడ్రన్ ధోబి ఘాటు నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని గ్రామాల్లో రజకులు ఐలమ్మ వర్ధంతిని ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్త కొండ శ్రీనివాస్ పొన్నం శ్రీనివాస్ గంగిపల్లి రాజులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య ఒప్పందాలతో

# విద్యార్థులకు వివిధ రంగాల్లో సేవలు

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, సెప్టెంబర్ 8(నినాదం):** ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఎం.ఓ. యులు కుదుర్చుకోవడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మరిన్ని రంగాల్లో సేవలు అందిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వా మ్య ఒప్పందంలో భాగంగా కొత్తపల్లి హవేళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు "ట్రస్మా" అధ్యక్షుడు, నందిని కాన్వెంట్ నిర్వా హకులు యాదగిరి శేఖర్ రావు జేఈఈ, ఐఐటి, నీట్ కోర్సు పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, జిల్లాలో ప్రైవేటు పాఠశాలలతో ఒప్పందం కుదుర్చుకొని ప్రభుత్వ విద్యార్థులకు విభిన్న రంగాల్లో విజయవంతంగా శిక్షణ ఇప్పించామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మరిన్ని సేవలు అందించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తామని అన్నారు. విద్యార్థులు చదవడం, రాయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రతినెలా రీడింగ్, రైటింగ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఐఐటీ, నీట్ కోర్సు పుస్తకాలను సద్వినియోగం చేసుకొని పట్టుదలతో రాణించాలని అన్నారు. కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయని, ఇక్కడ విద్యార్థులు విభిన్న రంగాల్లో ఎంపిక అవుతున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు రాగి జావా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు నిర్వహిస్తున్న విటమిన్ గార్డెన్ ను పరిశీలించారు. కొత్తపల్లి మండల ప్రజా పరిషత్తులోని భవిత కేంద్రాన్ని సౌకర్యం దృష్ట్యా జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు మార్చగా ఈ కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. పాఠశాలలోని ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు పొందిన పాఠశాలల సంఘం 'ట్రస్మా' అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, ఎంఈఓ తుమ్మ ఆనందం, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కన్నం రమేష్ పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల నిఘా నీడలో మండల కేంద్రం



**హుస్నాబాద్/అక్కన్నపేట సెప్టెంబర్ 8 (నినాదం):** అక్కన్నపేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను అక్కన్నపేట పోలీస్ స్టేషన్లో ప్రారంభించిన హుస్నాబాద్ ఏసిపి సదానందం, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ ప్రశాంత్ నేరాలను నియంత్రించడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల కీలక పాత్ర వహిస్తాయి.సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన మండల కేంద్రంలో ఉన్న ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులను వివిధ సంఘాల నాయకులను అభినందించారు ఈ సందర్భంగా ఏసీపీ సదానందం, మాట్లాడుతూ అక్కన్నపేట మండల కేంద్రంలో ఎంట్రీ, ఎగ్జిట్, ముఖ్యమైన చౌరస్తాలలో 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల కీలక పాత్ర వహిస్తాయి, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు, నేరరహిత సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం, ప్రజలకు భద్రత, సెన్సాఫ్ ఆఫ్ సెక్యూరిటీ కలిగించడంలో సీసీ కెమెరాలు చాలా ముఖ్యం,నేరాలను నియంత్రించడంలో మరియు నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయి, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. నేరస్తుడు నేరం చెయ్యలేను అని చెప్పినా సీసీ కెమెరాలు చూపించినచో తను చేసిన నేరాన్ని ఒప్పుకోవడం జరుగుతుందన్నారు. సీసీ కెమెరాలు ఉన్న ఇండ్లలో కాలనీలలో గ్రామాలలో నేరస్తులు నేరం చేయడానికి భయపడతారని తెలిపారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు గ్రామస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని సూచించారు. హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు వ్యాపారస్తులు ప్రజలు ప్రజా ప్రతినిధులు ముందుకు రావాలని సూచించారు.ముఖ్యంగా గ్రామాల్లోని యువకులు ఏం చేస్తున్నారు ఎటు వెళుతున్నారు తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని తెలిపారు.గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూసుకోవాలని తెలిపారు.ఎవరైనా గ్రామాలలో అనుమానాస్పదంగా తిరిగిన చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించిన గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న అమ్మిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలో ఉన్న ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నిధుల దుర్వినియోగంపై

## స్మశాన వాటికలో నిరసన

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన స్పందించని అధికారులు**

**విచారణ జరిగే వరకు పోరాటం ఆగదు.. బోళ్ల స్వామి**



**జమ్మికుంట, సెప్టెంబర్ 9 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట స్మశాన వాటికలో జరిగిన పలు అభివృద్ధి పనులలో నిధులు దుర్వినియోగం అయ్యాయని దీనిపై కరీంనగర్ కలెక్టరేట్లోని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించడం లేదని ఆబాది జమ్మికుంటకు చెందిన బోళ్ల స్వామి సోమవారం స్మశాన వాటికలో నిరసన వ్యక్తం చేశారు.జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో హిందూ స్మశాన వాటిక నిర్మాణ పనులలో నిధుల దుర్వినియోగం జరిగిందని ఆబాది జమ్మికుంటకు చెందిన బోళ్ళ స్వామి స్మశాన వాటికలో టెంట్ వేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. నిధుల దుర్వినియోగంపై కరీంనగర్ కలెక్టరేట్ ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చిన సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని తెలిపారు. పూర్తిస్థాయి పనులు కాకముందే స్మశాన వాటికను గత పాలకవర్గం ప్రారంభోత్సవం చేసిందని అన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని బోళ్ల స్వామి కోరారు ఈ కార్యక్రమంలో నేదురి రాము,పిట్టల సదానందం, కొమ్ము రాములు పిట్టల రాకేష్, కైలాసకోటి బిక్షపతి ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### పుట్టినరోజు వేడుకల్లో

## పాల్గొన్న పింగళి రమేష్




**జమ్మికుంట, సెప్టెంబర్ 9 (నినాదం):** జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ వై నాయకులు రాచపల్లి నాగరాజు లత వైష్ణవి దంపతుల కుమారుని మొదటి పుట్టినరోజు వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ . సందర్భంగా రమేష్ మాట్లాడుతూ లతా వైష్ణవి దంపతుల కుమారుడి మొదటి పుట్టినరోజు సందర్భంగా వారి ఆహ్వానం మేరకు రావడం జరిగిందని చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజిగిరి షరీఫ్ గ్రామ మాజీ సర్పంచ్ రాచపల్లి సదయ్య ధర్మేంద్ర అనిల్ అంబేద్కర్ జవ్వా చిరంజీవి అప్పని హరీష్ వర్మ సుమన్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకర్షణ యూత్ అసోసియేషన్ లడ్డు, కలషం వేలంలో రికార్డు ధర



**హుస్నాబాద్ / కోహెడ, సెప్టెంబరు 8, నినాదం :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం సముద్రాల గ్రామంలో ఆకర్షణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సోమవారం రోజున లడ్డు, కలషం వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంలో గతంలో ఎప్పుడు లేని విధంగా రికార్డు ధర పలికినట్లు మండప నిర్వాహకులు చెబుతున్నారు. నిర్వహించిన వేలంలో లడ్డూకు రూ 90వేలకు గ్రామానికి చెందిన సుంకరి సతీష్ అనే వ్యక్తి కైవసం చేసుకోగా, కలషంను ఆ గ్రామ మాజీ సర్పంచ్ పిల్లి మాధవి రాజయ్యలు 1లక్షా 1వేయి 116 రూపాయలు వలికి కైవసం చేసుకున్నారు. అయితేసముద్రాల గ్రామంలో ఇన్నేళ్లు నిర్వహించిన లడ్డూ, కలషం వేలంలో ఇంత ధర పలకడం మొదటి సారి అంటున్నారు.

## 11 నుంచి రాజస్థాన్ జోధ్ పూర్‌లో జాతీయ సమావేశాలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 8 (నినాదం) :** జర్నలిస్టుల ఉద్యమంలో 75 ఏళ్ళ చరిత్ర కలిగిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ సమావేశాలు ఈ నెల 11, 12, 13 తేదీలలో రాజస్థాన్ లోని జోధ్ పూర్ లో జరుగుతాయని ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడు బాపురావు తెలిపారు. సూర్య నగరంగా ప్రసిద్ధిగాంచిన జోధ్ పూర్ నగరంలో తొలిసారిగా జరుగుతున్న ఈ మూడు రోజుల జాతీయ సమావేశాలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 500 మంది ప్రతినిధులు హాజరవుతారని సోమవారం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. జోధ్ పూర్ లోని మహేశ్వరి భవన్ (ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు దివంగత డాక్టర్ కె.విక్రమ్ రావు స్మారక హాల్) లో 11వ తేదీన రాజస్థాన్ కళా బృందాల సాంస్కృతిక ప్రదర్శనల స్వాగతంతో ఈ సమావేశాలు ప్రారంభమవుతాయని అన్నారు. ప్రారంభ సమావేశాల్లో పలువురు కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాల్లో భాగంగా "డిజిటల్ యుగంలో జర్నలిజం-మారుతున్న పరిస్థితులు-నవాళ్ళు" అన్న అంశంతో పాటు, "బ్లాక్ మెయిలింగ్-ఎల్లో జర్నలిజం-తీవ్రమైన ఆందోళన", "జర్నలిస్టుల రక్షణ-మీడియా యాజమాన్యాలు, ప్రభుత్వాల పాత్ర", "జర్నలిస్టుల విశ్వసనీయత-పత్రికల సామాజిక బాధ్యత" తదితర అంశాలపై ప్రముఖ సీనియర్ పాత్రికేయులు ప్రసంగిస్తారన్నారు. రెండో రోజు మూడో రోజు జరిగే ప్రతినిధుల సమావేశాల్లో దేశం నలుమూలల నుంచి వచ్చే ఐఎఫ్ డబ్ల్యూజే ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ, వర్కింగ్ కమిటీ సభ్యులు,జాతీయ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారని, ఆయా రాష్ట్రాల జర్నలిస్టుల సమస్యలపై నివేదికలు సమర్పిస్తారని చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పై సమావే శాల్లో చర్చించడం జరుగుతుందని, ముఖ్యంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ స్కీం, జర్నలిస్టుల వేజ్ బోర్డు, రద్దయిన రైల్వే రాయితీ పాసుల పునరుద్ధరణ తదితర అంశాల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈ జాతీయ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి 25 మంది ప్రతినిధులు ఈనెల 9న బయలుదేరి వెళుతున్నట్లు వారు తెలిపారు.

## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు



**జమ్మికుంట, సెప్టెంబర్ 8 (నినాదం) :** జీవో నెంబర్ 99 ని రద్దుచేసి 22 రోస్టర్ పాయింట్ నుండి ఒకటవ రోస్టర్ పాయింట్ గా సవరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించిన పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు సోమవారం హుజురాబాద్ ఎమ్మెల్యే కార్యాలయ ముట్టడికి బయలుదేరిన మాల మహానాడు నేతలను ఇల్లంతకుంట పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం శ్రీనివాస్ ఇల్లంతకుంట మండల యూత్ అధ్యక్షులు గొట్టి రాజశేఖర్ మాట్లాడుతూ, ఆ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరసన వ్యక్తం చేయడానికి ఎమ్మెల్యే కార్యాలయం వద్దకు వెళుతుండగా ఇల్లంతకుంట పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. మా హక్కుల పోరాటం కోసం మేము నిరసనలు వ్యక్తం చేస్తామని మా సమస్యల పరిష్కరించే వరకు మా పోరాటం ఆగదని వారు పేర్కొన్నారు.

## ఏఎన్ఎం కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఆర్‌బిఎస్‌కే బృందం



**కరీంనగర్, సెప్టెంబర్ 8(నినాదం):** ఆర్ బి ఎస్ కే స్టాఫ్ వర్ధన్నపేట టీం ఏ లో పనిచేసే ఏఎన్ఎం గ్రేసమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో సోమవారం రోజున ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ , ఆర్ బి ఎస్ కే ఫార్మసిస్ట్ అసోసియేషన్, ఆర్ బి ఎస్ కే ఏఎన్ఎం అసోసియేషన్ , డి ఈ ఐ సి స్టాప్ , ఆఫీసర్ ప్రసాద్ కలిసి మృతురాలు కుటుంబానికి 104800/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆర్బీఎస్కే ప్రతినిధులు మాట్లాడుతూ, నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఎలాంటి ఇన్సెంటివ్స్ గాని, రియంబర్స్మెంట్ గాని,హెల్త్ ఇన్సూరెన్సు కానీ,. కారుణ్య నియామకాలుగాని ఉండవన్నారు. అందుకే అసోసియేషన్ ఆధ్వర్యంలో తగిన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్బీఎస్కే పనిచేసే ఉద్యోగుల గురించి గురించి ఆలోచించాలని, వారికి తగు సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్కే మెడికల్ఆఫీసర్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ గుండా రవీందర్, డాక్టర్ నాగేశ్వరరావు మెడికల్ ఆఫీసర్ఆర్ బి ఎస్ కే వర్ధన్నపేట టీం బి. ఫార్మసిస్ట్ అసోసియేషన్ను బాధ్యురాలు డి స్వాతి , శివ ఏఎన్ఎం ఆర్బీఎస్కే బాధ్యురాలు ఎండి సమీనా తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం అవయవదానం పై ర్యాలీ

**ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్న సదాశయ ఫౌండేషన్**



**జమ్మికుంట, సెప్టెంబర్ 8 (నినాదం) :** సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జమ్మికుంట పట్టణంలో నేత్రదానం అవయదానం పై అవగాహన కార్యక్రమాన్ని నిత్య యోగ సాధన సమితి వారు భారీ ర్యాలీ తీసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఏ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చ గిరి నరహరి మాట్లాడుతూ, మనిషి బ్రతికున్నప్పుడు మాత్రమే పనికి వచ్చి చనిపోయిన తర్వాత మనకు అవసరం లేని అవయవాలను మరొకరికి దానం చేస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ముఖ్యంగా ఒక వ్యక్తి చనిపోతే అతని రెండు నేత్రాలను వేరే వారికి దానం చేస్తే ఇద్దరి అందులకు చూపు వస్తుందని తెలిపారు. పట్టణంలోని నిత్య యోగ కేంద్రం నుండి గాంధీ చౌరస్తా వరకు సుమారు 100 మంది యోగ సభ్యులు అవయదానం పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని గతంలో ఉండేది కానీ అన్ని దానాలలో కెల్లా అవయదానం చాలా విలువైనదని వారు తెలిపారు. నేత్రదానం అవయదానంపై ఎలాంటి అపోహలు అవసరం లేదని చనిపోయిన తర్వాత భూమిలో పాతి పెట్టడం కానీ నిప్పు పెట్టడం కానీ చేస్తుంటామని దాని ద్వారా ఏమాత్రం ఉపయోగం లేదని మనం చనిపోయిన తర్వాత మన శరీరంలో ఇతరులకు అక్కరకు వచ్చే అవయవాలను దానం చేయడం వల్ల మరొకరి జీవితం ఆనందంగా ఉంటుందని ప్రతి ఒక్కరు అవయదానం నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిత్య యోగ సాధన సమితి సభ్యులు బచ్చు వీర లింగం బచ్చు శివకుమార్ వంగ రమేష్ చిదురాల శ్రీనివాస్ రావి కంటి రవీందర్ రావి కంటి నీలకంఠం ముత్యాల జగదీశ్వర్ గర్రెపల్లి వెంకన్న వ్యాంసాని రమేష్ ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ తిరునహరి సురేష్ అయిత యుగేందర్ తోపాటు పలువురు మహిళలు వ్యాపారులు పాల్గొన్నారు.

## ఆదిత్య ఆసుపత్రి పై యువకుని వీరంగం

**రెండు లక్షల రూపాయల విలువ చేసే ఆసుపత్రి సామాగ్రి ధ్వంసం**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆస్పత్రి యజమాన్యం**

**కేసు నమోదు చేసిన జమ్మికుంట పోలీసులు**



**జమ్మికుంట, సెప్టెంబర్ 8 (నినాదం)** ప్రతినిత్యం వైద్య సేవలు అందించే ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పై యువకుడు వీరంగం సృష్టించి ఆసుపత్రిలో ఉన్న ఈసీజీ ధ్వంసం చేయడంతో పాటు దాదాపు రెండు లక్షల రూపాయల విలువచేసే ఆస్తి నష్టం చేశాడని ఆసుపత్రి నిర్వాహకులు ఎలుక దేవేందర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన బొమ్మి దేని సాయినాథ్ అనే వ్యక్తికి చేతికి గాయం కావడంతో ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి వచ్చాడు. ఆస్పత్రికి వచ్చిన అతనికి చికిత్స అందిస్తున్న తరుణంలో అతని సోదరుడు ఆసుపత్రిలోనికి చొరబడి నానారకాల బూతులు తిడుతూ ఆసుపత్రిలో ఉన్న సిబ్బందిని భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు అక్కడే ఉన్న ఈసీజీ మిషన్ తో పాటు ఫర్నిచర్ ను ధ్వంసం చేశాడు. అదేవిధంగా డాక్టర్ పై దాడి చేయడానికి ప్రయత్నించాడని, ఆయన చేసిన పనులవల్ల ఆస్పత్రిలోని రోగులు భయాందోళన చెందారని పేర్కొన్నారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా బొమ్మిదేని అజయ్ పై కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ గౌడ్ పేర్కొన్నారు.

### మండల స్థాయి ఎస్‌జిఎఫ్


## క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంఈఓ



**జమ్మికుంట, సెప్టెంబర్ 9 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని బాలుర ప్ర భుత్వ పాఠశాలలో మండల స్థాయి ఎస్జి ఎఫ్ క్రీడలను మండల విద్యాధికారి మం తెన హేమలత సోమవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జెండా ఊపి ఆట ల పోటీలను ఎంఈఓ ప్రారంభిం చారు. బాలుర ఉన్నత పాఠశాల మైదా నంలో అండర్ 14 అండర్ 17 కోకో కబడ్డీ వాలీబాల్ పోటీలను మొదటి రోజు వ్యా యామ ఉపాధ్యాయులు నిర్వహిం చారు. మూడు రోజులపాటు జరిగే ఈ క్రీడా పోటీలలో 15 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యా ర్థులు క్రీడల్లో పాల్గొని అత్యంత ప్రతిభను కనపరిచారని ఇదే ఉత్సాహంతో మొదటి స్థాయి బహుమతులు సాధించేలా పట్టు దలతో క్రీడలను ఆడాలని పేర్కొన్నారు.

## హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి

**జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్**



**హుస్నాబాద్ సెప్టెంబర్ 8 నినాదం :** హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి క్యాంప్ కార్యాలయం ముట్టడించిన జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అధ్యర్యంలో నియోజకవర్గం నాయకులు హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ ఇంచార్జి అరె కిశోర్ అధ్యర్యంలో జీఓ 99 మరియు రోస్టర్ విధానంలో మార్పు కోసం ఈరోజు హుస్నాబాద్ మంత్రి క్యాంప్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పాల్గొన్నారు, హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి చౌరస్తా నుండి పాదయాత్ర చేసుకుంటూ మంత్రి క్యాంపు కార్యాలయం వరకు చేరుకొని నిరసన తెలిపి 99 ప్రతులను నిప్పు పెట్టి రోస్టర్ పాయింట్లను సవరించాలని నిరసన తెలిపి, క్యాంప్ కార్యాలయం ఇంచార్జికి వినతిపత్రం ఇచ్చారు, ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ గారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం తీసుకు వచ్చిన 99,రోస్టర్ విధానం ద్వారా మాలలకు విద్య, ఉద్యోగం అవకాశాలలో తీవ్ర నష్టం జరుగుతుందని,జీవో 99 సవరణ చేసి రోస్టర్ పాయింట్ 22 నుండి 16కు తగ్గించాలని డిమాండ్ చేసినారు అనంతరం మంత్రి కార్యాలయం లో వినతిపత్రం అందచేసినారు, ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు, రాష్ట్ర మహిళా ఉపాధ్యకురాలు దండి లక్ష్మి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ జాల శ్రీనివాస్,హన్మకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జోడుముంతల వెంకట స్వామి, కరీంనగర్ జిల్లా కార్యదర్శ ఎర్రల శ్రీనివాస్, జిల్లా నాయకులు సొల్లు రాజు, కోహెడ మండల నాయకులు సుంకె మొండయ్య, గద్దల రమేష్,సైదాపూర్ మండల ప్రధానకార్యదర్శి కాసర్ల రమేష్, అక్కన్నపేట మండల బాధ్యులు గిరిమల్ల గిరిప్రసాద్, మాసం కొమురయ్య, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, చిగురుమామిడి, అక్కన్నపేట,హుస్నాబాద్ మండలాల, గ్రామాల,మాల మహానాడు అధ్యక్షులు, కార్యకర్తలు , కుల బంధావులు పాల్గొన్నారు.

# పోలీసులపై ప్రజలకు విశ్వసనీయత పెరిగింది

### పోలీసుల పెట్రోల్ బంకులో నాణ్యత ప్రమాణాలు

### రాష్ట్ర పోలీసు హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ ఐజి రమేష్ రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 8(నినాదం):** పోలీస్ సంక్షేమ విభాగం నుంచి ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ పంపుల్లో ప్రజల నమ్మకం మేరకు నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని పోలీస్ ఐ.జి.రమేష్ ప్రజలకు భరోసా కల్పించారు. సోమవారం వనపర్తి మండలం రాజపేట గ్రామ శివారులో వనపర్తి పోలీస్ శాఖ సౌజన్యంతో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర పోలీస్ హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్, ఐజి రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి పెట్రోల్ బంకు ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పోలీసులపై విశ్వసనీయత పెరిగిందని అన్నారు. వనపర్తి జిల్లాలో పోలీస్ విభాగం ద్వారా పెట్రోల్ బంకు ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇస్తే జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్థానిక శాసన సభ్యులు వేగంగా స్పందించి అనతి కాలంలోనే అన్ని అనుమతులు ఇవ్వడంతో శరవేగంగా కేవలం 4 నెలల వ్యవధిలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే ఈ ప్రాంతంలో భవిష్యత్తులో బైపాస్ రోడ్డు, మదనాపురం రైల్వే నుంచి వనపర్తి వరకు కొత్త క్యారిడార్ నాలుగు లైన్ల రోడ్లను నిర్మిస్తే వాణిజ్యపరంగా అభివృద్ధి చెంది మరిన్ని సంస్థలు ఏర్పాటు అవుతాయని తద్వారా నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మత్స్యశాఖ తరపున రూ.47 కోట్లతో వనపర్తి జిల్లాకు ఎక్స్ పోర్ట్ ఓరియెంటెడ్ యూనిట్ మంజూరు అయిందని తెలిసిందని, అది కూడా నెలకొల్పితే ఈ ప్రాంతం వాణిజ్యపరంగా బాగా అభివృద్ధి చెందుతుందన్నారు. పోలీసుల మీద పెరుగుతున్న నమ్మకానికి అనువుగా పెట్రోల్ పంపు నిర్వహణలో పారదర్శకత, నాణ్యతా ప్రమాణాలు పాటించి ప్రజల ఆదరణ మరింత పొందుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇండియా జస్టిస్ రిపోర్టులో భారతదేశంలోనే తెలంగాణ పోలీసులు ప్రథమ స్థానంలో ఉండడం చాలా గర్వకారాణమన్నారు.

**పోలీసు వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం పెరిగింది**
**-వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి**

పోలీసులు ప్రజలకు అండగా నిలబడి వారి సమస్యలను పరిష్కరిస్తారని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పోలీస్ విభాగంపై ప్రజలకి మంచి నమ్మకం ఉండటంతో పట్టణ శివారులో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. పెట్రోల్ బంకుల్లో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తారనే నమ్మకం ప్రజలకు ఉంటుందని తెలిపారు. రాబోవు రోజుల్లో కొత్తకోట, వనపర్తి క్యారిడర్ ఏర్పాటు కోసం చేసిన ప్రతిపాదనలను ఆర్ అండ్ బి మంత్రికి ఇవ్వడం జరిగిందని అన్నారు. దీంతో పాటుగా వనపర్తికి ఒక బైపాస్ రోడ్డు కూడా పెబ్బేరు కనెక్టింగ్ చేస్తూ ప్రతిపాదించడం జరిగిందన్నారు. అది కూడా మంజూరు అయిందని త్వరలోనే పనులు చేస్తామన్నారు.

**నాణ్యత ప్రమాణాలు పెంచితే.. పెట్రోల్ వినియోగం పెరుగుతుంది**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

జిల్లాలో ఏర్పాటు చేసిన పోలీస్ పెట్రోల్ బంక్ లో క్వాలిటీ, క్వాంటిటీ పారదర్శకంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. అందుకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాలు పెంచితే మరింతగా పెట్రోల్ వినియోగం జరుగుతుందని అన్నారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రత్యేక చొరవ తీసుకొని కొద్ది నెలలోనే పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం కీలక పరిణామం అన్నారు. ఎస్పీ రావుల గిరిధర్ తో పాటు వారి సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. త్వరలోనే అంతే వేగవంతంగా మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే పెట్రోల్ బంకులను పూర్తిచేయాలని ఐఓసీఎల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఓసిఎల్ అధికారులు సుమిత్ర, శరణ్య, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, సిఐలు, ఎస్సైలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్నారం బ్యారేజ్ వద్ద నాటు పడవ బోల్తా..

### ఒకరి గల్లంతు, మరొకరు సురక్షితం



**మహాదేవపూర్, సెప్టెంబర్ 9 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అన్నారం (సరస్వతి)బ్యారేజ్ వద్ద నాటు పడవ గల్లంతైయ్యింది. గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు మహారాష్ట్ర సిరోంచ తాలూకా మండలాపురం కు చెందిన గడ్డం వెంకటేష్, కృష్ణ స్వామి లు ఇద్దరు కలిసి మంచిర్యాల జిల్లా పొక్కురులో చేపలు పట్టడానికి నాటుపడవను కొనుగోలు చేసినారు. అదే నాటు పడవ ద్వారా ఇద్దరు కలిసి గోదావరి నది మీదుగా మహారాష్ట్ర కు వెళుతున్న క్రమంలో అన్నారం (సరస్వతి )బ్యారేజ్ వద్దకు చేరుకున్నారు పదకొండవ గేటు వద్దకు చేరుకోగానే అక్కడ నీటి ప్రవాహం తీవ్రంగా ఉండడంతో నాటు పడవ రివర్స్అయి బోల్తా పడింది, అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు నీటమునిగారు. ఇందులో ఒకరు గడ్డం వెంకటేష్ గల్లంతు కాగా కృష్ణ స్వామి సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నాడు. గల్లంతైన గడ్డం వెంకటేష్ కోసం గాలిస్తున్నట్లు సమాచారం.

## ప్రధానోపాధ్యాయుడికి సన్మానం




**మహాదేవపూర్, సెప్టెంబర్ 9 (నినాదం):** జిల్లాస్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయులు గా అవార్డు అందుకున్న సూరారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెతుకు పురుషోత్తం రెడ్డి ని సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూలతో స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు జరుపుల రవీందర్, పల్నాటి సతీష్, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, సి హెచ్. కవిత, పి. కార్తీక్, డి. మనోహరదేవి,వి. మేరీబాయి, వి. సునీల్, ఎం. చంద్రమౌళి, జి. నగేష్, టి. గోపికృష్ణ, రామన్న, సి ఆర్ పి. రాజయ్య విద్యార్థి ని విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్షరాస్యతే నిజమైన ఆభరణం

### మరిపెడ ప్రధానోపాధ్యాయులు అనంతరావు



**దోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 08(నినాదం):** ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 8న ప్రపంచవ్యాప్తంగా అక్షరాస్యత దినోత్సవం జరుపుకుంటామని మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు అన్నారు. ఈ రోజును యునెస్కో 1966లో అధికారికంగా ప్రకటించింది. విద్యా హక్కు ప్రతి మనిషికి లభించాల్సిన మౌలిక హక్కు. కానీ ప్రపంచంలో ఇంకా కోట్లాది మంది నిరక్షరాస్యులుగా ఉన్నారు. అందుకే ఈ దినోత్సవం ద్వారా ప్రజల్లో విద్యపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశం. మన దేశంలో కూడా అక్షరాస్యత శాతం క్రమంగా పెరుగుతున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాలు,పేదరికం, బాల కార్మికత్వం కారణంగా చాలా మంది పిల్లలు పాఠశాల దూరం అవుతున్నారు. విద్యతోనే వ్యక్తిగత అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, సమాజంలో సమానత్వం సాధ్యం అవుతాయని వారు అన్నారు. ఈ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాలు,స్వచ్ఛంద సంస్థలు,విద్యాసంస్థలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తున్నాయి. ప్రతి ఒక్కరూ విద్యావంతులవుతేనే దేశం నిజమైన అర్థంలో అభివృద్ధి సాధిస్తుంది. అక్షరాస్యతను అందరికీ చేరేలా చేయడం మనందరి బాధ్యత. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి బయగాని రామ్మోహన్,ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి,దేవుల,శ్రీశైలం, నెహ్రూ,స్వప్న,ప్రకాష్,శౌరి, రమేష్ రెడ్డి,లెనిన్,ప్రసాదరావు,సారయ్య జహెదా,సురేష్, బాబురావు,అనిత,రాజ కుమారి,సుధ, భువనేశ్వరి, శంకర్, సుజాత,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**మహాముత్తారం, సెప్టెంబర్ 08(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించిన నేపథ్యంలో సోమవారం టీజీ మోడల్ స్కూల్ దొబ్బలపాడులో ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో విశేష సేవలు చేసిన వారికి ఈ అవార్డులు అందించడం జరిగిందన్నారు. అదేవిదంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులు రెట్టింపు ఉత్సాహంతో బాధ్యతతో పని చేస్తు, మిగతా ఉపాధ్యాయులకు మార్గదర్శులుగా ఉండాలని అన్నారు. విద్యార్థులను అన్నీవిధాలుగా తీర్చిదిద్ది మండలాన్ని జిల్లాలో ముందు వరుసలో నిలపాలని తెలిపారు. తహశీల్దార్ దండు శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా మహాముత్తారం మండల కేంద్రంలో పనిచేస్తున్న కే జయ మధుకర్ రావు, యుపిఎస్ బొర్లగూడెంలో పనిచేస్తున్న జి భాస్కర్, యుపిఎస్ నిమ్మగూడెం లో పనిచేస్తున్న టి రాజేంద్రన్, ఆశ్రమ స్కూల్లో పనిచేస్తున్న జి మల్లారెడ్డి కేజీబీవీలు పనిచేస్తున్న శ్రీ చైతన్య దొబ్బలపాడు లో పనిచేస్తున్న ఎండి షరీఫ్ ములుగు పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీతారాణి గొల్లపల్లి ప్రాథమి,క పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చి రాములు, మహముతారం ప్రాథమిక పాఠశాల పనిచేస్తున్న ఎం కవిత, పోలంపల్లి ప్రాథమిక పాఠశాల పనిచేస్తున్న ఎం తిరుపతి, స్తంభంపెల్లి పాఠశాలలో పనిచేస్తున్న కే పద్మ, పోలారంలో పనిచేస్తున్న వెంకటనారాయణ, యామనపల్లి పాఠశాల పనిచేస్తున్న భాగ్యలక్ష్మి, ఎంఆర్సీ కోఆర్డినేటర్ ఎస్ రోజా, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన దాసరి రాజేంద్రప్రసాద్, అజ్మీర రవీందర్లను అతిధుల చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ సురేందర్ ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షరీఫ్, కేజీబీవి ఎస్ఓ చైతన్య, ఉపాధ్యాయ సంఘం బాధ్యులు తిరుపతి, రవినాయక్, రవీందర్, రాంసింగ్, బుచ్చిరాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

### అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల రక్షణ, లైంగిక వేధింపుల నివారణ చట్టాలపై సోమవారం పట్టణంలోని సంఘమిత్ర కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పురుషులతో సమానంగా మహిళలకు కూడా చట్టాలు ఉన్నాయని తెలిపారు. లైంగిక వేధింపులకు గురైనప్పుడు మౌనం వహించాల్సిన అవసరం లేదని, ఎవరికైనా ఆపద సంభవిస్తే జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి మల్లీశ్వరి, మహిళా సాధికారత కోఆర్డినేటర్ బి. అనూష, చైల్డ్ హెల్ప్లైన్ కోఆర్డినేటర్ జి. తిరుపతి, సఖి అడ్మినిస్ట్రేటర్ గాయత్రి, మమతా, సురేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఎస్పీ కే.నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 8 (నినాదం):** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి లక్ష్యమని జిల్లా ఎస్పీ కే.నరసింహ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రత పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని తెలిపారు.

## స్పెషల్ ఆఫీసర్లు పాఠశాలలను సందర్శించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రతినిధి సెప్టెంబర్ 8( నినాదం) :** మండలప్రత్యేక అధికారులు తప్పనిసరిగా పాఠశాలలను సందర్శించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఎప్పటిలాగే జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా జిల్లాలో జ్వరాలు ప్రత్యేకించి టైఫాయిడ్ కేసులు పెరుగుతున్నాయని, ప్రజలు వ్యక్తిగత పరిశు భ్రత పై దృష్టి వహించేలా అవగాహన కల్పించాలని, రక్షిత మంచినీరు తాగే విధంగా ఆర్డబ్ల్యూఎస్ శాఖ, పరిశుభ్రత గురించి పంచాయతీరాజ్ శాఖ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో శానిటేషన్ నిరంతరం నిర్వహించాలని అన్నారు. మండలాలకు వెళ్ళినప్పుడు ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా వారి పరిధిలోని విద్యాసంస్థలను సందర్శించాలన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద ఇంకా వీలైనన్ని ఎక్కువ దరఖాస్తులు స్వీకరించాలని, ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాలని చెప్పారు. ఈనెల 13న జాతీయ కుటుంబ ప్రాయోజన పథకం కింద బాగా పనిచేసిన ఉద్యోగులను మంత్రుల ద్వారా సన్మానించడం జరుగుతుందని ఆమె తెలిపారు. వివిధ శాఖలలో పని చేస్తూ గ్రామ పాలన అధికారులుగా నియమించబడిన వారిని వెంటనే విధుల నుండి విడుదల చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కోరారు. స్పెషల్ కలెక్టర్ సీతా రామారావు, ఇన్చార్జి డిఆర్వో వై. అశోక్ రెడ్డి, ఆర్డీవో రమణారెడ్డి, శ్రీదేవి, గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి జిల్లా అధి కారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించకాగా ఈ సోమవారం మొత్తం 87 ఫిర్యాదులు రాగా, 55 ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు సంబ ంధించి వచ్చాయి. 32 ఫిర్యాదులు వివిధ శాఖలకు సంబంధించి ఉన్నాయి

## బాలగంగాధర్ తిలక్, చత్రపతి శివాజీలకు అవమానం

### ఫ్లెక్సీలు తొలగించిన కమిషనర్పై చర్యలు తీసుకోవాలి



**కోదాడ, సెప్టెంబర్ 8(నినాదం):** భారతీయ జాతీయ వాది సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు,గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఆద్యుడు బాలగంగాధర్ తిలక్, మరాఠా రాజ్యస్థాపకుడు చత్రపతి శివాజీ ల ఫ్లెక్సీలను సిబ్బందితో తొలగించి అవమానించిన మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ, మండప నిర్వహకులు, హిందూ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కోదాడ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కనగల నారాయణ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా విగ్నేశ్వరుడి శోభాయాత్రకు స్వాగతం, వీడ్కోలు పలకడానికి ఏర్పాటుచేసిన వేదికలపై ఉత్సవ కమిటీ సభ్యులు, అఖిలపక్ష నాయకులు, హిందూ సంఘాలను సంప్రదించకుండా ప్రోటోకాల్ పాటించకపోగా విగ్నేశ్వరుడి ఫోటోతో కూడిన దేశ నాయకుల ఫ్లెక్సీ ని కాంగ్రెస్ నాయకుల మాటలు విని దౌర్జన్యంగా కమిషనర్ తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వారం రోజుల్లో బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంగాచార్యులు, సీతారామిరెడ్డి, నవీన్, పుల్లారావు, సతీష్,నాగేశ్వరరావు, వీరబాబు, లక్ష్మణ్, యాద వేణు, మహేష్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించండి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 8 (నినాదం):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశి ంచారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యా దులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికా రులను ఆదేశించారు. నేటి ప్రజావాణికి మొత్తం 44 ఫిర్యాదులు వచ్చాయని, ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం ఆదేశాలనుసారం ఓటర్ జాబితా ప్రచురించాం

### జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరావు



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 8( నినాదం):** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రాదేశిక నియోజకవర్గాల వారిగా ముసాయిదా పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితాను, మండల ప్రజా పరిషత్తు కార్యాలయాలు, జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయాలలో ప్రచురించినట్లు జిల్లా పరిషత్ సీఈఓ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం అయన తన చాంబర్లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ముసాయిదా జాబితా ప్రకారం నల్గొండ జిల్లాలో మొత్తం 33 మండలాలకు 33 జెడ్పిటిసిలు,33 ఎంపీపీలు ఉన్నాయని, 353 ఎంపిటీసీలు ఉన్నాయని, మొత్తం 1956 పోలింగ్ కేంద్రాలు ఉండగా, పది లక్షల 73,506 ఓటర్లు ఉన్నారని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల పై ఈ నెల 6 నుండి 8 వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 9 న అభ్యంతరాల పరిష్కారం , 10 న తుది ఓటరు జాబితాను, పోలింగ్ కేంద్రాల జాబితాను మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ లలో ప్రచురించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాలు, ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కోరారు. ఓటరు జాబితాలో మార్పు చేర్పులు చేసే అధికారం తమకు లేదని ,సంబంధిత ఆర్డీవోలు ఈఆర్వోల ద్వారా చేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ 353 ఎంపిటీసీలకు సంబంధించి పూర్తి వివరాలను ముందుగానే తమకు ఇవ్వాలని, ఏ బూతు ఏ గ్రామంలోకి వస్తుందో జాబితా ఇవ్వాలని, ముసాయిదా ఓటరు జాబితా సైతం రాజకీయ పార్టీలకు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి గుమ్మల మోహన్ రెడ్డి, బిజెపి నుండి లింగస్వామి ,పి మోహన్ రెడ్డి, ఎం వెంకటేశం, బిఆర్ఎస్ నుండి పిచ్చయ్య ,ఆమ్ ఆద్మీ పార్టీ నుండి ఎస్ కే ఆర్ అన్సారి ,ఏ. రవీందర్, బీఎస్పీ నుండి భీమ్ ప్రసాద్, కిరణ్, టిడిపి నుండి మల్లికార్జున్, రఫీ, సిపిఐ నుండి శ్రవణ్ కుమార్, సిపిఐఎం నుండి పీ. నర్సిరెడ్డి, డిఎస్ పి నుండి డి.వంశీ,రాంబాబు ఉన్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం

### జిఎస్టి తగ్గింపు హర్షణీయం

### బిజెపి మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య



**మునుగోడు, సెప్టెంబర్ 8 (నినాదం):** మునుగోడు మండల కేంద్రంలోని. అంబేద్కర్ చౌరస్తాలో, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పెంబల జానయ్య ఆధ్వర్యంలో, బిజెపి శ్రేణులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం బిజెపి మండల అధ్యక్షులు పెంబల్ల జానయ్య మాట్లాడుతూ, నిత్యవసర సరుకులు ఆహార పదార్థాలపై పన్ను 18 % నుంచి 12 శాతం వరకు ,5 శాతం నుండి 0% మేరకు పన్ను రేట్లు తగ్గించి సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించి దసరా దీపావళి మోడీ కానుకగా ఇచ్చారని అన్నారు. అంత్యోదయ సిద్ధాంతానికి అనుగుణంగా పనిచేస్తున్న, నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పన్నుల శాతాన్ని తగ్గించడం వల్ల పేద మధ్యతరగతి కుటుంబాలకు చాలా మేలు జరుగుతుందని అన్నారు. పేద మధ్యతరగతి రైతులకు మహిళలకు యువతకు దేశంలోని, అనేక వర్గాల ప్రజలకు తక్కువ ధరకు నిత్యవసర సరుకులు అందించాలని ఉద్దేశంతో, జిఎస్టిని తగ్గించి భారతదేశ చరిత్రలో సంస్కరణలు తెచ్చిన ప్రధాని మోడీకి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల నాయకులు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు ,కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాల ద్వారానే రాజకీయ కుట్రలను తిప్పికొట్టాలి

- ఎల్హెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్సింగ్ నాయక్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తీసివేయాలనే రాజకీయ కుట్రను ఉద్యమాల ద్వారానే తిప్పి కొట్టాలని లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ సమన్వయకర్త లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం రెడ్డిపల్లి గిరిజన తండాలో ఈనెల 9న వరంగల్ లో జరిగే శాంతి యుత ర్యాలీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గిరిజన కులాల మధ్య చిచ్చుపెట్టే రాజకీయ కుట్రాలను మాజీ ఎంపీ సోయం బాపురావు, ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు సుప్రీంకోర్టులో కేసు వేయించి వివాదాన్ని తెర లేపి ద్వేషాన్ని నింపుతున్నారని, రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఈ ప్రయత్నం చేస్తున్నారని తెర వెనుక రెడ్డి సామాజికవర్గం నాటకాన్ని రచించి కులాల మధ్య చిచ్చుపెట్టే కుట్రాలను ప్రజలు అర్థం చేసుకొని తృప్తి కొట్టాలని ఆయన పేర్కొన్నారు. నేడు జరగబోయే శాంతియుత ర్యాలీకి రెడ్డిపల్లి నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పూల్ సింగ్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ అజ్మీరా పూల్ ససింగ్ నాయక్, తండ పెద్ద హరిబాబు నాయక్, జరుపూల విజయ్, హాట్కర్ రమేష్ నాయక్ పాల్గొన్నారు.

## మహిళా చట్టలపైన అవగాహన

-మహిళా సాధికారిక కోఆర్డినేటర్ దయా అరుణ



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 08 (నినాదం):** మహిళలకు చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారిక కోఆర్డినేటర్ దయా అరుణ సంఘసభ్యులకు సూచించారు. సోమవారం సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామంలోని గ్రామ సమైక్య సంఘం సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ, మహిళ హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. లింగ వి వక్షత లేకుండా మహిళా సాధికారిత కేంద్ర దిశగా ముందుకు సాగాలని,బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశం అని అన్నారు.చైల్డ్ కౌన్సిలర్ డి. వెంకటస్వామి మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రత, బాల్య వివాహాలను అరికట్టాలని, మాదకద్రవ్యాల నివారణ, పోక్సోచట్టం గురించి తెలియజే శారు. చైల్డ్ లైన్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడు తూ, పి సి పి ఎన్ డి టి చట్టం, మెన్స్టువల్ హైజీ న్, సైబర్ నేరాల గురుంచి,గృహహింస చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల చట్టం, అంగన్వాడీ సే వలు, హెల్ప్ లైన్ నెంబర్స్, సఖి కేంద్రం సేవలు, షి టీం సేవలు మరియు మహిళలకు లబ్ధి చేకూరే కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథ కాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో సీసీ టి.అరుణ,వివో ఏ కె.మమత తో పా టు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

పాఠశాల క్రీడల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ప్రభుత్వం

మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న




**మంథని టౌన్ సెప్టెంబర్ 08 (నినాదం):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల మైదానంలో మంథని డివిజన్ ఎస్ జి ఎఫ్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని క్రీడలు విద్యార్థి మానసిక ఉల్లాసానికి ఆరోగ్యానికి దోహద పడతాయని విద్యలో కనబరిచిన ప్రతిభను క్రీడలలో కూడా చూపడం ద్వారా విద్యార్థులు సమతుల్య అభివృద్ధిని సాధించగలుగుతారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలలలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాఠశాలలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ఆయన కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని మాజీ సర్పంచ్ ఒడ్నల శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్, మంథని ఎంఈఓ లక్ష్మి, ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్ తో పాటు పలువురు అధికారులు, పీడీలు విద్యార్థులు పాల్గొన్నారు.



# బిజెపి కాంగ్రెస్ ల వల్లే రైతులకు యూరియా కష్టాలు

డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
బిఆర్ఎస్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి





**కాగజ్ నగర్ నినాదం:** తెలంగాణలో రైతులకు యూరియా కష్టాలకు కారణం కాంగ్రెస్ పార్టీ నాయకుల దురాశే కారణమని,వారి అత్యాశ వల్లనే యూరియా సరఫరా సక్రమంగా జరగడం లేదని బి ఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. కాగజ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ముందు రైతులు యూరియా ఇవ్వాలని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతుండగా,ప్రవీణ్ కుమార్ వారికి మద్దతుగా నిరసనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జులై,ఆగస్టు నెలలో టోకెన్లు ఇచ్చి ఇప్పటివరకు యూరియా పంపిణీ చేయకపోతే రైతులు ఏమై పోవాలని మండిపడ్డారు.కాంగ్రెస్ పాలనలో రోజంతా పొలాల్లో పనిచేసుకోవాల్సిన రైతులు,రోడ్ల మీద,ఆఫీసుల ముందు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పార్టీ యూరియా ఇవ్వడానికి, కాంగ్రెస్ పార్టీ యూరియా సరఫరా చేస్తున్నామని అబద్దాలు చెబుతున్నారని, యూరియా అందిన తర్వాత రైతులు రోడ్ల మీదికి ఎందు కొస్తారని ప్రశ్నించారు .కాంగ్రెస్ బిజెపి పార్టీలు అబద్దాలతో రైతులను ఇంకెంతకాలం మోసం చేస్తారని నిలదీశారు. రైతులకు సక్రమంగా యూరియా పంపిణీ చేయకుండా, కాంగ్రెస్ బిజెపి నాయకులు రూ.700 లకు ఒక యూరియా బస్తా బ్లాక్ లో అమ్ముకుంటూ దందాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ బ్లాక్ దందాలో వచ్చిన డబ్బుల మూటలను రేవంత్ సర్కార్ ఢిల్లీకి పంపుతుందన్నారు. యూరియా లారీ లోడ్ వచ్చినా,అది యూరియా కాదని అబద్దాలు చెప్పడం వెనుక బ్లాక్ దందాలే కారణమన్నారు.కనీసం రైతులకు అధికారులు తాగునీరు, షామియా నాలు వేయించకుండా అధికారులు కుట్రపూరితంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు.యూరియా లారీలు వచ్చినా, మెషిన్స్ లేవని ఇవ్వడం లేదని,రైతులందరూ టోకెన్లు పట్టుకొని వచ్చారని జిల్లా వ్యవసాయ అధికారులతో మాట్లాడారు. రైతులకు యూరియా ఇచ్చేవారు ఇక్కడ నుంచి కదిలేది లేదని స్పష్టం చేశారు. టోకెన్లు పట్టుకొని వచ్చిన రైతులందరికీ అందుబాటులో ఉన్న యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులందరితో కలిసి కార్యాలయంలోకి వెళ్లి వెంటనే యూరియా సరఫరా ప్రారంభించాలని కోరారు. అనంతరం రైతులతో మాట్లాడి యూరియా ఇస్తామని అధికారులు ఒప్పుకున్నారని,అందరూ ఓపికగా యూరియా తీసుకోవాలని సూచించారు. కేసిఆర్ హయాంలో రైతులకు ఇలాంటి బాధలు ఎన్నడూ రాలేదన్నారు. బిఆర్ఎస్ రైతుల కంటికి నీరు రాకుండా సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకున్నదని గుర్తు చేశారు. మళ్లీ కేసిఆర్ పాలన వస్తేనే రైతులు సంతోషంగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్,లెండుగురె శ్యాం రావు,కొంగ సత్యనారాయణ, మండల కన్వీనర్ పార్వతి అంజన్న,నియోజకవర్గ యూత్ కన్వీనర్ కాశిపాక రాజు,గోలెం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల క్రీడా పోటీల్లో పొనుగోడు విద్యార్థుల ప్రభంజనం



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 08(నినాదం):** మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో పొనుగోడు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రభంజనం చాటినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు నర్సకుమారి తెలిపారు.సోమవారం పాఠశాల ప్రాంగణంలో వివిధ క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థినీ విద్యా ర్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో చూపించిన ప్రతిభ అమోఘమైందనీ అన్నారు. మండలంలో పొనుగోడు విద్యార్థులు చూపిన ప్రతిభ మన పాఠశాలకు గర్వకారణంగా నిలుస్తుందన్నారు. కాగా ఈ పోటీలలో కబడ్డీ అండర్ 14 బాలుర విభాగంలో ప్రథమ స్థానం, కబడ్డీ అండర్ 17 బాలికల విభాగంలో ద్వితీయ స్థానంతో ప్రతిభ చాటగా , ఖో – ఖో అండర్ 14 బాలికల విభాగంలో ద్వితీయ స్థానం,వాలీబాల్ క్రీడలో అండర్ 14 బాలుర విభాగంలో ద్వితీయ స్థానం,అండర్ 17 బాలుర విభాగంలో ద్వితీయ స్థానంతో పాటు సాధించారని అన్నారు. అంతేకాకుండా ఇదే వాలీబాల్ క్రీడలో అండర్ 17 బాలికల విభాగంలో ద్వితీయ స్థానం కైవసం చేసుకుని సత్తా చాటిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఇంతటి క్రీడా విజయాలను అందించడానికి విద్యార్థులకు క్రీడల్లో నైపుణ్యాన్ని అందించి ఏకలవ్యుడిలా శిక్షణ కొనసాగించిన క్రీడా ఉపాధ్యాయులు కె రాంప్రసాద్ ని పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కట్ట శ్రీను,ప్రభాకర్,శ్రీనివాస్, పంతంగి శ్రీనివాస్, నగేష్, కోటేశ్వరరావు,మణికుమారి, జ్యోతి,సుజాత, అరుణ,విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 8 (నినాదం)** వనపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ సోమవారం అనారోగ్యంతో వనపర్తిలోని ప్రజా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆసుపత్రికి చేరుకొని పుట్టపాకుల మహేష్ ను పరామర్శించారు.షుగర్ లెవెల్స్ ఎక్కువ కావడంతో పాటు బిపి లో అవ్వడంతో అత్యవసరంగా ఆసుపత్రికి రావాల్సి వచ్చిందని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు వివరించారు.అందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అపోలో ఆసుపత్రికి వెళ్లాలని అక్కడ నేను అంతా చూసుకుంటానని వారికి భరోసా కల్పించి పంపించారు.అనంతరం గాల్ బ్లాడర్ సమస్యతో శస్త్ర చికిత్స చేయించుకున్న ముందరి తండాకు చెందిన ఆర్మీ జవాన్ హనుమంత్ నాయక్ ను ఎమ్మెల్యే మేఘారెడ్డి పరామర్శించారు.గాల్ బ్లాడర్ లో అరుదుగా కొంతమందికి రాళ్లు వస్తుంటాయని, శాస్త్ర చికిత్సతో అవి నయమవుతాయని భయపడాల్సిన పని లేదని జవాన్ కు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు.ఏమైనా ఇబ్బంది ఉంటే తనకు తెలియజేయాలని అవసరమైతే మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ పంపిస్తానని ఎమ్మెల్యే ఆ యువకుడికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసిన రఘునాథ్ రెడ్డి


**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** చందానగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి సోమవారం చందానగర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శశికళను కలిశారు. ఈ సందర్భంగా చందానగర్ డివిజన్‌లోని భవానీపురం వీకర్ సెక్షన్ కాలనీలో నివసిస్తున్న నిరుపేదలకు ఇంటి నంబర్లను కేటాయించాలని, అలాగే దసరా పండుగను దృష్టిలో ఉంచుకుని బతుకమ్మ కుంటలకు మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ భవానీపురం వీకర్ సెక్షన్ కాలనీలో దశాబ్దాలుగా సుమారు అరవై గజాల స్థలంలో పేద ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారని, వారికి ఇంటి నంబర్లు లేకపోవడంతో అనేక ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని తెలిపారు. తక్షణమే వారికి ఇంటి నంబర్లు కేటాయించాలని కోరారు. అదే విధంగా దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరుపుకునేందుకు



ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డివిజన్ పరిధిలోని బతుకమ్మ కుంటలను వెంటనే మరమ్మతులు చేయించాలని కోరారు. మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శశికళ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

-కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 08 (నినాదం):** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెం డింగ్ లో ఉంచకుండా పరి ష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సంబంధిత అధికారులను ఆదేశిం చారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన వినతులను సత్వరమే పరిష్కరించాలని సంబధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయిలకు కలెక్టర్ సన్మానం



**ధర్మారం సెప్టెంబర్ 8 (నినాదం) :** కలెక్టరేట్ లో మధ్యాహ్నం నిర్వహించిన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో మండలానికి చెందిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ముగ్గురు ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఘనంగా సన్మానించారు.మండల పరిధిలో ని ప్రాథమిక పాఠశాల రచ్చపల్లి ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న సముద్రాల వంశీమోహనాచార్యులు, ఉన్నత పాఠశాల కటికనపల్లి ప్రధానోపాధ్యాయులు ఏ. మల్లేశం, ఉన్నత పాఠశాల పత్తిపాకాంలో లో స్కూల్ అసిస్టెంట్ బయాలాజి ఉపాధ్యాయుడు కృష్ణమోహన మూర్తిలు విద్యారంగంలో విశేష కృషి చేస్తున్నందున వీరి సేవలను గుర్తించిన జిల్లా విద్యాశాఖ ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నిక చేయగా సోమవారం రోజున కలెక్టరేట్ లో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రధానోత్సవంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా విద్యాధికారిణి మాధవీ చేతుల మీదుగా సన్మానం పొందారు. వీరి ఎన్నిక పట్ల మండల విద్యాధికారి పోతు ప్రభాకర్, పిఎస్ హెచ్ఎం అసోసియేషన్ రాష్ట్ర నాయకులు నూతి మల్లన్న, పత్తిపాక హై స్కూల్ హెచ్ఎం నరేంద్రరావు వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

## సుల్తానాబాద్ జోనల్ స్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలు ప్రారంభం

-హాజరైన ఎంపీడీవో,ఎంఈఓ, డివైఎస్ఓ, మున్సిపల్ కమిషనర్



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 08 (నినాదం ):** సుల్తానాబాద్ జోనల్ స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళా శాల మైదా నంలో ఎంపీ డీవో దివ్య దర్శనరావు, మున్సిపల్ కమిషనర్ తిప్ప రాజు ర మేష్,ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య,డివైఎస్ఓ సురేష్, కార్యదర్శి లక్ష్మణ్ లు ప్రారంభించారు. అనంత రం వారు మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే క్రీడ ల పట్ల ఆసక్తి పెంధించుకోవాలన్నాలక్ష్యం తోనే ప్రభుత్వం ఎస్ జి ఎఫ్ పేరిట క్రీడా పోటీలు నిర్వహి స్తుందని అన్నారు.

**జోనల్ స్థాయి పోటీలలో సత్తా చాటిన సుల్తానాబాద్ మండలం....**

సుల్తానాబాద్ జోనల్ స్థాయి వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో,జట్లు మొదటి స్థానంలోనిలిచిసత్తాచాటాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రత్నాకర్ రెడ్డి,రాజ్ కు మార్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులుముస్త్యాల రవీంద ర్, కార్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి,జోనల్ కార్యద ర్శి దాసరి రమేష్,మండల కార్యదర్శి ప్రణయ్, పాత్రికేయులు సామల హరికృష్ణ,అంతర్జాతీయ క్రీడా కారుడు గెల్లు మధుకర్, పీఈటీలు దాసరి ప్రసాద్, వెంకటేష్,ఆసియా,సంధ్య,శ్రీవాణి,వెంకటలక్ష్మి,హరికృష్ణ,రాజేందర్, విష్ణు,శ్రీకాంత్, శ్రీనివాస్,సంపత్, ఇక్బాల్,సత్యం,శివ, అజ్జు,సతీష్ తదితరులు పా ల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

బిజెపి పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్





**మంథని టౌన్ సెప్టెంబర్ 08 (నినాదం):** మంథని మున్సిపల్ పరిధిలోని కూచిరాజ్ పల్లి లో అసంపూర్తిగా నిర్మించి వున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తిచేసి పేద ప్రజలకు ఇవ్వాలని మంథని పట్టణ బిజెపి అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన బిజెపి నాయకులతో కలిసి మంథని మున్సిపల్ పరిధిలో కూచి రాజ్ పల్లి లో అసంపూర్తిగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని కూచిరాజుపల్లిలో 2018లో గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఐదు కోట్ల నాలుగు లక్షల ప్రజాధనంతో 100 డబుల్ బెడ్ రూమ్ నిర్మించి మధ్యలోనే నిలిపివేశారన్నారు. ఈ డబుల్ బెడ్ రూమ్ ల ఇళ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉండడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారడమే కాకుండా ఇళ్ల పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు పెరిగి అడవిని తలపించే విధంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్నా కూడా ఈ డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణాలపై ఎందుకు శ్రద్ధ చూపడం లేదని బిజెపి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధికారులను ప్రశ్నించారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు గతంలో మంత్రిగా ఉన్నటువంటి సమయంలో ఈ ప్రాంత ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇందిరమ్మ కాలనీగా నిర్మాణం చేపడతామని దళిత ,మైనారిటీల ప్రజలకు హామీ ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు ఆసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చి ఆ హామీనీ నెరవేర్చు కోవాలని మంత్రికి బిజెపి నాయకులు సూచించారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయకపోతే స్థానిక దళిత,బడుగు బలహీన వర్గాలు,మైనారిటీ ప్రజలను లను సంఘటిత పరిచి మంథని మున్సిపల్ ఆఫీస్, ఆర్డీవో కార్యాలయాలను ముట్టడికి పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు బోయిని నారాయణ,ఎడ్ల సాగర్ , సామల అశోక్, బూడిద తిరుపతి, గుడ్ల గురువేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌ను కలిసిన ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు

-పేదలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చేరడానికి కృషి చేయాలి



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 08 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని సు ల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మీనుపాల ప్రకాష్ రావుసోమవారం మర్యాద పూ ర్వకంగా కలిశారు. ఈ మేరకు హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని ముఖ్య మంత్రి నివాసంలో పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్ విజయ రమణా రావు,ఎమ్మె ల్సీ తానిపర్తి భాను ప్రసాద్రావు తో కలిసి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీ ఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు వి జయం సాధించేలా కృషి చేయాలని, గ్రామాల్లో ఉన్న అర్హులైన నిరుపేద కుటుంబాలకు కాం గ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చేకూ రేలా సహాయ సహకారాలు అందించాలని కాం గ్రెస్ పార్టీ నాయకులకు పలు సూచనలు చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా రవి కిరణ్



**చెన్నూర్ సెప్టెంబర్ 9 (నినాదం):** మంచిర్యాల జిల్లా లో ఉత్తమ ఉపాధ్యాయునిగా చెన్నూర్ నుండి రైజింగ్ సన్ పాఠశాలకు చెందిన వెయికండ్ల రవి కిరణ్ ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా లోని ప్రభుత్వ, ప్రై వేటు పాఠశాలల్లో ఉత్తమ బోధకులను కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా విద్యాధికారి యాదయ్య లు ఎంపిక చేశారు ఈ జాబితా లో చెన్నూరుకు చెందిన రైజింగ్ సన్ పాఠశాల ఉపాధ్యాయుడు రవికిరణ్ కు చోటు దక్కింది. జిల్లా అధికారుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రవి కిరణ్ ను మండల విద్యాధికారి దత్తు కుమార్, పాఠశాల కరస్పాండెంట్ ఖాజా ఖంరొద్దీన్ అభినందించారు...

## పీఏ పై చర్యలు తీసుకోవాలి

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (నినాదం):** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పీఏ గడ్డం శ్రీనివాస్ రెడ్డి పై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ మోపాల్ మండలం సిర్పూర్ గ్రామానికి చెందిన బొడ్డు గోపాల్ అన్నారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లా కలెక్టర్ కు పర్సనల్ అసిస్టెంట్ పిఏ గా గడ్డం శ్రీనివాస్ రెడ్డి విధులు నిర్వహిస్తున్నందున చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి నిర్లక్ష్యం వల్లనే పిఏ గడ్డం శ్రీనివాస్ రెడ్డి పైన చర్యలు తీసుకోవడం లేదని , ఈ అంశాలపై జిల్లా విద్యాశాఖ అధికారి కి 2025 ఏప్రిల్ 10న జిల్లా కలెక్టర్ కు జూలై 4న ఫిర్యాదు చేయడం జరిగింది.

# మన నేత్రాలకు మరో జన్మ..!

**ఒకరి నేత్రాలు.. ఇద్దరు అంధులకు వెలుగులు**

**సిమ్స్ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ నరేందర్**

**నేత్రదాన పక్షోత్సవాల ముగింపులో మెడికోలకు అవగాహన**

**సదాశయ ఫౌండేషన్ సేవలను కొనియాడిన ప్రతినిధులు**





**గోదావరిఖని సెప్టెంబర్ 08 (నినాదం):** మన నేత్రాలకు మరో జన్మను పొందే అవకాశం ఉంటుందని, నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని సిమ్స్ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నరేందర్ అన్నారు. నేత్రదానం పక్షోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని సోమవారం సిమ్స్ మెడికల్ కాలేజీలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ... నేత్రదాన మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరూ స్వత హాగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. నేత్రదానాన్ని గొప్ప దానంగా అభివర్ణించిన వైస్ ప్రిన్సిపాల్.. సొసైటీకి మనమిచ్చే అత్యున్నత కానుకల్లో నేత్ర దానం ఒకటన్నారు. నేత్రదానం చేసేవారి సంఖ్య చాలా తక్కువగా ఉందని, ఇప్పుడిప్పుడే ప్రజల్లో అవగాహన పెరుగుతోందని తెలిపారు. నేత్ర అవయవ శరీర దానాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి సదాశయం ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా అభినందించారు. మెడికల్ స్టూడెంట్స్ నేత్రదానం ఆవశ్యకతపై అవగాహన పొందాలని సూచించారు. సదాశియ ఫౌండేషన్ ప్రతినిధుల ద్వారానే మెడికల్ కాలేజీ విద్యార్థుల ప్రాక్టికల్స్ కోసం పలు పార్థివ దేహాలను దానం చేయించారని కొనియాడారు. జీజీహెచ్ ఆర్ఎంఓ దండే రాజు, అప్తమాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ గోపికృష్ణ, మైక్రోబయాలజీ హెచ్ఓడీ డాక్టర్ ఓబులేష్ మాట్లాడుతూ... నేత్రదానంకు ముందుకు వచ్చే వారితోపాటు మరణించిన వారి నేత్రాలను విషాదంలో కూడా దానం చేసిన కుటుంబాల త్యాగం గొప్పదని కొనియాడారు. తన మరణానంతరం కూడా నేత్రదానం చేస్తానని అప్తమాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ గోపికృష్ణ ఎప్పటికప్పుడు వేదికపై ప్రకటించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమౌళి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు మాట్లాడుతూ... 2008 నుంచి ఇప్పటి వరకు సదాశయ ఫౌండేషన్ చేస్తున్న కృషికి ప్రజల్లో చాలా అవగాహన వచ్చిందన్నారు. ఇప్పటివరకు మరణించిన సుమారు 1,535 మంది నేత్ర దానం, 90 మంది అవయవ దానం, 152 మంది శరీర దానాలు చేసినట్లు వివరించారు. పక్క రాష్ట్రాలు అవయవ దానాలపై అందిస్తున్న కృషి తరహాలోనే, తెలంగాణ ప్రభుత్వం కూడా స్పందించి అవయవ దానాలు చేసిన కుటుంబాలను గౌరవించి, అవయవ దాతకు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా మరణించిన వారి కార్నియాలను సేకరించే విధానం, కార్నియాలను నిల్వ చేసే పద్ధతిపై ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ అవగాహన కల్పించారు. దేశంలోనే అత్యధికంగా 50వేల కార్నియాలను ట్రాన్స్ ప్లాంటేషన్ చేసిన ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సంస్థ గిన్నిస్ రికార్డ్ స్వంతం చేసుకుందని తెలిపారు. ఈ సందర్భంగా టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం మెడికోలకు కరపత్రాలను, డోనర్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు మిట్ట సత్యం, మిట్టపల్లి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు లాభసాటి పంటల వైపు మళ్లాలి

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**బాలుర వసతి గృహం శాశ్వతంగా నిలిచేలా నిర్మాణం**





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 8 (నినాదం):** రైతులు లాభసాటి పంటలు సాగుచేసి అధిక ఆదాయం సంపాదించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి సోమవారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ పునుకొల్లునీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజలతో కలిసి శంకుస్థాపన చేశారు. వెంకటాయపాలెంలో రూ.3 కోట్లతో నిర్మించే వెనుకబడిన వర్గాల బాలుర వసతిగృహం, 30 లక్షల పశువైద్యశాల భవనం, ప్రహరీ నిర్మాణ పనులు, ఖమ్మం నగర 9వ డివిజన్ పరిధిలో టియుఎఫ్ఐడిసి నిధులతో 66 లక్షల విలువైన సిసి రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే, పీఏసీఎస్ వద్ద ఏర్పాటు చేసిన సిఎస్‌సి కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ గతంలో ఎన్‌టిఆర్ హయాంలో పదిహేను ఎత్తి పోతల పథకాలు చేపట్టామని వారు గుర్తుచేశారు రైతులు వారికా కుండా ఆయిల్ ఫామ్, వక్క, జాజీ, జాజీ పత్రి వంటి లాభాదాయక పంటలు సాగుచేసి రైతులు శాశ్వతంగా పేదరికం నుండి బయటపడాలని మంత్రి సూచించారు. పిల్లలు చదువు తోనే జీవితంలో ముందుకు వెళ్ళగలరు. వసతి గృహాన్ని కార్పొరేట్ స్థాయిలోనాణ్యతతో నిర్మించి, విద్యార్థు లకు అందుబాటులోకి తేవాలని అన్నారు లిఫ్ట్ ఇరిగేషన్ పరిధి లో రైతులు ఆరుతడి పంటలు వేసుకుని అధిక ఆదాయం పొందాలి అని అన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ మాట్లాడుతూ గ్రామాలలో ఇబందులను సానుకుల దృక్పధంతో పరిస్కారానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్రలో అత్యధికంగా వున్న జల్లాలలో మన ఖమ్మం జిల్లా రెండవ స్థానంలో ఉందన్నారు. బిసి హాస్టల్‌ని త్వరగా పూర్తి చేయాలని నిర్మాణం పూర్తయ్యేవరకు నిరంతరం పవవేక్షించాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం హాస్టల్‌లో 170 మంది విద్యార్థులు ఉన్నారు. త్వరలో ఆ సంఖ్య 300కు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో విద్యా సంస్థ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జ్యోతి, జిల్లా పశుసంవర్ధక అధికారి పురందర్, ఆర్డీఓ నరసింహా రావు, ఎంపిడివో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ వేంకటేశ్వర కళాశాల : సూర్యాపేట ప్రకటన**

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా కళాశాల ఆవరణలో ఉత్తరం వైపున కళాశాల కాంపౌండు గోడను ఆనుకుని ఉన్న ఆడిటోరియం, దాని ప్రక్కన ఉన్న షెడ్డు (డైనింగ్ హాల్), వాటికి అనుబంధముగా ఉన్న బాత్రూం వగైరాలు ఉన్నవి ఉన్నట్టు ఫంక్షన్ హాలుగా ఉపయోగించుకొనుటకు అద్దెకు ఇచ్చుటకు కళాశాల యాజమాన్యం వారు నిర్ణయించనైనది. ఆసక్తిగల వారు తేది. 15-09-2025 లోపు కళాశాల పనిరోజులు పనిగంటల సమయములో, కళాశాల కార్యాలయములో వివరాలు, షరతులు వగైరాలు తెలుసుకొని అప్లికేషను పెట్టుకొనవచ్చును.

ఇట్లు
(బి. సురేందర్ రెడ్డి)
కార్యదర్శి సెల్ : 9391007515, ప్రిన్సిపాల్ సెల్ : 9440194909

# ప్రభుత్వం అసైన్మెంట్ చేసిన భూమిని గుర్తించాలి

**కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 8 (నినాదం)** అటవీ శాఖ గెజిట్ సెక్షన్-4 ప్రకారం వనపర్తి జిల్లాలో అటవీ భూమిలో ప్రభుత్వం ద్వారా ఏమైనా అసైన్మెంట్ చేసి ఉంటే అట్టి భూమిని గుర్తించా ల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబర్ లో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ కమిటీతో సమావేశం నిర్వహించారు. అటవీ శాఖ గెజిట్ ప్రాకారం అదేవిధంగా సెక్షన్-4 ప్రకారం గుర్తించిన అటవీ శాఖ భూమిలో ఇతరత్రా ఎలాంటి నిర్మా ణాలు లేదా ఇతరులకు అప్పగించడానికి వీలు లేదని తెలిపారు. జిల్లాలోని అటవీ భూమి లో ఎక్కడైనా పొరపాటున అసైన్మెంట్ చేసి ఉంటే అట్టి భూమిని సర్వే నెంబరుతో సహా గుర్తించడానికి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీలో ఫారెస్ట్ అధికారితో పాటు ఆర్డీఓ, ఎ.డి సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబం ధిత తహసిల్దార్ తో కమిటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అటవీ భూమిలో అసైన్మెంట్ చేసి ఉంటే గుర్తించి అట్టి పూర్తి వివరాలను ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుందన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సెక్షన్-4 ప్రకారం ఉం డాల్సిన అటవీ భూమిలో కొన్నిచోట్ల తక్కువగా ఉందని, మరికొన్ని చోట్ల ఉండాల్సిన భూమి కంటే ఎక్కువ భూమి చూపిస్తున్నారని, వీటిని సరి చేసి సర్వే ప్రకారం అటవీ శాఖకు ఉండాల్సిన భూమిని గుర్తించి ఇవ్వాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రమ ణ్యం, ఎడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ బాలకృష్ణ, ఆర్ అండ్ బి నుండి డిఈ, సెక్షన్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసుల్లో నిందితులకు తప్పించుకునే మార్గం లేదు

**అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 8 (నినాదం):** పోక్సో చట్టం కింద కేసులు నమోదైతే నిందితులు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకోలేరని అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు స్పష్టం చేశారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనల మేరకు ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో భరోసా కన్వెర్జెన్సీ సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మొదటి అదనపు జిల్లా జడ్జి గౌరవ కె. ఉమాదేవి బాధితులకు భరోసా, నష్టపరిహారం, పునరావాసం వంటి అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు మాట్లాడుతూ, 18 ఏళ్ల లోపు పిల్లలపై లైంగిక దాడులను అరికట్టడానికి పోక్సో చట్టం బలమైన ఆయుధమని, ఈ చట్టం కింద నేరాలు రాజీ పడే అవకాశమే లేదని, బాధితులు నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అలాగే నిందితులకు గౌరవ న్యాయస్థానాల ద్వారా కఠిన శిక్షలు పడతాయని, కొన్ని సందర్భాల్లో జీవితఖైదు వరకూ శిక్ష పడే అవకాశం ఉందని అన్నారు. బాధితులకు ప్రభుత్వం భరోసా, నష్టపరిహారం, పునరావాసం, విద్య, వైద్య సదుపాయాలు కల్పిస్తుందని వివరించారు. సమావేశంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఎస్పీ శ్రీధర్, డీసీపీవో విష్ణువందన, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ భారతీరాణి, విద్య, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్, వైద్య శాఖల అధికారులు, భరోసా సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకాలతో లక్షల ఎకరాలకు నీరు..

**సస్యశ్యామలం కానున్న హుజుర్నగర్, కోదాడ నియోజకవర్గాలు**
**యుద్ధ ప్రాతిపదికన పనుల పూర్తికి ఆదేశాలు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



కోదాడ, (నినాదం): ఎత్తిపోతల పథకాలు పూర్తి అయితే కొత్తగా 1,39,037 ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి వస్తుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. హుజుర్నగర్, కోదాడ నియోజకవర్గాలను సస్యశ్యామలం చేసేందుకు నిర్దేశించబడిన ఎత్తిపోతల పథకాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. నిర్మాణ బాధ్యతలు చేపట్టిన ఏజెన్సీలు టైంబౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. హుజుర్నగర్, కోదాడ నియోజకవర్గాలలో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకాల పురోగతిపై సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించారు. ఇ. ఎన్.సి అంజద్ హుస్సేన్, ఇ. ఎన్.సి అడ్మిన్, సూర్యాపేట జిల్లా సి.ఇ రమేష్ బాబు, ఎస్.ఇ లు నాగభూషన్ రావు, శివ ధర్మ తేజ, ఇ.ఇ సత్యనారాయణ లతో పాటు హుజుర్నగర్, కోదాడ లకు చెందిన నీటిపారుదల శాఖాధికారులు, ఆయా నియోజకవర్గాలకు చెందిన ముఖ్యులు, నిర్మాణ నిర్వహణ చేపట్టిన ఏజెన్సీలు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ... భూసేకరణ విషయంలో కలెక్టర్ ను భాగస్వామ్యం చేసి సత్వరమే పూర్తి చేయాలన్నారు. రెండు నియోజకవర్గాలలో ఉన్న నీటి లభ్యతకు అనుగుణంగా ఎత్తిపోతల పథకాలను నిర్మించ తల పెట్టామని అయితే పనులలో వేగాన్ని పెంచి సకాలంలో పూర్తి చేయాలన్నారు.

**సస్యశ్యామలం కానున్న కోదాడ, హుజుర్నగర్..**
ఎత్తిపోతల పథకాలు పూర్తి అయితే హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలో 82,341 కొత్త ఆయకట్టుకు కోదాడ నియోజకవర్గం పరిధిలో 56,696 వేల ఆయకట్టుకు రెండు నియోజకవర్గాలకు కలిపి మొత్తంగా 1,39,037 ఎకరాలకు సమృద్ధిగా నీరు అందించేందుకు ఉద్దేశించిబడినవి అని ఆయన పేర్కొన్నారు. హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ద్వారా 5.144 టి.యం.సిల నీటితో 53,000 వేల ఎకరాలకు, జవహర్ జానపహాడ్ బ్రాంచ్ కెనాల్ ద్వారా 10,000 ఎకరాలకు, బెట్టేతండా ఎత్తిపోతల పథకం ద్వారా 2041 ఎకరాలకు, నక్కగూడెం ఎత్తిపోతల పథకం ద్వారా 3,200 ఎకరాలకు, రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం ద్వారా 14,100 ఎకరాలకు సాగు నీరు అందించనున్నామని ఆయన తెలిపారు.
కోదాడ నియోజకవర్గ పరిధిలోని రెడ్లకుంట ఎత్తిపోతల పథకం ద్వారా 4,460 ఎకరాలకు, రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకం ద్వారా 5000 ఏకరాలకు, ఆర్-9 ఎత్తిపోతల పథకం ద్వారా 1500 ఎకరాలకు మోతె ఎత్తిపోతల పథకం ద్వారా 45,736 ఎకరాలను సాగులోకి తెనున్నామన్నారు. ఏజెన్సీలు టైంబౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని నాణ్యతా ప్రమా ణాలతో వేగిరంగ ఎత్తిపోతల పథకాలు పూర్తి చేసి రైతాంగానికి అండగా నిలబడాలని అధికారులకు ఏజెన్సీ నిర్వాహకులకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సూచించారు.

NINADAM CINEMA




# మల్లెపూలు గొల్లుమన్నవి

**ఎయిర్‌పోర్టులో నటి నవ్యకు లక్ష జరిమాన**

మల్లెపూలు తీసుకెళ్లినందుకు.. ఓ నటికి రూ.1.14 లక్షల జరిమానా విధించిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇటీవల ఓ ఈవెంట్‌కు హాజరయ్యేందుకు మలయాళ నటి నవ్య నాయర్ ఆస్ట్రేలియా వెళ్లారు. ఆ సమయంలో తన బ్యాగులో నవ్య మల్లెపూలను తీసుకెళ్లారు. మెల్‌బోర్న్ ఎయిర్‌పోర్టులో వాటిని గుర్తించిన సిబ్బంది అధికారులకు సమాచారం ఇవ్వడంతో.. అక్కడి అధికారులు ఆమెకు రూ.1.14లక్షల జరిమానా వేశారు. ప్రపంచంలోని అత్యంత కఠినమైన బయోసెక్యూరిటీ- చట్టాలు ఉన్న విమానాశ్రయాల్లో ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్ ఎయిర్‌పోర్టు ఒకటి. ప్రయాణికులు పండ్లు, విత్తనాలు, పూలను తీసుకువెళ్లడం అక్కడ నిషిద్ధం. వాటివల్ల ప్రయాణికులకు వివిధ రకాల వ్యాధులు, తెగుళ్లు సులభంగా వ్యాపించే అవకాశం ఉండడంతో ఈ నిబం ధన పెట్టారు. నవ్య మెల్‌బోర్న్ విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం అక్కడి కస్ట మ్స్ అధికారులు ఆమె బ్యాగ్‌లో మల్లెపూ లును తీసుకువచ్చినందుకు జరిమానా విధించడంతో నటి లక్ష రూపాయలు చెల్లించింది. అనంతరం మెల్‌బోర్న్‌లో జరిగిన ఓనం కార్యక్రమంలో నటి నవ్య తనకు ఎదురైన అనుభవాన్ని చెప్పడంతో ఈ విషయం బయటకు వచ్చింది. తాను తీసుకువచ్చిన పూలు లక్ష రూపాయలు ఖరీదైనవని జరిమానా విధించేవరకు తనకు తెలియదని చమత్కరించింది.

# తిరుమల కిషోర్ దర్శకత్వంలో రవితేజ చిత్రం

**ఆర్‌టి 76 సినిమాకు అప్పడే ఓటిటి రైట్స్**




బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు మాస్‌మహారాజ. ప్రస్తుతం భాను భోగవరపు దర్శకత్వంలో చేస్తున్న 'మాస్ జాతర' సినిమాకు ఫినిషింగ్ టచ్ ఇస్తున్నాడు. ఈ సినిమా ఈఏడాది అక్టోబరు 31న రిలీజ్‌కు రెడీఅవుతోంది. మాస్ జాతర సెట్స్ పై ఉండగానే తన నెక్స్ట్ సినిమా కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రవితేజ ఇప్పుడు ఆసినిమా షూటింగ్‌కు రెడీ అవుతున్నాడు. నేనుశైలజా, చిత్రలహరి వంటి సూపర్ హిట్ సినిమాలను డైరెక్ట్ చేసిన కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. రవితేజ కెరీర్ లో 76వ సినిమాగా వస్తున్న ఈ సినిమాలో రవితేజ స్టైల్ కామెడీ, కిషోర్ టేకింగ్ లో ఉండే ఎమోషన్స్ తో కలగలిపి పర్ఫెక్ట్ యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ సినిమాగా రాబోతోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా డిజిటల్ రైట్స్ డీల్ క్లోజ్ అయింది. ప్రముఖ ఓటీటీ- నిర్మాణ సంస్థ జీ5 రవితేజ - కిషోర్ తిరుమల సినిమా ఓటీటీ రైట్స్‌తోపాటు శాటిలైట్ రైట్స్ ను కూడా కొనుగోలు చేసింది. ఇంకాటైటిల్ కూడా అధికారకంగా ప్రకటించని సినిమా ఓటీటీ- రైట్స్ అమ్ముడయ్యాయి అంటే జాక్ పాట్ అనే చెప్పాలి. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమా అక్టోబర్ నెలాఖరుకు మొత్తం వర్క్ కానుంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా రిలీజ్ కానున్నఈ సినిమాలో ఆషిక రంగనాథ్ హీరోయిన్ గా నటిస్తున్నఈ సినిమాను అత్యంత భారీ బడ్జెట్‌తో సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించనున్నారు.

# ఓజి కోసం 117 మంది మ్యూజిషన్స్ కసరత్తు


**సంగీత దర్శకుడు తమన్ వెల్లడి**



పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమా లతో ఫుల్ బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఓజీ. సుజిత్ డైరెక్షన్‌లో పాన్ ఇండియా గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఈచిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్‌రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఓజీతో బాలీవుడ్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ టాలీవుడ్ డెబ్యూఇస్తున్నాడు. ఈమూవీకి ఎస్ థమన్ మ్యూ జిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. కాగా థమన్ అదిరిపోయే అప్ డేట్ అందించి అభిమా నులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. థమన్‌తోపాటు- 117 మంది మ్యూజిషియన్స్ ఓజీ కోసం లండ న్‌లోని అబ్బే రోడ్ స్టూడియో లో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ రికార్డింగ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని స్టూడియో ఫోటో ను షేర్ చేస్తూ అందరితో పం చుకున్నాడు థమన్. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జెట్ స్పీడ్‌లో కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు విడు దల చేసిన రెండు పాటలను అభిమానులు ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. మరోవైపు థర్డ్ సింగిల్ గురించి ఎక్సయిటింగ్‌గా ఎదురు చూస్తున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన అప్‌డేట్ రా నుంది. కాగా తొలిసారి తెలుగు ప్రేక్షకులను పలు కరిస్తుండటం. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తు న్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ సెప్టెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా తెలుగుతోపాటు పలు భారతీయ భాషల్లో విడుదల కానుంది. సెప్టెంబర్ 25న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈనేపథ్యంలో కొన్ని రోజులుగా వరుస అప్‌డేట్‌లు, పోస్టర్లతో సోషల్ మీడియాలో చిత్రబృందం సందడి చేస్తోంది. తాజాగా తమన్ ఓ మ్యూజికల్ అప్‌డేట్ పంచుకున్నారు. ఇప్పటికే ఈ సినిమా కోసం జపాన్ వా యిద్య పరికరం కోటోను ఉపయోగించి బీజీఎం క్రియేట్ చేసి నట్లు తెలిపిన ఆయన తాజాగా మరో పోస్ట్‌తో ఫ్యాన్స్‌లో జోష్ నింపారు. తమన్ పోస్ట్‌తో హ్యాష్ ట్యాగ్ మరోసారి సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది. సుజీత్ దర్శ కత్వంలో గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఇది రూపొం దుతోంది. ఇందులో పవన్ (ఓజాశ ఔశశా) ఇప్పటివరకూ ఎన్నడూ చూడని పాత్రలో ఓజాస్ గంభీర అనే గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారు. ఆయన సరసన ప్రియాంకా మోహన్ నటించారు. ఇమ్రాన్ హష్మీ విలన్. శ్రియారెడ్డి, ప్రకాశ్‌రాజ్, అర్జున్‌దాస్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ప్రస్తుతం దీని పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

# చిత్ర పరిశ్రమలో ఎవరి స్వార్థం వారిదే

**కిష్కింధపురి హీరో బెల్లంకొండ సాయిశ్రీనివాస్**



ఇండస్ట్రీలో మన అనుకునే వాళ్లు ఉండరని ఎవరి స్వార్థం వారిదని హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ అన్నారు. శ్రీనివాస్ ప్రధానపాత్రలో తెరకెక్కిన చిత్రం 'కిష్కింధపురి' ఈనెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఇండస్ట్రీలో స్నేహితులు లేరని తెలిపారు. నేను ఓపెన్‌గా ఉంటాను. మనసులో ఏదో పెట్టుకొని ఇలా మాట్లాడితే, ఆటిట్యూడ్ చూపిస్తే అభిమానులు పెరుగుతారేమోనని ఎప్పుడూ లెక్కలు వేసుకొని మాట్లాడలేదు. 'భైరవం' కంటే ముందు చాలా తక్కువగా మాట్లాడేవాడిని. ఈ మధ్య ఎక్కువగా మాట్లాడుతున్నాను. ఇండస్ట్రీకి వచ్చినప్పటి నుంచి ఒకేలా ఉన్నాను. మనసులో ఏదైనా ఉంటే నిద్రరాదు.. ఏవేవో ఆలోచనలు వస్తుంటాయి. అందుకే ఓపెన్‌గా ఉంటా. నేను ఎవరి విషయంలోనైనా బాధపడితే వాళ్లకు మొహం మీదే చెప్పేస్తానని ఒప్పుకున్నారు. ఇండస్ట్రీలో ఎవరి స్వార్థం వాళ్లకు ఉంటుంది. మన అనే వాళ్లు ఎవరూ ఉండరు. ఇదొక సముద్రం లాంటిది. లోతు ఎంత అనేది దీనిలో దిగిన వాళ్లకు మాత్రమే తెలుస్తుంది. ఇండస్ట్రీలో కూడా ఫ్రెండ్స్ ఉండి ఉండొచ్చు.. కానీ, బయట ఉన్నంత స్వచ్ఛంగా ఇక్కడ ఉండరు. మనతో బాగుంటారు.. మనం పక్కకి వెళ్లగానే మన గురించి మరోలా మాట్లాడతారు. నేనెప్పుడూ ఎవరి గురించి తప్పుగా మాట్లాడను. చిన్నప్పటి నుంచి అంతే. గాసిప్స్ కూడా విననని అన్నారు. ప్రేక్షకులు థియేటర్‌కి రావడం లేదనేది చాలా మంది చెబుతున్న మాట. కానీ, మంచి సినిమా అయితే కచ్చితంగా వస్తారని నేనెప్పుడూ నమ్ముతా. ఓ మంచి కథతోనే మా 'కిష్కింధపురి' తెరకెక్కింది. ఆద్యంతం ఈ చిత్రం థ్రిల్‌ని పంచుతుంది. దర్శకుడు కౌశిక్ పెగల్లపాటి అద్భుతమైన కథని రాసుకుని తెరపైకి తీసుకొచ్చారు. థియేటర్లో ఫోన్ చూసుకునే అవకాశాన్ని కూడా ఇవ్వకుండా ఈ సినిమా థ్రిల్‌ని పంచుతుంది. సంగీతం, విజువల్ ఎఫెక్ట్స్ ఈ సినిమాకి చాలా ముఖ్యం అన్నారు బెల్లంకొండ సాయిశ్రీనివాస్.

# కమల్, రజనీల మల్టీస్టారర్ మూవీ

**కమల్ హాసన్ ఆసక్తికర వివరాలు**



కోట్ల మంది సినీప్రియులు ఆసక్తిగా ఎదురు చూస్తోన్న మల్టీస్టారర్ అధికారికమైంది. ఇండస్ట్రీలో అగ్ర కథానాయకుల్లో ముందు వరుసలో ఉండే కమల్‌హాసన్, రజనీకాంత్‌లు ఇప్పుడు 46 ఏళ్ల తర్వాత కలిసి స్క్రీన్‌పై కనిపించనున్నారు. వీరిద్దరి కాంబోలో మల్టీస్టారర్ రానుందంటూ కొన్నిరోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలి సిందే. తాజాగా ఈ సినిమాను కమల్‌హాసన్ అధికారికంగా ప్రకటించారు. దీంతో వీరి అభి మానులు సంబరపడుతున్నారు. ఇటీవల జరిగిన సైమా అవార్డుల వేడుకలో కమల్‌హాసన్ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. 'మీరు, రజనీకాంత్ కాంబి నేషన్‌లో ఓ సినిమాను ఆశించవచ్చా' అని వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారు. ప్రేక్షకులు మా కాంబినేషన్‌ను ఇష్టపడితే మంచిదే కదా.. వారు సంతోషంగా ఉంటే మాకూ ఆనందమే. మేమి ద్దరం కలిసి నటించాలని ఎన్నోఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాం. కానీ, ఇన్ని రోజులు అది కుదర్లేదు. త్వరలోనే మీ ముందుకు కలిసి రానున్నాం. అది మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తుందని స్పష్టంచేశారు. దీంతో ఈ బిగ్ మల్టీస్టారర్ అధికారికమైంది. అయితే, ఈ ప్రాజెక్ట్ వివరాలు మాత్రం ఆయన పంచుకోలేదు. ఇక వీరిద్దరి మధ్య అభిప్రాయబేధాలు ఉన్నాయంటూ వస్తోన్న వార్తలపై కూడా కమల్ స్పందించారు. 'మా మధ్య ఎలాంటి భేదాలు లేవు. ఇవన్నీ మీరు సృష్టించుకున్నవే. మేం ఎప్పుడూ ఒకరికి ఒకరం పోటీ- అనుకోలేదు. మేమిద్దరం కలిసి నటించేందుకు అవకాశం కోసం ఎదురుచూశాం. ఒకరి సినిమాలు మరొకరం నిర్మించాలని కూడా ప్రయత్నం చేశాం అని కమల్ హాసన్ తెలిపారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వీరిద్దరి మల్టీస్టారర్ రానున్నట్లు- కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. లోకేశ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఓ సినిమాని తెరకెక్కించను న్నారని, రజనీ - కమల్ ఇద్దరూ గ్యాంగ్‌స్ట ర్లుగానే సందడి చేయనున్నారని కోలీవుడ్‌లో చర్చ జరుగుతోంది. ఇదే నిజమైతే 46 ఏళ్ల తర్వాత రజనీ-కమల్ మళ్లీ కలిసి కెమెరా ముందు కువచ్చినట్టవుతుంది. ఈ ఇద్దరూ కలిసి 5 భాష ల్లో 20కి పైగా సినిమాలు చేశారు. అయితే అదంతా 1970వ దశకంలోనే. ఆ తర్వాత ఈ ఇద్దరూ మళ్లీ తెరను పంచుకొనే అవకాశం రాలేదు. ఇన్నేళ్లకు లోకేశ్ రాసిన కథలో వీరు సందడి చేయనున్నట్లు- తెలుస్తోంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787